
ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 12.09.2024 | సంపుటి : 11 సంచిక : 63 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## వాడీ వేడిగా..

ట్రంప్-హారిస్ తొలి డిబేట్

వాషింగ్టన్(జనంసాక్షి): యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తున్న అమెరికా అధ్యక్ష అభ్యర్థుల డిబేట్ వాడీవేడిగా జరిగింది. పెన్సిల్వేనియాలోని నేషనల్ కాన్స్టిట్యూషన్ సెంటర్ వేదికగా రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ మధ్య జరిగిన తొలి సంవాదంలో

మిగతా 2లో..

## వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్

70 ఏళ్లు పైబడిన వారికి వర్తింపుకు కేంద్రం ఆమోదం

ఢిల్లీ(జనంసాక్షి): కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలోని 70 ఏళ్లు, ఆ పైబడిన వయసు కలిగిన సీనియర్

మిగతా 2లో..

# చెరువులను చెరబడితే చెరసాల తప్పదు



కబ్జాదారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

ఆక్రమణలను వదిలి గౌరవంగా తప్పుకోవాలని సూచన



తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం చెక్కును సీఎం రేవంత్‌కు అందిస్తున్న డీజీపీ

- కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా వదిలేదిలేదు
- మూసీ ఆక్రమణలు సమూలంగా తొలగిస్తాం
- పేదలకు మరోచోట డబుల్ ఇళ్లు ఇస్తాం
- చెరువుల ఆక్రమణదారులను జైలుకు పంపిస్తాం
- హైడ్రాపై విమర్శలను సహించేది లేదు
- త్వరలో మరో 35వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- పటిష్టంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు..అవినీతి భరతం పట్టాల్సిందే
- నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి
- ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీఎం ఉద్బాటన

హైదరాబాద్(జనంసాక్షి): కొందరు పెద్దలు ప్రాజెక్టుల వద్ద ఫాంహౌస్‌లు కట్టుకున్నారని, ఫాంహౌస్‌ల నుంచి వచ్చే డ్రైనేజీని గండిపేటలో కలుపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆక్రమణలను వదిలి గౌరవంగా తప్పుకోవాలని సూచించారు. ఆక్రమణలను కూల్చే బాధ్యత తాను తీసుకుంటానని, కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా కోర్టుల్లో కొట్లాడుతామని స్పష్టం చేశారు.కొందరు పెద్దలు ప్రాజెక్టుల వద్ద ఫాంహౌస్‌లు కట్టుకున్నారని, ఫాంహౌస్‌ల నుంచి వచ్చే డ్రైనేజీని గండిపేటలో కలుపుతున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. గండిపేటజలాలు నగరప్రజల తాగునీటికి వాడుతున్నామని చెప్పారు. నాలాల ఆక్రమణలతో ఉప్పెనలా వరదలు వస్తున్నాయని, వరదలు వస్తే పేదల ఇళ్లు మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను ఆక్రమణల నుంచి విడిపించేందుకే హైడ్రా ఏర్పాటు చేశామని, ఆక్రమణలను వదిలి గౌరవంగా తప్పుకోండని సూచించారు. ఆక్రమణలను కూల్చే బాధ్యత తీసుకుంటానని,కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా

మిగతా 2లో..



యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

# మార్చి నాటికి 'యాదాద్రి'లో విద్యుత్ ఉత్పత్తి

ప్రాజెక్టు భూ నిర్వాసితులకు సత్వరమే పరిహారం చెల్లించాలి: డిప్యూటీ సీఎం భట్టి

మిర్యాలగూడ(జనంసాక్షి): నల్గొండ జిల్లా దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లా డుతూ ప్రాజెక్టు కోసం భూమి కోల్పో యిన వారిని గౌరవించాలని, ప్రాజెక్టు పూర్తి అయ్యేలోపు అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని అధికారులకు సూచించారు. భూ నిర్వాసి తులకు పరిహారం సత్వరమే చెల్లించాలని అధికారులను ఆదేశిం చారు. 2025 మార్చి కల్లా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అవసరమైన శ్రామికులను పెద్దఎత్తున సమకూర్చుకోవాల న్నారు. ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా నాలుగులేన్ల ప్రత్యేక రహదారి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## తెలంగాణకు మరో 4 మెడికల్ కాలేజీలు

యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్‌లలో ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసిన కేంద్రం

హైదరాబాద్(జనంసాక్షి):మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయి యాదాద్రి, మెదక్, మహేశ్వ రం, కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కళాశాలల ఏర్పాటులకు కేంద్రం అనుమతులు మంజూరు చేసింది. వీటితొ సహా గత నెలలో మెడికల్ కాలేజీల అనుమతి

మిగతా 2లో..



# అనుక్షణం అప్రమత్తంగా ఉండండి

భద్రాచలం వద్ద వరద ఉద్ధృతిపై అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

భద్రాచలం (జనంసాక్షి): భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం ఇక్కడి వరద ఉద్ధృతిని పరిశీలించారు.విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీరు బయటకు తోడే ప్రక్రియ, గోదావరి కరకట్ట వద్ద వరద ఉధృతి, కొత్త కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నీటి పారుదల, పంచాయతీ, ఆర్అండ్‌బీ, అగ్రికల్చర్, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు. వరదల కారణంగా ఎదురయ్యే

మిగతా 2లో..



# వరద నష్టాన్ని కేంద్రానికి వివరిస్తాం

ముంపు ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

రైతుల కష్టాలు అడిగితెలుసున్న సభ్యులు

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇవాళ కేంద్ర బృందం పర్యటించింది. మొదట సచివాలయంలో వరద వల్ల జరిగిన నష్టాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించారు. అనంతరం జిల్లాలకు కేంద్రం బృందం రెండు టీంలుగా విడిపోయి క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లింది. ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున విపత్తు నిర్వహణ అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయి ఆపన్నహస్తం కోసం

మిగతా 2లో..




# మేకిన్ తెలంగాణ భావనను పెంపొందించాలి

పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్(జనంసాక్షి) : రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలపేలా 'మేక్ ఇన్ తెలంగాణా' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్లో తెలంగాణా ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ 38వ వార్షిక సదస్సును బేగంపేటలో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే

మిగతా 2లో..



## కోచింగ్ సెంటర్లకు మార్గదర్శకాలు

కేంద్రం ఆదేశాల నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో విద్యా వ్యవస్థపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సమావేశమైంది. మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క ఆధ్వర్యం లో విద్యా వ్యవస్థలో తేవాల్సిన సంస్కరణలపై ఉపసంఘం చర్చించింది. కోచింగ్ సెంటర్ల నిర్వహణలో పాటించాల్సిన మార్గదర్శకాలపై కూడా చర్చ జరిగింది. కేంద్ర మార్గదర్శకాలు రాష్ట్రంలో అమలు కావట్లేదని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేయడం తోపాటు ఆదేశాలు అమలు

మిగతా 2లో..

# భారత ప్రజాస్వామ్యంపై దాడి జరిగింది

గత పదేళ్లలో అది విచ్ఛిన్నమైంది : రాహుల్ గాంధీ

వాషింగ్టన్(జనంసాక్షి):ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ.. భాజపా విధానాలను దుయ్యబట్టారు. గత పదేళ్లలో భారత్‌లో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని, కానీ ప్రస్తుతం నిలదొక్కుకొనే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. వాషింగ్టన్ డీసీలోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ.. దానిని పడగొడుతున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని మా నుంచి దూరం చేశారు. అదంతా నా కళ్ల ముందే జరిగింది. మా శాసనసభ్యులు అనూహ్యంగా భాజపా సభ్యులయ్యారు. దేశ ప్రజాస్వామ్యంపై దాడి జరిగింది. బలహీనంగా మారిపోయింది. ఇప్పుడు దానిని నిలబెట్టేందుకు పోరాటం జరుగుతోంది" అని రాహుల్ అన్నారు. ఎన్నికల ఫలితాలు చూస్తే.. భారత ప్రజాస్వామ్యంపై

మిగతా 2లో..






# 262 అక్రమ కట్టడాలు నేలమట్టం

వంద ఎకరాలకుపైగా స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం

ప్రభుత్వానికి హైడ్రా నివేదిక.. ఇక తదుపరి మూసీ ఆక్రమణలపై దృష్టి

హైదరాబాద్(జనంసాక్షి):అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా.. ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకుపైగా స్థలాన్ని స్వాదీనం చేసుకున్నట్లు వెల్లడించింది.జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. హైడ్రా గత రెండు నెలలుగా చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను ఎక్కడా ఉపేక్షించకుండా నేలమట్టం చేస్తోంది.రామ్‌నగర్

మిగతా 2లో..

# స్వదేశీ చిప్ తయారీ భారత్ కల

అందుకు చేయాల్సిందంతా చేస్తాం: ప్రధాని మోదీ

ఢిల్లీ(జనంసాక్షి): ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. భారత్‌లో చిప్‌లకు ఎప్పుడూ కొరత రాదని భరోసా ఇచ్చారు. దిల్లీలో 'సెమికాన్ 2024 కాన్ఫరెన్స్'లో సెమికండక్టర్ల రంగానికి చెందిన కంపెనీల ప్రతినిధులు నిపుణులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశంలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా వారిని కోరారు. "ప్రపంచంలో ప్రతి పరికరంలో భారత్‌లో తయారైన చిప్ ఉండాలన్నది మా కల. భారత్‌ను సెమీ కండక్టర్ పవర్‌హౌస్‌కు మార్చేందుకు చేయాల్సిందంతా చేస్తాం. దేశంలో ప్రస్తుతం త్రీ డైమెన్షనల్ పవర్ ఉంది. ఆ మూడు.. సంస్కరణలకు అనుకూల ప్రభుత్వం, తయారీ రంగానికి

మిగతా 2లో..





## 400 సీట్లు ఎక్కడా..?

మాకు ఇంకో 20 వచ్చి ఉంటే మీరంతా జైళ్లకు వెళ్ళేవారు

భాజపాపై ఖర్గే ధ్వజం

న్యూఢిల్లీ(జనంసాక్షి): తమకు మరో 20 సీట్లు వచ్చి ఉంటే వారంతా జైల్లో ఉండేవారు.. అంటూ బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భాజపాపై విమర్శలు చేశారు.దానిపై కమలం పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమర్జెన్సీ ఆలోచనా ధోరణి అంటూ మండిపడింది. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 12.09.2024

# వాడీ వేడిగా..

పరస్పరం విమర్శల దాడికి దిగారు. అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ, వలసలు, గర్భవిచ్ఛిత్తి తదితర కీలక అంశాలపై మాటల అస్త్రాలు సంధించుకున్నారు .చర్చ ఆరంభంలో దేశ ఆర్థికవ్యవస్థ గురించి హారిస్, ట్రంప్ మధ్య సంవాదం జరిగింది. ఆ తర్వాత గర్భవిచ్ఛిత్తి అంశంపై ఇరువురు వాడీవేడిగా వాదించారు. "మహిళల అభివృద్ధి ట్రంప్‌నకు గిట్టదు. అబార్షన్లపై ఆయన నిషేధం విధించాలనుకుంటున్నారు. అత్యాచారాల వంటి కేసుల్లోనూ మహిళలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వాలనుకోవడం లేదు. ఇది మహిళలను అవమానించడమే..! ఆయన అధ్యక్షుడిగా ఎన్నికైతే జాతీయ అబార్షన్ల నిషేధంపై సంతకం చేస్తారు. గర్భవిచ్ఛిత్తిపై మహిళలే నిర్ణయం తీసుకోగలరు. సరైన నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం వారికి ఉంటుంది. అమెరికా ప్రజలు స్వేచ్ఛాప్రియులు" అని హారిస్ అన్నారు.దీనికి ట్రంప్ ఘాటుగా బదులిచ్చారు. "ఆమె అబద్ధం చెబుతున్నారు. గర్భవిచ్ఛిత్తిపై నిషేధానికి నేను అనుకూలం కాదు. ఆ బిల్లుపై సంతకం చేయబోను" అని చెప్పారు. అయితే, ఎనిమిది, తొమ్మిది నెలల్లో గర్భవిచ్ఛిత్తి ఎలా చేస్తారని, దానికి మాత్రం తాను అనుకూలం కాదని స్పష్టంచేశారు.ఈ సందర్భంగా హారిస్‌పై మాజీ అధ్యక్షుడు తీవ్ర విమర్శలు చేశారు. "కరోనా కాలంలోనూ దేశ ఆర్థికవ్యవస్థను నిలబెట్టా. నా హయాంలో అమెరికాలో ద్రవ్యోల్బణం లేదు. బైడెన్ అధికారంలోకి వచ్చాక అమెరికాను చైనా చీల్చిచెండాడుతోంది. కమలా హారిస్ పెద్ద మార్క్సిస్ట్. బైడెన్-హారిస్ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారు. దేశ ఆర్థికవ్యవస్థ అన్ని వర్గాలకు విపత్తుగా మారింది" అని ట్రంప్ దుయ్యబట్టారు.దీనికి హారిస్ బదులిస్తూ.. "అమెరికా ఆర్థిక వ్యవస్థను ట్రంప్ చిన్నాభిన్నం చేశారు. ఆయన హయాంలో దేశం ద్రవ్యలోటు ఎదుర్కొంది. ట్రంప్ తప్పిదాలను బైడెన్, నేను సరిచేశాం. ఆయన వద్ద పారదర్శకత లేదు. అమెరికాను చైనాకు ట్రంప్ అమ్మేశారు. మేం చిరు వ్యాపారులు, కుటుంబాలకు సాయం చేస్తాం. బిలియనీర్లు, కార్పొరేట్లకు ట్రంప్ పన్నులు తగ్గిస్తారు. దీంతో అమెరికాకు 5 ట్రిలియన్ డాలర్ల లోటు ఏర్పడుతుంది. స్టార్టప్‌ల కోసం పన్నులు తగ్గించేందుకు మా వద్ద ప్రణాళిక ఉంది" అని ఆమె వివరించారు.

## నానాటికి దిగజారుతున్న తెలంగాణ విద్యావ్యవస్థ : కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాల్లో దీపంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సార్లు లేని బడులు, లెక్చరర్లు లేని కాలేజీలు, చివరకు చాక్‌పీసులు-డస్టర్లులేని స్కూళ్లు, అద్దె చెల్లించలేదని కాలేజీకి తాళాలు, రోడ్లపైకి విద్యార్థులు తెలంగాణలో కనిపిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలకు సంబంధించిన పలు వార్త కథనాలను షేర్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా గ్రాంట్స్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని కేటీఆర్ విమర్శించారు. తక్షణమే విద్యా శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష జరిపి సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లల బంగారు భవిష్యత్తుతో చెలగాటం వద్దని హెచ్చరించారు.కాగా హిమాచల్ ప్రదేశ్‌లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలు అంటూ ప్రజలపై పథకాల వర్షం కురిపించింది. తీరా ఎన్నికల్లో గెలిచాక.. ఆర్థిక నష్టాల కారణంగా హామీలను తీర్చడం భారంగా మారింది.. దీంతో హిమాచల్ లోని కాంగ్రెస్ సర్కార్ గంజాయి సాగుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గంజాయి సాగు ద్వారా ఏడాదికి రూ.2000 కోట్లు సమకూరుతాయని అంచనా వేసింది..కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేస్తూ ట్వీట్ చేశారు. ప్రభుత్వం నియంత్రిత పద్ధతిలో నిర్ణయించడాన్ని తప్పుబట్టారు.

# చెరువులు చెరబడితే చరసాల తప్పదు



కోర్టుల్లో కొట్లాడుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరా బాద్ కాలుష్యం నల్గొండకు చేరుతోందని, ఆ కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామని, మూసీ పరివాహక ప్రాంతంలో పేదల ఆక్రమణలు ఉన్నాయని చెప్పారు. పేదల పట్ల ప్రభుత్వం మానవతా ధోర ణితో వ్యవహరిస్తుందని, 11 వేల మంది బాధి తులకు 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రకటిం చారు.తెలంగాణ పోలీస్ అకాడమిలో ఇవాళ సబ్ ఇన్‌స్పెక్టర్ల మూడో బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. అకాడమిలో శిక్షణలో మెరుగైన ప్రదర్శన చేసిన వారికి సీఎం మెడల్స్ అందించారు. పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని, రాబోయే రెండేళ్లలో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పోలీసు సిబ్బంది పిల్లలు ఒకేచోట చదువుకోవాలని సూచించారు. అంతకముందు పోలీస్ విభాగం తరఫున 11 కోట్ల 6 లక్షల 83 వేల 571 రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధికి ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్, శివధర్ రెడ్డి తదితరులు రేవంత్?రెడ్డికి చెక్?ను అందజేశారు. కాగా ప్రభుత్వ ఉద్యోగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది పూర్తి అయ్యేలోపు మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల్లోనే 30వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. బుధవారం తెలంగాణ అకాడమిలో ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్‌ఐలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఈ సన్నివేశం మీతో పాటు నాకు కూడా మధుర జ్ఞాపకం అని అన్నారు. హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై ముఖ్యమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ అకాడమిలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్టు తెలిపారు. చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆక్రమణదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇకపోతే తెలంగాణ సాధించుకున్న తరువాత విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో , ప్రజల్లో ఎంతో అసంతృప్తిగా ఉందని.. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కొత్తగా నియమించి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. తెలంగాణలో అవలక్షణాలతో డ్రగ్స్ బానిసలయ్యారన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పోలీస్ ఉంటే ఉద్యోగం కాదు.. ఇది ఎమోషన్ , బాగోద్వేగం.. డ్రగ్స్ , గంజాయి, సైబర్ క్రైమ్‌పై మీరు బలంగా పని చేస్తారని మీ పై పూర్తి విశ్వాసం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణాలో పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రజల కుల వృత్తులను ఆదుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. దేశ చరిత్రలోనే 18 వేల కోట్లు రూపాయలు కడుపు కట్టుకొని రైతుల అకౌంట్లలో జమ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, రుణమాఫీతో రైతన్నల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. పేదల పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందని, 11 వేల మంది బాధితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ పోలీస్ అకాడేమి నుండి ఈరోజు 547 సబ్ ఇన్‌స్పెక్టర్లు పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిలో 145 మంది మహిళా ఎస్‌ఐలు, 402 మంది పురుషులు ఉన్నారు. 547 లో 401 మంది సివిల్ ఎస్‌ఐలు ఉన్నారు. అలాగే 547లో 472 మంది గ్రాడ్యూట్స్, 75 మంది పోస్ట్ గ్రాడ్యుఎట్స్ ఉన్నారు. వీరిలో 248 మంది ఎస్‌ఐలకు బీ టెక్ బ్యాక్ గ్రౌండ్ ఉంది. పరేడ్ కమాండర్‌గా మహిళా ఎస్‌ఐ పల్లి బాగ్యశ్రీ వ్యవహరించారు. ట్రైనింగ్ పూర్తిచేసుకున్న వారిలో అత్యధికంగా 26 నుంచి ముప్పై వయసు గల అభ్యర్థులు ఉన్నారు. 283 మంది 26 నుంచి 30 సంవత్సరాల వయసు కలవారు శిక్షణ పొందారు. అలాగే 182 మంది 25 ఏళ్ళ లోపు వయసున్నవారు సబ్ ఇన్‌స్పెక్టర్లుగా శిక్షణ పొందారు. లా అండ అర్డర్ పరిరక్షణలో పోలీసులదే కీలక పాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ గంజాయిపై పోలీసు సిబ్బంది ఉక్కుపాదం మోపుతున్నామన్నారని ప్రశంసించారు. ప్రజల అవసరాలు తీర్చేవిధంగా కాంగ్రెస్ ప్రజాపాలన చేస్తోందని స్పష్టం చేశారుఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రేవంత్ వివరించారు. టిఎస్ సిపిఎస్ పై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవని, గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వరసగా ఇస్తున్నామని వివరించారు. ఇదే వేదికపై నుంచి పోలీసులకు వరాలు ప్రకటించారు. పోలీసుల పిల్లల కోసం రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించ బోతున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఒకటి వరంగల్‌లో రెండోది నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో 50 ఎకరాల్లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు.

# 400 సీట్లు ఎక్కడా..?

ఖర్గే మాట్లాడుతూ.."400 అంటూ ప్రచారం చేసిన వారు ఎక్కడికి వెళ్లారు..?వారి సీట్లు 240కి పడిపోయాయి. మాకు మరో 20 సీట్లు వచ్చి ఉంటే..వారంతా జైలుకు వెళ్లేవారు. వారు జైలుకెళ్లడానికి అర్హులు" అని ఖర్గే మాట్లాడారు. అయితే ఆయన ఎవరి పేర్లను ప్రస్తావించలేదు. కొద్దినెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా స్థానాలు 240కి పరిమితం కావడం తెలిసిందే.కాగా, ఖర్గే వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. "కాంగ్రెస్ ఎమర్జెన్సీ ఆలోచనా ధోరణికి ఈ వ్యాఖ్యలు ఓ ఉదాహరణ. ప్రతిపక్షంలో ఉన్న నేతలను జైల్లో పెట్టాలని ఆయన అన్నారు. ఇందిరాగాంధీ ఆ పనే చేశారు. అదే తీరును కాంగ్రెస్‌ను కొనసాగించాలని అనుకుంటోంది. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ నియంతృత్వ వైఖరిని అనుసరిస్తుంటే వారు మాట్లాడరు. కానీ ఇతరులను మాత్రం నియంతృత్వ పార్టీలు అంటారు" అని విమర్శించింది. ఇందిరా గాంధీ హయాంలో దేశంలో ఎమర్జెన్సీని విధించిన సంగతి తెలిసిందే.

## కోచింగ్‌సెంటర్లకు మార్గదర్శకాలు

చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రం లోని కోచింగ్ సెంటర్లలో కేంద్ర మార్గదర్శకాలను అమలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది.

## వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్

సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు ఆమోదం తెలిపింది.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. 70 ఏళ్లు, ఆపై వయస్సు కలిగిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం గొప్ప మానవతా దృక్పథంతో కూడుకున్నదన్నారు. తాజా నిర్ణయంతో దాదాపు 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది కలుగుతుందని.. వారి సామాజిక, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందే అవకాశం దక్కుతుందని తెలిపారు.ఇప్పటికే ఈ పథకం కింద లబ్దిదారులుగా ఉన్న కుటుంబాల్లో ఉన్న సీనియర్ సిటిజన్లకు అదనంగా మరో రూ.5లక్షలు బీమా వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఇతర బీమా పథకాల్లో చేరి ఉన్నవారు ఏదైనా (కొనసాగిస్తున్న బీమా లేదా పీఎంజేఏవై) ఎంచుకొనేందుకు వెసులుబాటు కల్పించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని 2018 సెప్టెంబర్‌లో కేంద్రం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి సభ్యునికి ఆయుష్మాన్ కార్డు అందిస్తారు. ఈ కార్డుతో ఆసుపత్రిలో చేరినప్పుడు రూ. 5లక్షల వరకు వైద్యసేవలు ఉచితం.

# తెలంగాణకు మరో 4 మెడికల్ కాలేజీలు

పొందిన ములుగు, నర్సంపేట, గద్వాల్, నారాయణపేట్ ప్రాంత ప్రజలకుశుభాకాంక్షలు తెలిపారు. తాజా అనుమతులతో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మకమైన పురోగతి అని అన్నారు. అరవై ఏళ్లలో సాధ్యం కాని అద్భుతాలను దశాబ్ద కాలంలోనే ఆవిష్కరించిందని పేర్కొన్నారు. తెలంగాణ పిల్లలు వైద్య విద్య కోసమని లక్షలు ఖర్చు చేసి.. చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని హరీశ్‌రావు తెలిపారు. విద్యార్థులు మాతృ భూమికి, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ అవస్థలు పడాల్సిన అవసరం లేదన్నారు. ' ఒకవైపు ఎంబీబీఎస్ చదవాలనే ఆశ, మరోవైపు అర్థం కాని భాష, దేశం కాని దేశంలో గోస. ఇదంతా ఒకనాడు. కొత్తగా వచ్చిన మెడికల్ కాలేజీలు, లోకల్ రిజర్వేషన్ వల్ల డాక్టర్ చదువాలనుకునే తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు పెరిగాయి.' అని హరీశ్‌రావు అన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని.. దేశంలోనే రికార్డు నెలకొల్పిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఏడాదికి సంబంధించి మొత్తం 8 మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం గత కేసీఆర్ ప్రభుత్వం నిధులు, భూ కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 8 కాలేజీలకు గాను కేవలం నాలుగు మెడికల్ కాలేజీలకు మాత్రమే గత నెల ఎన్ఎంసీ నుంచి అనుమతులు లభించాయని చెప్పారు. నిబంధనల ప్రకారం మౌలిక వసతుల ఏర్పాటు, బోధనా సిబ్బంది నియామకంలో ప్రభుత్వం విఫలమైందని ఎన్ఎంసీ అనుమతులు నిరాకరించిందని హరీశ్‌రావు తెలిపారు. జరిగిన తప్పును ఆలస్యంగా గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్ఎంసీ నిబంధనల మేరకు అన్ని మౌలిక వసతులు, బోధన సిబ్బందిని సమకూర్చు కుంటామని అనుమతి కోరుతూ కేంద్రానికి అప్పీల్ చేసిందన్నారు. దీన్ని పరిశీలించిన కేంద్రం అప్పీల్ అంగీకరించి, 4 మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని ఎన్ఎంసీకి మార్గనిర్దేశర చేసిందని తెలిపారు. దీంతో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, మొత్తం నాలుగు కాలేజీల్లో 200 సీట్లు ఈ అకడమిక్ ఇయర్ కు అందుబాటులోకి రానున్నాయన్నారు. కొత్త సీట్లతో కలుపుకొని తెలంగాణలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనే మొత్తం సీట్ల సంఖ్య 4,090 కు చేరుకుందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం 850 ప్రభుత్వ మెడికల్ సీట్లు మాత్రమే ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 4,090 సీట్లకు చేరిందని హరీశ్‌రావు తెలిపారు. అంటే తొమ్మిదేళ్ల కాలంలో 5 రెట్లు పెంచిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి ఏటా పదివేల మందికి పైగా డాక్టర్లను తయారుచేసే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందని చెప్పారు. ఓఃఃఊ సీట్లలో లక్ష జనాభాకు 22 సీట్లతో దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. సమైక్య రాష్ట్రంలో వైద్యం, వైద్య విద్యలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తద్వారా పేద ప్రజల చెంతకే సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడంతో పాటు, తెలంగాణ బిడ్డలు వైద్య విద్య చదివే అవకాశాలను గణనీయంగా పెంచారన్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే, తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్కటి కూడా ఇవ్వలేదని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్రం సొంత నిధులతోనే కొత్తగా మొత్తం 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారని అన్నారు. అందుకు అనుగుణంగా వేగవంతమైన చర్యలు తీసుకున్నారని హరీష్ రావు చెప్పారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు 70 ఏండ్లలో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు జరిగితే, స్వరాష్ట్రంలో 9 ఏండ్లలో 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇది కేసీఆర్ ఘనత, బీఆర్ఎస్ ప్రభుత్వం ఘనత అని కొనియాడారు. వైట్ రెవల్యూషన్, గ్రీన్ రెవల్యూషన్, పింక్ రెవల్యూషన్, బ్లూ రెవల్యూషన్లకు తెలంగాణ నిలయంగా మారిందన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటుతో వైట్ కోట్ రెవల్యూషన్ కు నాంది పలికిందని తెలిపారు. ఇక్కడ ఎంబీబీఎస్ చదివిన వారు రాష్ట్ర ప్రజలకే కాదు.. వివిధ దేశాల్లో వారు సేవలందించబోతున్నారని హరీశ్‌రావు తెలిపారు. తద్వారా తెలంగాణ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేయబోతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ వైద్య విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా, వైద్య విద్య హబ్‌గా ఎదిగిందని చెప్పేందుకు గర్వ పడుతున్నానని పేర్కొన్నారు.పెరిగిన మెడికల్ సీట్లను రాష్ట్ర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ కావాలనే కలను సహకారం చేసుకోవాలని కోరారు. మెడికల్ కాలేజీల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించాలని, మౌలిక వసతులు, బోధన సిబ్బంది కొరత లేకుండా చూస్తూ ప్రతి ఏటా ఎన్ఎంసీ అనుమతులు (రెన్యువల్) కొనసాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తద్వారా వైద్య విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## దిగొచ్చిన వైద్యులు

### చర్చలకు అంగీకారం

### భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్

**కోల్‌కతా(జనంసాక్షి):** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాల, ఆసుపత్రికి చెందిన జూనియర్ వైద్యులు సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు జూనియర్ వైద్యులు చివరికీ అంగీకారం తెలిపారు. అయితే.. ఈ భేటీకి కొన్ని కండిషన్లు పెట్టారు.ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రతినిధులు హాజరుకావాలని నిరసన చేపట్టిన వైద్యులు ప్రధాన షరతుగా పెట్టారు. ఈ చర్చలను బహిరంగ వేదికగా జరపాలని మరో కండీషన్‌గా పెట్టారు. మీడియా ప్రతినిధులు కూడా ఈ చర్చలకు హాజరుకావాలని.. వీటిని లైవ్‌లో ప్రసారం చేయాలని కోరారు. నెల రోజులుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెరదించేలా చర్చల కోసం అపాయింట్‌మెంట్ కోరుతూ సీఎం మమతా బెనర్జీకి వైద్యులు లేఖ రాశారు.వైద్యులు తొలుత బుధవారం తెల్లవారుజామున సీఎంకు మెయిల్ పంపగా.. తాజాగా తమ షరతులను పేర్కొంటూ మరో మెయిల్ పంపించారు. వైద్య సంస్థల్లో సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేసిన వైద్యులు.. ముఖ్యమంత్రితో ఎప్పుడైనా, ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని పేర్కొన్నారు."మేం సీఎం మమతా బెనర్జీకి లేఖ రాశాం. మీటింగ్ ఇవాళ లేదా రేపు ఏ సమయంలోనైనా.. ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే ఈ భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలి" అని వైద్యులు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మరోవైపు వైద్యుల లేఖపై బెంగాల్ ప్రభుత్వం స్పందించింది. వారిని చర్చలకు ఆహ్వానించింది. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఈ భేటీ జరగనుందని.. 12-15 మంది ప్రతినిధులు 'నబన్న' (సచివాలయం)కు రావాలని కోరింది. ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో 31ఏళ్ల జూనియర్ వైద్యురాలు అత్యంత పాశవికంగా హత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే.

# 262 అక్రమ కట్టడాలు నేలమట్టం



మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది. అత్యధికంగా అమీన్‌పూర్‌లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. హైడ్రాకు ఐపీఎస్ అధికారి రంగనాథ్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. దీనికి ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ డీజీపీ కార్యాలయం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులు ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు. దీంతో హైడ్రా చర్యలు వేగవంతం కానున్నాయి.

**ఇక తదుపరి మూసీ ఆక్రమణలపై దృష్టి**

రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. ఈ వారాంతంలో మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి.అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రా ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు ఇచ్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి సి÷-దందగా ఉన్నారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేం దుకు అభ్యంతరాలు లేవని న్యాయ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి ఫైల్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లింది. ఒకటి, రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డికి చేరనుంది. ఆ వెంటనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దీంతో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, నీటి పారుదల, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు తదితర ముఖ్య శాఖల అధికారాలు హైడ్రాకు దక్కనున్నాయి. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింద దూకుడు ప్రదర్శించనుంది.

# భారత ప్రజాస్వామ్యంపై దాడి జరిగింది



.మరింత ఆశ కలుగుతోందన్నారు."మేం ఎన్నికల్లో పోటీ చేసేముందు మా పార్టీ బ్యాంకు ఖాతాలన్నీ స్తంభించాయి. ఏదైనా ప్రజాస్వామ్య దేశంలో ఇలా జరిగి ఉంటుందో, లేదో నాకు తెలియదు. ఇలాంటి పరిస్థితులు సిరియా, ఇరాక్‌లలో ఉండొచ్చు. ఎన్నికల ముందు మా కోశాధికారిని అడిగితే డబ్బు లేదన్నారు. కానీ మా ముందు ఓటరు ఉన్నాడు. అతడితోనే మేం మాట్లాడాం. నాపై దాదాపు 20 కేసులు పెట్టారు. భారతదేశ చరిత్రలో పరువునష్టం కేసులో జైలు శిక్షను ఎదుర్కొన్న ఏకైక వ్యక్తిని నేనే. మా ముఖ్యమంత్రి ఒకరు ఇప్పుడు జైల్లోనే ఉన్నారు. కానీ మాకు భారతీయ ఓటరు ఉన్నాడు. అతడు రాయివలే దృఢంగా నిలబడి ఉన్నాడు. కానీ అతడు పనిచేయడానికి కావాల్సిన ఆర్కిటెక్చర్ అక్కడ లేదు" అని రాహుల్ వ్యాఖ్యానించారు.అలాగే ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. "21వ శతాబ్దంలో ఆధునిక దేశ ప్రధానమంత్రి ఒకరు.. నేను దేవుడితో మాట్లాడుతున్నానని చెప్తున్నారు. నేను అందరికంటే భిన్నం అంటారు. తనని తాను జీవసంబంధమైన వ్యక్తిని కాదంటారు. ఆ ప్రధానిని మేం ఓడించామని మాకు తెలుసు" అని తెలిపారు. అలాగే ప్రజాస్వామ్యంలో వ్యవస్థల పనితీరు దెబ్బతినడం వల్ల తాము జోడో యాత్ర చేయవలసి వచ్చిందని వెల్లడించారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలతో మమేకం కావడం మినహా మాకు మరోమార్గం కనిపించలేదన్నారు.

## మేకిన్ తెలంగాణా భావనను పెంపొందించాలి

కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందని ఆయన అన్నారు. కృత్రిమ మేధ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని మంత్రి వెల్లడించారు. వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధను మనం అందిపుచ్చుకుని దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరారు. ఉద్యోగుల సృజనను వెలికితీసి ఉత్పాదకను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. క్యాంపస్ టు కార్పోరేట్ అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఇసిఐఎల్, ఎన్ ఎండీసీ, ఆర్టీసీ, థర్మోపాడ్స్, థర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్ కో, కెసీపి సిమెంట్స్, హెఏఎల్, మిధాని, బిఇఎల్ సంస్థలకు మంత్రి బహుమతులు అందజేశారు.

## ఆప్ నాలుగో జాబితా..

### 21 మందితో ప్రకటన..వినేశ్‌పై పోటీలో మరో రెజ్లర్ కవితా దలాల్

చండీగఢ్(జనంసాక్షి): హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ అభ్యర్థుల నాలుగో జాబితా విడుదలైంది. ఇటీవల మూడు జాబితాల్లో 40మంది అభ్యర్థులను ప్రకటించిన ఆమ్ ఆద్మీ పార్టీ తాజాగా మరో 21మందితో నాలుగో జాబితాను విడుదల చేసింది. దీంతో ఇప్పటివరకు ఆప్ 61మంది అభ్యర్థులను ప్రకటించినట్లయింది. జులనా సీటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై మరో రెజ్లర్ కవితా దలాల్‌ను బరిలోకి దించింది. 2022లో ఆప్‌లో చేరిన కవిత గతంలో డబ్ల్యూడబ్ల్యూఈలో ప్రదర్శన ఇచ్చారు. ఇక్కడ భాజపా అభ్యర్థిగా యోగేశ్ బైరాగి పోటీలో ఉన్నారు.మొత్తం 90 స్థానాలు ఉన్న హరియాణా శాసనసభకు అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. హరియాణా ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్

# రణరంగంగా మారిన రుణమాఫీ

- రైతులకు దక్కని ఊరట
- జిల్లాలో 1.12 లక్షల మందిలో 40,654 మందికే రుణమాఫీ
- సహకారం అందని సహకార బ్యాంక్



**కామారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ రైతుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి.ఎంతో ఆశతో రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తే నిరాశనే మిగిలింది. మాఫీకి అర్హత ఉన్న జాబితాలో తమ పేరు కన్పించకపోవడంతో కంగుతింటున్నారు.ముఖ్యంగా జిల్లాలోని సహకార బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న రైతులకు రుణమాఫీ డబ్బులు జమకాలేదు.దీంతో రైతులు బ్యాంకుల చుట్టూ,అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వస్తుంది.జిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా 1.12 లక్షల మంది రుణాలు తీసుకోగా కేవలం 40,654 మందికి మాత్రమే రుణాలు మాఫీ కావడం జరిగింది.ప్రభుత్వం పెట్టిన కొర్రిలతో అర్హత ఉన్న సగానికి పైగా రైతులకు రుణమాఫీ కాకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 1.12 లక్షల మందికి రుణమాఫీ అర్హులను గుర్తించారు.వారికి సంబంధించి 520 కొట్ల మేర రుణాలు మాఫీ కావాల్సి ఉంది. అయితే వీరిలో 40,654 మంది రైతులకు సంబంధించి 169.73 కొట్లు మాత్రమే రుణం మాఫీ అయ్యాయి.మిగిలిన 71 వేల మంది రైతులకు మాఫీ కావాల్సి ఉంది.రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు సహకారం సంఘాల ద్వారా జిల్లా సహకార బ్యాంక్ నుంచి వివిధ రకాల రుణాలు ఇవ్వడం వాటిని వసూళ్లు చేయడంపై ఉన్న శ్రద్ద రైతుల రుణమాఫీపై అధికారులు శ్రద్ద చూపడం లేదు.రైతులకు మాయమాటలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారు.రైతులు తమకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని ఆశతో ఉన్నారు.రుణమాఫీ అయితే తిరిగి రుణం తీసుకొని వ్యవసాయ పనులకు,ఇతరత్ర పనులకు డబ్బులు వస్తాయనే ఆశ గల్లంతు అయింది.

**రేషన్ కార్డు లింకుతో రుణం మాఫీపై ఆందోళన!**

రుణమాఫీకి రేషాన్ కార్డు లింకు పెట్టడంతో రైతులకు శాపంగా మారింది.ఏళ్లుగా కొత్త రేషాన్‌కార్డు జారీ కాకపోవడంతో చాలా కుటుంబాల్లో తల్లితండ్రులు,అన్నతమ్ముళ్ల పేర్లు అన్ని ఒకే రేషాన్‌కార్డుపై కొనసాగుతున్నాయి. కుటుంబాలు విడిపోయి ఎవరికి వారు జీవనం సాగిస్తున్నారు.ఎవరి పేరున వారు భూమి రిజిస్ట్రేషన్ చేసుకొని సాగు చేసుకుంటున్నారు. వాటిపై రుణాలు తీసుకోవడం జరిగింది. అయితే రేషన్ కార్డు ఆధారంగా కుటుంబానికి రూ.2 లక్షల లోపు మాత్రమే మాఫీ నిబంధన పెట్టడంతో చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదు.మరికొంతమంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లడంతో వారి పేర్లు కూడా రేషన్ కార్డులో లేకపోవడంతో వాళ్లకు రుణం మాఫీ కాలేదు.

**జిల్లాలో కొన్ని సంఘాల మాఫీ కానీ వివిరాలు ఇలా ఉన్నాయి!**

మద్నూర్ మండలంలోని మద్నూర్,డొంగ్లీ సొసైటీల పరిధిలో 2,269 మంది రైతులకు 671 మందికే రుణాలు మాఫీ అయ్యాయి. అలాగే పెద్దకొడప్‌గల్ సొసైటీ పరిధిలో 1218 మంది రైతులకు 423 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించింది.సదాశివనగర్ మండలంలోని నాలుగు సింగిల్‌విండోల పరిధిలో 4,691 మంది రైతులకు 1546 రైతులకు మాఫీ అయ్యాయి. బీబీపేట విండో పరిధిలో 1503 మంది రైతులకు గాను 663 మంది రైతులకు రుణమాఫీ అయ్యాయి. తాడ్వాయి మండలంలోని రెండు సొసైటీల పరిధిలో 2,258 మంది రైతులకు 1040 మంది రైతులకు రుణమాఫీ అయ్యాయి. మాచారెడ్డి సహకార సంఘం ద్వారా 2,205 మంది రైతులు రుణాలు తీసుకోగా వారిలో 509 మందికే రుణం మాఫీ అయింది.పిట్లం మండలంలోని నాలుగు సొసైటీల పరిధిలో 5,527 మంది రైతులు లోన్లు తీసుకోగా 2,409 మందికి మాత్రమే మాఫీ అయింది.ఇలా జిల్లాలోని పలు సొసైటీలా పరిస్థితి ఇదే విధంగా ఉంది.కాంగ్రెస్ నాయకులు రుణమాఫీపై అర్భాట ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరణలో అమలు కావడం లేదు.ఒక జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ ఏ విధంగా ఉందో స్పష్టమవుతుంది.

**మాఫీ రాలేదు : రాజయ్య, రైతు, అడ్లూర్ ఎల్లారెడ్డి, కామారెడ్డిజిల్లా**

నేను అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ నుంచి 2023లో లక్షా 35 వేల లోను తీసుకున్న.మూడు విడుతల రుణమాఫీలో నయాపైసా మాఫీ కాలేదు.రైతులను బ్యాంక్,అధికారులను అడిగితే నీకు అర్హత ఉందని చెబుతున్నారు.సాంకేతిక కారణాలతో కాలేదంటున్నారు. ప్రభుత్వం తమకు రుణమాఫీ చేయాలని కొరుతున్నా.

## రాష్ట్రమంత్రివర్గ కూర్పుల్లో బీసీలకిచ్చిన చోటేది?

- ఎంపి వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** సమాజంలో సగభాగమైన బీసీల లెక్కలెందుకు చూడరని రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రశ్నించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ రాసిన "కులగణన, రిజర్వేషన్లు - శాస్త్రీయ అవగాహన" అన్న పుస్తకాన్ని బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో జస్టిస్ ఈశ్వరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అనుభవిస్తున్న బాధలు, నైరాశ్యం, కష్టాలను ప్రొఫెసర్ లక్ష్మణ్ తన పుస్తకంలో చక్కగా విశ్లేషించారన్నారు. పద్మవ్యూహంలో చిక్కుకున్న బీసీలు అందులోంచి బయటపడేందుకు మార్గాలు అన్వేషించుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ పుస్తకాన్ని బీసీల రాజ్యాంగంగా భావించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాల్సిన అవసరముందన్నారు. బీసీలకు దక్కాల్సిన న్యాయమైన హక్కులు, వాటాలపై అవగాహన కల్పిస్తూ సభలు, సమావేశాలు విస్తృతంగా జరుపుకోవాలని సూచించారు. బీసీల సమస్యల సాధనకు బీసీ బిడ్డగా పార్లమెంటులో కొట్లాడుతానని చెప్పారు. మహిళాబిల్లు ఆమోదంలో బీఆర్ఎస్ కీలకభూమిక పోషించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ మంత్రివర్గ కూర్పులో ఇద్దరే బీసీ మంత్రులున్నారని, మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ, మైనార్టీలు తదితర బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం ఎందుకు లేదని వద్దిరాజు రవిచంద్ర ప్రశ్నించారు. మేమెంతో మాకంత అన్న మార్గంలో బీసీ జనాభాకనుగుణంగా మంత్రివర్గ కూర్పులో స్థానాలుండాలన్నారు. బీసీలు 60 శాతం దాకా ఉంటే 42 శాతం ఎట్లా ఇస్తారని మా వాటా మాకే ఇవ్వాలని వద్దిరాజు డిమాండ్ చేశారు.

**బీసీలు ప్రశ్నించనంతకాలం ఇంతే: కే.కేశవరావు**

తమ వాటా తమకివ్వాలని ఎంతకాలమైతే బీసీలు అడగరో అప్పటి వరకు బీసీలు ఇదే స్థితిలో కొనసాగుతారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అన్నారు. బీసీలది కులఉద్యమం కాదని, ఇది ప్రజాస్వామ్య ఉద్యమమని పుస్తకం రచయిత లక్ష్మన్ రాశారని చెప్పారు. కులవృత్తుల ఉత్పత్తి శక్తులను కూలీలుగా మార్చారని అందుకే సమాజంలో అంతరాలు వచ్చాయన్నారు. 130 బీసీ కులాల వారున్నప్పుడు అందులో అన్ని బీసీ కులాలకెలా మంత్రిపదవులు పంపిణీ చేస్తారని విశ్లేషించారు. బీసీల రాజ్యం వచ్చేవరకు అధికారపంపిణీ వీళ్ళ చేతుల్లో ఉండదన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో- ఖో పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థిని



**కరీంనగర్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకు తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ ఆద్వర్యంలో హైదరాబాద్ లోని మౌలాలీ, హౌసింగ్ బోర్డ్ గ్రౌండ్స్ లో జరగనున్న 34వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అండర్ -14 (బాలికల) ఖో-ఖో ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని వి. శ్రీహిత ఎంపికయ్యారని పాఠశాల ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి శ్రీహిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిని పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్ , రాజబాపు, మహేష్ లు పాల్గొన్నారు.

## గీత మారుతుందని వెళితే రాత మారింది!

- ఖమ్మంలో జీరో బిల్లులతో కోట్ల వ్యాపారం
- జీఎస్టీ ఆదాయానికి లక్షల్లో గండి కొడుతున్న అక్రమార్కుడు
- అటువైపు కన్నెత్తి చూడని అధికారులు



**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి):** మారుతున్న ఆధునిక ప్రపంచంలో సువిశాలమైన గృహ సముదాయాలను నిర్మించుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. అందుకు అనుగుణంగా ఆ గృహాల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి తమ అభిరుచులకు అనుగుణంగా ఇంటీరియర్ డెకరేషన్ పేరుతో మంచి కలపను ఉపయోగిస్తున్నారు. దీంతో ఖమ్మం నగరంలో కలపకు మంచి డిమాండ్ పెరిగింది. కలపపై ఖమ్మం నగరంలో ఒక రోజుకు సుమారు కోటి రూపాయల వరకు వ్యాపారం జరుగుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజల అభిరుచులను ఆసరాగా చేసుకొని కొందరు అక్రమార్కులు జీరో వ్యాపారం సాగిస్తున్నారు. నాణ్యమైన కలప అందిస్తామంటూ మాయ మాటలు చెబుతూ లక్షలాది రూపాయలను ప్రజల నుంచి కొల్లగొడుతున్నారు. మంచి ఇల్లు నిర్మించుకొనే గీత తమ చేతిలో ఉందని సంతోషపడుతూ వెళితే కొంతమంది అక్రమార్కుల ధన దాహంతో వారి తలరాత మారుతుంది. ఇదేమని వారిని ప్రశ్నించే నాథుడే కరువయ్యాడు.

**అంతా జీరో దందా**

ఖమ్మం నగరంలో తలుపులు, కిటికీలు, ఇతర ఫర్నిచర్ వస్తువులు రెడీమేడ్ గా తయారుచేసి విక్రయించేందుకు దుకాణాలు ఉన్నాయి. చిన్నచిన్న దుకాణాల యజమానుల పొట్ట కొడుతూ, వారి జీవన గీతలు మారుస్తూ కొంతమంది బడా వ్యక్తులు కోట్లాది రూపాయల వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇందులోనూ జీరో దందా చేస్తూ ప్రజల జేబులకు చిల్లులు పొడుస్తూ తమ బొక్కసాలు నింపుకుంటున్నారు.

**ప్రభుత్వ ఖజానాకు భారీ గండి**

కలప కోసం ఓ వ్యక్తి దుకాణానికి వస్తే బిల్లు ఫైనల్ చేసి అధికారికంగా బిల్లు ఇవ్వాలి. అయితే ఇక్కడ మాత్రం ఎలాంటి నిబంధనలు వర్తించవు. అసలు వాళ్లు ఎవరికీ తమ షాపు పేరుతో అధికారికంగా బిల్లులు ఇవ్వరు.లక్షల రూపాయలు అయినా సరే ఒక తెల్ల కాగితంపై రాసిస్తారు. ఇక ఇదేమని వాళ్ళను ప్రశ్నించే అవకాశం ఉండదు. ఎవరైనా తెలిసిన వ్యక్తి గట్టిగా అడిగితే అతనికి మాత్రమే బిల్లు ఇస్తారు. ఇలా రోజుకు కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్న వేలల్లోనే విక్రయాలు జరుగుతున్నట్లు చూపిస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. జీరో దందా సాగిస్తుండడంతో జీఎస్టీ కట్టే పని లేకుండా వచ్చిన సొమ్మంతా బ్లాక్ మనీ రూపంలో తమ ఇంట్లోనే భద్రపరుచుకుంటున్నారు. ప్రజల సొమ్ముతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కాజేస్తూ తమ గీత మార్చుకుంటున్నారు.

## 14న కరీంనగర్ కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం

- కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** ఈనెల 14వ తేదీ శనివారం రోజు ఉదయం 11 గంటలకు స్థానిక రెవెన్యూ గార్డెన్ లోకరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశానికి బ్యాంకు సభ్యులందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పత్రిక ముఖంగా సభ్యులందరినీ కోరినారు. గతంలో ఉన్న పాలకవర్గ సభ్యులు సర్వసభ్య సమావేశాన్ని తూతు మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారని, ఇప్పుడు ఆ విధానానికి స్వస్తి పలికి సభ్యులందరికీ బ్యాంక్ సాధక బాధకాలు తెలియపరచి అందరి సమక్షంలో నిర్ణయాలు తీసుకొని బ్యాంకును అభివృద్ధి పదంలో తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క సభ్యునికి ఈ సమావేశ వివరాలు తెలియాలని బుధవారం రోజు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశం ద్వారా తెలిపినారు. ఇట్టి సర్వసభ్య సమావేశానికి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడంతో పాటు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకుకు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ తో పాటు జగిత్యాల్లో బ్రాంచ్ ఉంది. ఇప్పుడు మధురానగర్ ( గంగాధర ఎక్స్ రోడ్) బ్రాంచ్ ను ఏర్పాటు చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని త్వరలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమయానుసారం వారి చేతుల మీదుగా ప్రారంభం నూతన శాఖలను ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస రెడ్డి తోపాటు మడుపు మోహన్, మూక భాస్కర్, విద్యాసాగర్ లక్ష్మణ్ రాజు, సందీప్, రవీందర్ రెడ్డి, బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న నిందితురాలు,సహకరించిన వ్యక్తి అరెస్ట్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న నింధితురాలు,సహకరించిన వ్యక్తిని బుధవారము అరెస్ట్ చేసినట్లు వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలంలోని చింతలటాన ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన చొక్కల వనజ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నానని వేములవాడ చుట్టూ ప్రక్క గ్రామాలకు చెందిన యువకులను మోసపూరితమైన మాటలు చెపుతూ ప్రింట్,ఎలెక్ట్రానిక్ మీడియా నందు రిపోర్టర్లుగా పెట్టిస్తానని పలువురి మోసం చేసిందన్నారు.జిల్లాలో ప్రభుత్వ అధికారులతో పరిచయం ఉన్నారని,జిల్లాలో తాను ఏది చెబితే అపని ప్రభుత్వ అధికారులు చేస్తారని నమ్మించడంతో పాటు అక్రిడేషన్ కార్డు ఇప్పిస్తానని, ఆట్టి కార్డ్ ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇండ్ల ప్లాట్లు ఇప్పిస్తానని మోసం చేసిందన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డు భూములు ఇప్పిస్తానని చెప్పి 2019 లో చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన రొండి చంద్రయ్య వద్ద నుండి సుమారు రూ 16 లక్షలు తీసుకొని మోసం చేసినదని.అదే మండలంలోని రామన్నపేటకు చెందిన పేద రైతు ఆరుట్ల ఆది మల్లయ్యకు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని తంగళ్ళపల్లి మండలంలోని సారంపెల్లి గ్రామ శివారులో ఇప్పిస్తానని సుమారు రూ 10 లక్షలు తీసుకొని చొక్కాల వనిజ మోసం చేసిందని ఏఎస్పీ తెలిపారు.మోసపోయిన బాధితుల పిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితురాలని మరియు నిందితురాలికి సహకరించిన మాల్యాల గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాసును అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు.చొక్కాల వనజ చేతిలో మోసపోయిన భాదితులు ఎవరైనా ఉంటే సమీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని, బాధితులకు అండగా ఉండి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**బచ్చన్నపేట సెప్టెంబర్ ( జనం సాక్షి) :** సీజనల్ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం అశ్రద్ధ చేయరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పేషెంట్లతో మాట్లాడారు. డెంగ్యూ జ్వరాలపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంట్లోని పాత వస్తువులను తొలగించాలని నీరు నిలవకుండా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరమే కదా అని అశ్రద్ధ తగదు అన్నారు. రక్త నమూనాలను అందజేసి పరీక్షలు తెప్పించుకోవాలని అందుకు తగినట్లుగా వైద్యం పొందాలన్నారు.అధికారులు గ్రామాలలో పర్యటిస్తున్నారని పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలపై గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన పరచడం జరిగిందన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. వార్డు ను సందర్శించి పేషంట్ లతో మాట్లాడారు. అనంతరం డాక్టర్లు వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. డాక్టర్ లు ప్రతి పేషంట్ కు కె షీట్‌ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని, ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అశ్రద్ధ చేయరాదన్నారు. రక్త నమూనా లను జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కు పంపడమే కాకుండా త్వరగా తెప్పించుకుని అందుకు తగినట్లుగా వైద్యం అందించాలన్నారు. వైద్యశాల ఆవరణ కూడా నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

## గంజాయి విక్రేత మహిళ అరెస్ట్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** షేక్ రషీదా బేగం భర్త షేక్ మీరా సాబ్ వయసు 38 సంవత్సరాలు కులం ముస్లిం వృత్తి భిక్షాటన నివాసం ఇంటి నెంబర్:23-6-135/200/24, గంగాసాని తిరుమల రెడ్డి నగర్, శాయంపేట్, మండలం:కాజిపేట్ ,హనంకొడ నిందితుని భర్త వికలాంగుడు . తనకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు . అందువల్ల తను ప్రస్తుతము మండి బజార్ దగ్గర లోని మసీద్ దగ్గర అడుక్కుంటూ తమ కుటుంబాన్ని పోషిస్తున్నారు . అడుక్కోవడం వల్ల వచ్చే డబ్బులు తమ అవసరాలకి తమ కుటుంబ పోషణకి సరిపోయేవి కావు, దాంతో కొంత అప్పు కావడం వలన ఇంట్లో గొడవల వల్ల మానసికంగా చాలా కృంగిపోయి , దాంతో ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతోటి బల్లార్షా నుండి గంజాయిని తీసుకొని వచ్చి అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని తెలుసుకొని అప్పుల బాధను భరించలేక ఏం చేయాలో తోచక, నిందితురాలు గత పదిహేను రోజుల క్రితం బల్లార్షా వెళ్లి అక్కడ ఖలీమ్ అనే వ్యక్తి దగ్గర సుమారు అర కిలో గంజాయి 3000 రూపాయలు ఇచ్చి కొని తీసుకుని వచ్చి వరంగల్ , మండి బజార్ ఏరియాలలో చిన్న చిన్న ప్యాకెట్లను చేస్తూ అక్కడ మసీద్ వద్ద తాగే వ్యక్తులకి అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నానని, అదే క్రమంలో , ఈరోజు అనగా తేదీ:11-09-2024 రోజున అట్టి గంజాయిని ప్యాకెట్లు తయారుచేసి అమ్ముదామని, గ్రీన్ కలర్ సంచి లో ఉన్న సుమారు ఒక పావు కిలో గంజాయి తీసుకొని వరంగల్ మండి బజార్ ఏరియా దగ్గర లోని మద్రాసి మసీద్ దగ్గర నిలబడి ఉండగా అంతలో పెట్రోలింగ్ పోలీసువారు రాగా వారిని చూసి భయపడి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా నిందితురాలని పోలీసులు పట్టుకున్నారని ఇంతే జార్గంజ్ సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు. నిందితురాలి సుమారు 250 గ్రాముల గంజాయి విలువ 6250/- రూపాయలు మరియు తన వద్ద గంజాయ్ అమ్మిన డబ్బులు 3050 రూపాయలను పోలీసు వారు సీజ్ చేయడం జరిగినది.ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మిన అక్రమ రవాణా చేసిన దగ్గర ఉంచుకున్న మరియు గంజాయి తాగిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని వారిపై పీడి అక్ట్ నమోదు చేస్తామని తెలిపినారు

# సాయుధ పోరులో నల్ల సూరీలు




దళం అని పిలిచే వారు.సింగరేణి లోని నల్ల నేలలో మొదటి తరం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసింది. గత మూడు తరాలుగా సింగరేణి కార్మికులు తమ అస్తిత్వం కోసం పోరాటాలు చేసారు.తమ హక్కుల విముక్తి కోసం, తమ నేలమీద తాము మనుషుల్లా బతకాలని అన్ని రకాల అణచివేతలకు వ్యతిరేకంగా అన్యాయంలకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. 1889లో నిజాం కాలం లో అవతరించిన సింగరేణి నిజాం పారిశ్రామిక అవసరాల కు ముడి సరుకు ను అందించే





కామ్రేడ్ దేవూరి శేషగిరి రావు



**తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవం సందర్భం**

*అవును తెలంగాణ సాయుధ పోరాటంలో బొగ్గు గని కార్మికుల పాత్ర కీలకం అయినది.ఎన్నో కీలకమైన మలుపుల్లో వారి త్యాగం చిరస్మరణీయం! ఎన్నో పోరాటాల ఆరాటాల 132 ఏండ్ల చారిత్రక ప్రాంతం నల్ల నేల!.( నల్ల సూర్యులు )పుట్టెడు బండ కిందకు, భూమిని చీల్చుకుంటూ వెళ్లి ఈ దేశానికి వెలుగును అందించే రాక్షసి బొగ్గును ఉత్పత్తి చేసే గని కార్మికులు వారు!తెలంగాణ సాయుధ పోరాటంలో వందమంది దాకా తమ ప్రాణాలను కోల్పోయారు.వేలాది మంది జైలు పాలు అయ్యారు.సింగరేణి నుంచే ఏర్పడిన దేవూరి శేషగిరి దళానికి అయన అమరత్వం అనంతరం ఒకప్పటి ఉమ్మడి ఏపి సిపిఐ కార్యదర్శి ప్రసాదరావ్ నాయకత్వం వహించారు.*

బొగ్గునే కాదు, ఒక నూతన పారిశ్రామిక సంస్కృతి, సాంప్రదాయంలను అందించింది. ఒకటి ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వ దశ లేదా సింగరేణి నిజాం ఏలుబడి ఉన్న కాలం,రెండోది ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత కాలం నుంచి తెలంగాణ ఏర్పడే వరకు పరిస్థితి..పారిశ్రామిక ప్రగతి కి ముడి సరుకుగా అందించే బొగ్గు పరిశ్రమ ప్రభుత్వ రంగంలో కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తించడం వల్లనే నిజాం బ్రిటిష్ వాళ్ళ ఆధీనంలో ఉన్న హైదరాబాద్ దక్కన్ కంపెనీ నుంచి మెజారిటీ షేర్లు కొనుగోలు చేసి దేశంలోని మొట్ట మొదటి ప్రభుత్వ రంగసంస్థగా సింగరేణి కి ఖ్యాతి తెచ్చిందని పేర్కొనవచ్చు.

**గిరి దళం**

తన పేరుకు ముందు గిరి పెట్టుకుని గిరి ప్రసాద్‌గా మారారు. శేషగిరి అమరత్వం అనంతరం ఆ దళం ను గిరి

**నిజాం నిరంకుశుడే, అయినా..**



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

నిజాం ఎంతటి నిరంకుశ,ఫ్యూడల్ రాజు అయినా తన స్టేట్ అవసరాలకు భంగం కలిగించలేదు.నిజాం స్టేట్ కు పరిమితంగానే బొగ్గు తీసాడు,రాష్ట్రం లోని రైల్వే,రోడ్డు ట్రాన్స్పోర్ట్, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పొగాకు, వస్త్ర, సిమెంట్, పరిశ్రమల అవసరాలు తీర్చేది, ఇదే నేపథ్యంలో నిజాం సర్కార్ ఫ్యూడల్ దొరల, భూస్వాముల, దేశ్‌ముఖ్, దేశ్ పాండేల దోపిడీ దవుర్జన్యాలు తీవ్ర స్థాయిలో ఉండేవి.నీ బాంచెన్ కాల్మొక్త,అని ప్రజలు అణిగి మణిగి ఉండేవాళ్ళు.

**గ్రామాల్లో దొరల పీడన**

దొరల దోపిడీ పీడనలను భరించలేక పారి పోయి వచ్చిన వారికి సింగరేణి ఉపాధి కల్పించి అక్కున చేర్చుకునేది,బొగ్గు గనుల్లో పని పరిస్థితులు అద్వాన్నంగా ఉన్నప్పటికీ ఊళ్ల లో దొరతనం భరించలేని వారిని అందుకు భిన్నంగా ఉన్న పరిస్థితుల్లో కనిపించిన సింగరేణి ప్రాంతం ఆకర్శించింది. నిజాం స్టేట్ లోని ఇతర పారిశ్రామిక ప్రాంతాల కన్నా ఎక్కువ బొగ్గు గనుల ప్రాంతం లోనే రావడం పెరిగింది.మేనేజ్మెంట్ లో కీలక పాత్ర పోషించె బ్రిటిష్ అధికారుల పెట్టుబడి దారి స్వభావం కారణంగా నూతన పారిశ్రామిక సంస్కృతి అంకురార్పణ జరిగి తధానంతర కాలంలో కార్మిక వర్గ చైతన్యం కు నాంది అయ్యింది.

**గనుల విస్తరణ**

ఏకకాలంలో గనుల విస్తరణ ప్రభావం గ్రామాల మీద పడింది. బ్రిటిష్ వాడి కపట నీతి,నిజాం ఫ్యూడల్ దోపిడీ కలగలిసిపోయి ఒక ప్రణాళికా బద్ధమైన అణచి వేత, నిర్భంధకాండ అమలు జరిగింది. సింగరేణి ఏర్పడిన మొదటి యాభై ఏండ్లు ఎలాంటి యూనియన్ కార్యకలాపాలు లేవు.భువనగిరి ఆంధ్ర మహాసభ తో కమ్యూనిస్టుల ప్రాభల్యం పెరిగింది.తెలంగాణ వ్యాప్తంగా ప్రతిఘటన పోరాటాలు వెల్లు వేత్తయ్,క్రమంగా మహత్తర తెలంగాణ రైతంగ సాయుద పోరాటంగా పరిణమించింది,దీని ప్రభావం సింగరేణి మీద పడింది.అప్పటి వరంగల్ జిల్లా సిపిఐ కార్యదర్శి సర్వ దేవబట్ల రామనాథం మార్గదర్శనంలో దేవూరి శేషగిరి రావ్ నాయకత్వంలో 1942 లో ఏర్పాటు చేసారు.1945 లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసారు. మొదటి మహాసభ అదే ఏడు జూన్ 16 న జరిగింది.ముగ్దమ్ మొయినుద్దీన్, పర్స సత్యనారాయణ,రాజ్ బహద్దూర్ గౌర్, కేఎల్.మహేంద్ర, మనబోతులకొమురయ్య, జె.కుమారస్వామి, భాశెట్టి గంగారాం, కాసిపేట దుర్గయ్య, లాంటి నేతలు అంతా సాయుద పోరులో సింగరేణి నుంచి, ఇక్కడి కార్మిక సంఘంలో పనిచేసినవారే..బొగ్గు గనుల కార్మికుల జీవితాల బాగు కోసం కృషి చేస్తూనే,నిర్బంధాలనే ఎదురుకుంటూనే శేషగిరి కృష్ణా జిల్లా లోని మారు మూల ప్రాంతం లో 30 మందితో ప్రారంభం అయిన గెరిల్లా శిక్షణ ప్రారంభం అయింది.అందులో శేషగిరి వచ్చి చేరాడు.

**60 మందితో రైతు దళం**

60 మందితో కూడిన రైతంగా పోరాట దళం అయింది.ఆ దళం కామాండ ర్ గా బొంబాయి ప్రసాద్ ఉండేవారు,కృష్ణా జిల్లా నందిగామ వద్ద పరిటాల నిజాం పోలీస్ కేంద్రం పై దాడి చేసి ఆయుధాలు లాక్కున్నారు,శత్రువు ను నేల కూల్చారు.ఈ 60 మంది దళంలో 18 మంది బొగ్గు గని కార్మికులే.. గొల్ల ఆనందం,కొమురయ్య,కంగాల బుచ్చయ్య, పాపయ్య తదితర కార్మికులు ఉండేవారు. ఖమ్మం, మదిర, బోనకల్లు, నేల కొండపల్లి,కల్లూరు,వైరా లలో నిజాం సర్కార్ రజాకార్ల క్యాంపులు ఏర్పాటు చేసి గ్రామాల మీద దాడులు జరిగేవి..ఈ క్యాంపు లను ప్లాన్ తో ధ్వంసం చేసారు.ఒక వైపు రజాకార్లను,భూ స్వాములను మట్టు బెడుతూ,క్యాంపు ను ధ్వంసం చేస్తూనే బొగ్గు గని కార్మికులతో సమావేశాలు పెట్టే వారు శేషగిరి,1948, మే 15 న అతని ఇద్దరి అనుచరులు అయిన ఒంటెద్దు రంగయ్య,పాపయ్య తో కలిసి తుమ్మల చెరువు అడవి ప్రాంతం దాటుతుండగా పోలీస్ లు దేవూరి శేషగిరి సహా ముగ్గురిని కాల్చి చంపారు.ఈ విషయం కొన్ని రోజుల దాకా బయటికి రాకుండా చూసారు.శేషగిరి పాతిన విప్లవ బీజం మొలకెత్తి వివిధ సమస్యల మీద నిర్బంధాలలోనూ కూడ పోరాటాలు,ఉద్యమాలు చేయడం, నల్ల నేలకు నేర్పింది. ఏ అస్తవ్యస్త సామాజిక పరిస్థితి అయితే సామాన్య మానవుడు అయిన శేషగిరి ని అసమాన పోరాట యోధుడుగా మార్చింది. తెలంగాణ సాధనలో బొగ్గు గని కార్మికులు ఫ్రంట్ లైన్లో నిలవడానికి కూడ ఇదే పోరాట స్ఫూర్తి పనికి వచ్చింది. కదిలించింది. అసమానతలు, అస్తవ్యస్త సమాజంలో నల్ల నేల పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శం!

## ఆనందక్షణాలు

మెత్తగా తగిలితే అదో ఆనందం
చల్లగా తాకితే అదో ఆహ్లాదం

చక్కదనం కనబడితే అదో సంతోషం
నగుమోము చూస్తుంటే అదో సంతసం

ప్రేమగా పిలిస్తే అదో పరితోషం
విజయం సాధిస్తే అదో ప్రహ్లాదం

వెన్నెల కురుస్తుంటే అదో ప్రమోదం
సుగంధం పీలుస్తుంటే అదో ప్రతోషం

చక్కనితోడు దొరికితే అదో కుతూహలం
మంచి అండదొరికితే అదో కులాసం

పిల్లలు ప్రయోజకులైతే అదో సౌఖ్యదాయకం
మంచి ఊహలుతడితే అదో సుఖప్రదం

తీపిని తింటుంటే అదో ఉల్లాసం
కడుపు నింపుకుంటే అదో ఉత్సాహం

అనుకున్నది జరిగితే అదో సంబరం
ఆప్తులు ప్రక్కనుంటే అదో సంహర్షం


ఆలసత్వము వహించకండి
లక్ష్యాలను సాధించండి

ఆనందాలను ఆస్వాదించండి
జీవితమును అనుభవించండి



**గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్**
**భాగ్యనగరం**

## హరిత విప్లవ పితామహుడు నార్మన్ బోర్లాగ్



హరిత విప్లవ పితామహుడు బోర్లాగ్ వర్ధంతి

విశ్వ కథంబంలో వెలుగులను నింపిన వీరుడు పంట పొలాలకై తన జీవితాన్ని సమర్పించిన మహనీయుడు. ప్రపంచ ప్రజల ఆహార సమస్యకు పరిష్కార మార్గం చూపిన మహానుభావుడు. హరిత విప్లవాన్ని తీసుకొచ్చి భారతదేశం ఆఫ్రికా మెక్సికో ప్రజల ఆకలి తీర్చిన అన్నదాత నార్మన్ బోర్లాగ్. భూమి తల్లి బిడ్డల కష్టాలను కరువును తరిమికొట్టి, కష్టజీవుల కడుపు నింపే, పంటల ఉత్పత్తికై హరిత విప్లవాన్ని ఆరంభించిన వ్యవసాయ అభ్యుదయవాది 1914 మార్చి 25న అమెరికాలోని అయోవాలో వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. తన తల్లిదండ్రులకు ఉన్న 16 ఎకరాల పొలంలో ఏడు సంవత్సరాల నుండి 9 సంవత్సరాలు వయసు వచ్చేంతవరకు, పొలం పనులు చేయటం చేపలు పట్టడం కోళ్లు పశువులతో కాలక్షేపం చేయటం పాటలు పాటలతో తన జీవితాన్ని గడిపి, తన తాతగారి ప్రోత్సాహంతో చదువును కొనసాగించి మిన్స్ సోట విశ్వవిద్యాలయం నుంచి పాతవిక శాస్త్రంలో పట్టా పొంది ఆ తర్వాత ఉద్యోగం చేసుకుంటూ, అదే విశ్వవిద్యాలయం నుంచి జన్యు శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఆ తర్వాత గోధుమ పంటపై అనేక రకాలైన పరిశోధనలు చేసి చీడపురుగుల నుండి గోధుమ పంటను రక్షించి పంట దిగుబడితే ఎంతో కృషి చేశారు. 1960వ సంవత్సరంలో భారత్ పాకిస్తాన్ లాంటి దేశాలని కరువు నుండి కాపాడటలో గోధుమ పంట దిగుబడి ఎంతో తోడ్పడింది.

1960 నుండి 1990 వరకు భారత్ పాకిస్తాన్ ఆఫ్రికా ఆసియా దేశాలలో కరువు కాటకాలను నిర్మూలించి అర్ధ విప్లవానికి పునాది వేసిన మహనీయుడు. ఈ హరిత విప్లవ కారణంగా ప్రపంచంలో అనేక దేశాలు కరువును ఎదుర్కోగలిగాయి వందల కోట్ల మంది ప్రజానీకానికి కావలసిన ఆహార ధాన్యాల దిగుబడిలో తనదైన కృషి చేశారు.మనం నేడు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తున్నామంటే దానికి కారణం అనేకం. వాటిలో కృషి చేసిన వారిలో ప్రముఖుడు నార్మన్ బోర్లాగ్. ఆయనను హరిత విప్లవ పితామహుడు అని అంటారు. ఆయన చేసిన కృషి మానవాళికి అందించిన గొప్ప వరాలలో ఒకటి. 20వ శతాబ్దంలో ప్రపంచం ఆహార కొరతతో అల్లాడింది. కోట్లాది మంది ప్రజలు ఆకలితో వేదన పడ్డారు. ఈ పరిస్థితులను చూసి బోర్లాగ్ ఆందోళన చెందారు. ఆయన తన జీవితాన్ని కృషికి అంకితం చేశారు. అధిక దిగుబడిని ఇచ్చే గోధుమ రకాలను కనుక్కొనేందుకు అనేక ప్రయోగాలు చేశారు. ఆయన కృషి ఫలితంగా అనేక దేశాలు ఆహార సమస్య నుండి బయటపడ్డాయి.

భారతదేశంలో బోర్లాగ్ ప్రభావం

భారతదేశం కూడా ఆహార కొరతతో అల్లాడుతున్న సమయంలో బోర్లాగ్ ఇక్కడకు వచ్చి తన పరిశోధనలను చేపట్టారు. ఆయన సలహాల మేరకు భారత ప్రభుత్వం అధిక దిగుబడిని ఇచ్చే గోధుమ రకాలను పండిస్తూ ఆహార ఉత్పత్తిని పెంచింది. దీంతో దేశంలో ఆహార భద్రత సాధించబడింది. 1960 నుండి 1990 వరకు భారతదేశంలో హరిత విప్లవాన్ని ప్రవేశపెట్టి ఆహార ధాన్యాల దిగుబడిలో అత్యంత కృషిచేసిన మహనీయుడు. ప్రపంచవ్యాప్తంగా 18.7 కోట్ల ఎకరాలలో బోర్లాగ్ కనిపెట్టిన గోధుమ వంగడాలను వాడుతున్నారంటే ఆశ్చర్యం లేదు. బోర్లాగ్ ప్రవేశపెట్టిన హరిత విప్లవం వల్ల ప్రపంచ దేశాలలో వందల కోట్ల మంది ప్రజల యొక్క ఆకలిని తీర్చగలిగింది. బోర్లాగ్ చేసిన కృషిని గుర్తించి ఆయనకు 1970వ సంవత్సరంలో నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఈ బహుమతి ఆయనకు లభించడం మానవాళికి చేసిన అత్యుత్తమ సేవకు నిదర్శనం. బోర్లాగ్ 2009 సెప్టెంబర్ 12న తన 95వ ఏట మరణించారు. బోర్లాగ్ ప్రవేశపెట్టిన హరిత విప్లవం నేటికీ ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతూనే ఉంది.నార్మన్ బోర్లాగ్ మానవాళికి అందించిన అమూల్యమైన వరాలలో ఒకరు. ఆయన కృషి వల్ల లక్షలాది మంది ప్రజలు ఆకలి నుండి బయటపడ్డారు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయనలాంటి శాస్త్రవేత్తలు మరింతగా ఉండాలని ఆశిద్దాం.



**పూసపాటి వేదాద్రి**
**కవి సాహితీ విశ్లేషకులు**
**9912197694**

# విప్లవం విందుభోజనం కాదు..



విప్లవం అంటే అంతిమ విశ్లేషణలో ప్రజాయుద్ధం. అది ప్రజాయుద్ధమే అయినా యుద్ధమే. విప్లవానికి ఉన్న ఇతర లక్షణాల గురించి కాక దానికి ఉన్న యుద్ధ స్వభావాన్ని గురించి మాత్రమే ఇక్కడ చర్చిద్దాం. యుద్ధమన్నాక దానికి కొన్ని నియమాలు ఉంటాయి. ప్రజా యుద్ధమన్నప్పుడు ఉండే నియమాలు, దోపిడిదారుల యుద్ధాలకు ఉండే నియమాలకు మధ్య ఎన్నో విభేదాలు ఉంటాయనడం నిస్సందేహం. కానీ కొన్ని సార్వత్రిక లక్షణాలు కూడా ఉంటాయి. విప్లవం కోరుకునేవాళ్లందరూ కూడా యుద్ధాలకు ఉండే ఈ స్వభావాన్ని, నియమాలను అర్థం చేసుకోవడం అవసరం. విప్లవం కావాలి కానీ అందులో హింస ఉండకూడదు, లేదా తాము కోరుకున్నట్టు తాము అనుకునే ఆదర్శాలకు లోబడి మాత్రమే ఉండాలి అనుకుంటే అది మావో చెప్పిన 'రాజకుమారుడు-డ్రాగన్' కథ లాగా ఉంటుంది.

యుద్ధం చేసే పక్షం తన ఉనికి, వ్యూహాలు, ఎత్తుగడలు శత్రు పక్షానికి అందకుండా కాపాడుకోవడం యుద్ధంలో పాటించాల్సిన అతి ముఖ్యమైన విషయాల్లో ఒకటి. అందులో ఉదారవాదం వహించడమంటే యుద్ధ నియమాల పట్ల అజ్ఞానంతో వ్యవహరించడమే. అట్లా ఉదారంగా వ్యవహరించే వారికి యుద్ధం చేసే అర్హతనే ఉండదు. అప్పుడు యుద్ధం ఓడిపోవడం తథ్యం. ప్రజాయుద్ధం చేసేవారు అట్లాంటి ఉదారవాదం వహించడమంటే తాము ఏ ప్రజలకోసం యుద్ధం చేస్తున్నారో, ఏ ప్రజలను పునాదిగా చేసుకొని యుద్ధం చేస్తున్నారో, వారి ప్రయోజనాలను కూడా పణంగా పెట్టడమే. ఈ విషయానికి ఇంత ప్రాధాన్యత ఉండడం వల్లనే ఏ దేశ చట్టాలలోనైనా గూఢచర్యం పట్ల చట్టాలు కఠినంగా ఉంటాయి.

కోవర్టుల వల్ల విప్లవోద్యమం అంతులేని నష్టాలను చవి చూసింది. అటువంటి వారు విప్లవోద్యమానికి చేసిన నష్టాన్ని గురించి వందల ఉదాహరణలు ఉన్నాయి – కత్తుల సమ్మయ్య, జడల నాగరాజు, భూక్యా నాయక్ దగ్గరి నుండి, శ్యామ్, మహేశ్, మురళిల హత్యకు సహకరించిన గోవింద రెడ్డి వంటి వారి దాకా. ఇక నయీముద్దీన్ జైల్ లో ఉండగానే పోలీసుల పంచలో చేరి, ఆ తరువాత బహిరంగంగా చేసిన అకృత్యాల గురించి చెప్పాల్సిన పనే లేదు. ఇటువంటి వాళ్ళ కులం, మతం చూసి విప్లవోద్యమం ఉపేక్షించాలని ఆశించడమంటే విప్లవోద్యమాన్ని ఆత్మహత్య చేసుకొమ్మని చెప్పడమే.

అమూర్తంగా విషయాన్ని చర్చ చేస్తే కూడా విషయాలు అర్థం కావు. దళితులో, ఆదివాసీలో అయ్యి ఉండి కోవర్ట్ గా పని చేస్తే ఎవరి ప్రాణాలు ఎక్కువగా పోతాయి? మళ్ళీ ఆదివాసీ , దళిత బహుజన నేపథ్యం నుండి వచ్చిన వారి ప్రాణాలే కదా. కాబట్టి రాధ చదువుకున్న తొలితరం దళిత మహిళ అని కుల కోణం నుండి చూసినా పోలీసులకు కోవర్ట్ గా పని చేస్తే పోయేవి ఎవరి ప్రాణాలు? ఆ అమ్మాయి లాంటి ఎందరివో దళిత, ఆదివాసీ పీడిత యువతీ యువకుల ప్రాణాలే కదా! ఈ కోణం నుండి ఎందుకు చూడరు? ఈ ఎనిమిది నెలల్లో 160 మంది (అత్యధికులు ఆదివాసీలే) చనిపోయిన ఘటనల్లో ఇన్ ఫార్మర్ల పాత్రే లేదా? ఆ ఇన్ ఫార్మర్లు దండకారణ్యంలో నూటికి నూరు శాతం ఆదివాసీలే అయి ఉంటారు? మరి వారిపై విప్లవోద్యమం చర్య తీసుకుంటే ఏ పక్షం వహిస్తారు? సల్వా జూడుం, బస్తర్ ఫైటర్స్, డిఆర్‌జి అంతా ఆదివాసీలే కదా. నిజానికి ఎందరో ఇన్ ఫార్మర్లను, కొన్ని సార్లు కోవర్టులను కూడా హెచ్చరించి వదిలేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. చేసిన నష్టాన్ని బట్టి, చేయగలిగే నష్టాన్ని బట్టి కూడా నిర్ణయం తీసుకుంటారు. తన చుట్టూ ఈ సంవత్సరంలోనే 150 మందికి పైగా తోటి విప్లవకారులను కాల్చిచంపిన ఉదంతాలను కళ్ల ఎదురుగా చూస్తూ కూడా తనపై పోలీసులు ఏ విధంగా ఒత్తిడి పెడుతున్నారో పార్టీ ముందు బయట పెట్టాల్సిన అవసరం బాధ్యత కొంచెమైనా నిజాయితీ ఉన్నవారికీ ఉంటుంది. సరే ఆమె తప్పు చేసినా మరణదండనే అన్నింటికీ సమాధానమా అనే విషయాన్ని కూడా చర్చించాలి. ఈ విషయంలో రాజ్యం, విప్లవోద్యమాలను ఒకే గాటిన కట్టి నిలదీస్తున్న అంశాన్ని కూడా చర్చించాలి. రాజ్యానికి శిక్షలు వేయడానికి ఎన్నో వెసులుబాటులు ఉంటాయి. ముఖ్యంగా జైళ్ళు. అటువంటి వారి నుండి ఇక ఏ ప్రమాదమూ ఉండటానికి అవకాశం లేదు అనేంతవరకు జైళ్ళలో ఉంచే వెసులుబాటు రాజ్యాధికారం చేతిలో ఉన్నప్పుడూ ఉంటుంది. జనతనా సర్కార్ కో, విప్లవోద్యమానికో ఆ అవకాశం ఉండదు. ఇంత సాధారణ విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోకుండా చర్చలు చేస్తున్న వారు కూడా ఉన్నారు. ఎవ్వరికైనా జీవించే హక్కు అనే 'కులాతీత, వర్గాతీత, దోపిడీ, అణచివేతల అతీత మానవ హక్కుల కోణం' నుండి చూస్తే అసలు విప్లవోద్యమమే ఉండకూడదు. రాజ్యాంగ పరిధులకు లోబడి, కోర్టుల పరిధికి లోబడి ఉద్యమాలు చేయాలి. అదొక దృక్పథం. దానికి కట్టుబడిన వాళ్ళు ఏ హింస అయినా తప్పే అనే దృక్పథం చేపట్ట వచ్చు. కానీ అది అంతిమంగా పాలకవర్గాలకు ఉపయోగపడేదే.

రాధ ఉదంతానికి రాజ్యం, పోలీసులదే బాధ్యత అని చేసిన ప్రకటనను కూడా కొంత మంది తప్పు పడుతున్నారు. రాజ్యం రాధ పార్టీలో చేరడాన్ని ఉపయోగించుకొని వాళ్ళ తలిదండ్రుల ద్వారా తప్పుడు కేసు బనాయించి కా. దేవేంద్ర, శిల్పలను జైళ్ళలో పెట్టడం మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించి రాధను లొంగదీసుకునే ప్రయత్నం చేశారు. చాలా స్పష్టంగా రాధ ఆ విషయాలను ఒప్పుకుంటున్న ఆడియో రెండు రోజుల క్రితం బయటకు వచ్చింది.

రాధ చేసిన తప్పులు ఏమిటి? ఇప్పటి వరకు లభ్యమవుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది ఏమిటంటే ప్రకటనలు అప్ లోడ్ చేయడానికో మరొకందుకో బాధ్యుల అనుమతితోనే రాధ వద్ద ఫోన్ ఉండి ఉంటుంది. అది తన కుటుంబాన్ని కాంటాక్ట్ చేయడానికి ఉపయోగించడం తప్పు. క్రమశిక్షణ ఉల్లంఘన. అది తనతో పాటు తోటి సహచరుల ప్రాణాలను ప్రమాదంలో పడెయ్యడమే. అలా చేసి ఉంటే తప్ప పోలీసులు ఆమెను ఫోన్ ద్వారా కాంటాక్ట్ చేయడం కానీ, బెదిరించడం కానీ, లొంగదీసుకోవడం కానీ సాధ్యమయ్యేది కాదు. ఒక వేళ కుటుంబం పట్ల బలహీనతకు లోనై కుటుంబంతో మాట్లాడుతూ ఉండినా పోలీసులు ఆమెను బెదిరించిన వెంటనే ఆ విషయం బాధ్యులకు తెలియజేసి ఉంటే ఇంత తీవ్ర పరిణామాలకు దారితీసేది కాదు. ఇది ఆమె చేసిన రెండవ తప్పు. కనీసం కొన్ని నెలల పాటు ఆమె పోలీసుల కాంటాక్ట్ లో ఉండి తోటి సహచరుల, విప్లవోద్యమ నాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడెయ్యడం (ఇతరత్రా ఏమేమి నష్టాలు కలుగ జేసిందో, బయటకు పంపెయ్యడం వల్ల కాగలిగిన నష్టాలేమిటో పార్టీ బాధ్యులకు మాత్రమే తెలియగలిగే విషయం) ఆమె చేసిన అతి తీవ్రమైన నేరం. అయినా, ఆమె తన కుటుంబంతో కాంటాక్ట్ లోకి వచ్చి కుటుంబ కష్టాలకు చలించి ఉద్యమాన్ని వదిలెయ్యాలని అనుకున్నప్పుడు వదిలేసింటే సరిపోయేది. కానీ ఆ పని చేయకుండా పోలీసులు చెప్పినట్టు నాయకత్వానికి, తోటి సహచరులకు హాని తలపెట్టడానికి వెనుకాడలేదు. ఆమె తనను పోలీసులు కాంటాక్ట్ చేశారని బాధ్యులకు చెప్పక పోవడమే ఇందుకు నిదర్శనం. చట్ట వ్యతిరేకంగా (ఆమె కుటుంబ సభ్యులను బెదిరించే అధికారం ఏ చట్టమూ పోలీసులకు ఇవ్వలేదు) రాధపై ఆ ఒత్తిడి పెట్టిన పోలీసు అధికారులు ఈ ఘటనలో ప్రథమ నిందితులైతే, ఆ ఒత్తిడికి లొంగి తోటి సహచరులకు హాని తలపెట్టిన రాధది రెండవ బాధ్యత. మరొక మానవీయ కోణం నుండి కూడా రాధ ఉదంతాన్ని చూడవలసి ఉంటుంది. ఒక ప్రజా సంఘంలో కార్యకర్తను తయారు చేసుకోవడమే అంత సులువు కాదు. అటువంటిది ఒక పూర్తి కాలపు విప్లవ కార్యకర్తను తయారు చేసుకోవడమంటే మరింత కఠినతరమైన పని. ఆ కాలంలో మార్క్సిస్టు రాజకీయ పరిజ్ఞానాన్ని పెంపొందజేయడమే కాక, మానసికంగా సన్నద్ధం చేయడం, త్యాగమయ జీవితానికి సిద్ధం చేయడం వంటి వన్నీ ఉంటాయి. అంతే కాదు. అలా కార్యకర్తలైనవారితో మానసిక సాన్నిహిత్యం కూడా ఏర్పడుతుంది. అటువంటి ఏ సహచరులనైనా కోల్పోవడం %-% అది ఏ కారణంతోనైనా సరే చాలా బాధతో కూడి ఉండే విషయం. ఒక సాధారణ కార్యకర్తను కోల్పోవడం అంటేనే అది ఆ మేరకు విప్లవోద్యమానికి నష్టాదాయకమైన విషయం. అటువంటిది ఒక చదువుకున్న యువతి అందునా దళిత నేపథ్యం నుండి వచ్చిన యువతిని కోల్పోవడం ఊరికే ఆషామాషీగా ఉండే వ్యవహారం కాదు. అందునా విప్లవోద్యమం రిక్రూట్ మెంట్ కు సంబంధించి ఎన్నో పరిమితులను ఎదుర్కొంటున్న నేటి స్థితిలో, అవకాశవాదులు, రాజ్యం కలగలిసి కుల కోణం నుండి నిజాయితీ లేని దాడులు చేస్తున్న నేటి స్థితిలో (నిజాయితీగా విప్లవోద్యమం పై కుల దృక్కోణం నుండి విమర్శ చేసేవారి గురించి కాదు ఇది) రాధ లాంటి ఒక దళిత నేపథ్యం నుండి వచ్చిన విద్యాధికురాలైన అమ్మాయి గురించి ఒకటికి పది మార్లు ఆలోచించకుండా చర్య సాధారణంగా తీసుకోరు. దానికి తోడు తమతో పాటు ఆరేళ్లుగా కలిసి పని చేస్తున్న ఎవరి పైన ఐనా ఏ రకమైన చర్య ఐనా బాధాకరంగానే ఉంటుంది. ఇక అది మరణ శిక్ష లాంటి చర్య ఐతే మరింత బాధాకరమైన విషయం. ఆ నిర్ణయం తీసుకునేవారు ఉన్నత మానవ విలువలకు కట్టుబడి ఉండేవారు, మానవీయ స్పందనలు ఉండేవారు అనే విషయాలను పరిగణనలోకి తీసుకోకుండా విమర్శ చేయడం విప్లవోద్యమం పై సరియైన అవగాహన లేకుండా చేసే విమర్శే. కావాలని దాడి చేసే వారికి విప్లవోద్యమం ఏం చేసినా తప్పే. అటువంటి వారి అభిప్రాయాలను చెత్తబుట్టలో వేయవలసిందే. అంతకంటే వాటికి విలువ లేదు. మరొక్క విషయం. రెండు రోజుల క్రితం ఎన్ కౌంటర్ లో చనిపోయిన కా. యెసోబు దళిత నేపథ్యం నుండి వచ్చి విప్లవోద్యమంలో ఉన్నత స్థాయి నాయకుడి దాకా ఎదిగిన కామ్రేడ్. ఒక దళిత ఐన రాధను చంపడం పట్ల స్పందించిన వాళ్ళలో ఎంత మంది దళిత నేపథ్యం నుండి వచ్చి ఉన్నత స్థాయి నాయకుడిగా ఎదిగిన కా. యెసోబు ను ఈ రాజ్యం హత్య చేయడం పట్ల ఎంతటి ఆగ్రహం ప్రకటిస్తారో చూద్దాం. అది వారి నిజాయితీకి గీటురాయిగా నిలుస్తుంది.

**నార్ల రవి**

## మరవొద్దు..! వదలొద్దు..!!

నిన్న నీ చేయి పట్టుకొని
నడిపిన మీ నాన్నను
మరవొద్దు...ఎందుకు..?


నీకో బంగారులోకం
చూపించినందుకు...
ప్రశాంతంగా బ్రతకమని నీ
వెంటే నేనున్నానని...నీకేం కాదని
బ్రతుకు బరోసా నిచ్చినందుకు...

నేడు నీ చేయి పట్టుకొని
నడుస్తున్న నీ బిడ్డ చేతిని
వదలొద్దు...ఎందుకు...?

ఎప్పుడైనా ఏక్కడైనా...
విధి వశాత్తూ విడిపోయినా
చేజారి పడిపోయినా కడలిలోని
కెరటంలా తిరిగి పైకి లేపడానికి...

నిన్న నీ భుజం తట్టి
భయపడకన్న మీ నాన్న
మాట మరవొద్దు...ఎందుకు..?

ముందు జీవితంలో
ముళ్ళుంటాయి...రాళ్ళుంటాయి
ఎత్తూపల్లాలుంటాయి...
కష్టాలుంటాయి...కన్నీళ్లుంటాయి
ఎన్నో అవరోధాలుంటాయి
స్పీడ్ బ్రేకర్లుంటాయి...అవి దాటితే...
బ్రతుకు పూలతోటని...వెన్నెల బాటని...
నేడు నీ బిడ్డ భుజం తట్టి చెప్పు
భయపడొద్దని.. ఎందుకు..?
ముందు జీవితమంతా
అయోమయమని...అంధకారమని
సాహసమే ఊపిరిగా సాగిపొమ్మని...
ఆపై తన జీవితం
వెలుగుమయమని...వెన్నెలమయమని...
సుందరమని సుమధురమని శుభకరమని



**కవి రత్న, సహస్ర కవి భూషణ్**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**



## తెలంగాణ గురుకుల కళాశాలల ఉత్తమ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఇశ్రత్

**శామీర్ పేట్ (జనంసాక్షి):**
సెప్టెంబర్ 5 తారీఖున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లలో బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును 2024 సంవత్సరానికి గాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురు కుల మహిళా డిగ్రీ కళాశాల (జగద్గిరిగుట్ట) శామీర్ పేట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్‌కి లభించిన సందర్భంగా బుధవారం రోజు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రిన్సి పాల్ డాక్టర్ ఇష్రత్‌ని ఘనంగా సన్మానించారు. సమావేశంలో అధ్యాపకులు ఇశ్రాత్‌కి విద్యార్థుల పట్ల, కళాశాల పట్ల గల అంకిత భావాన్ని, వారు చేసిన కృషి తెలియ జేశారు. విద్యార్థులు పిన్సిపల్ గొప్పతనాన్ని తెలుపుతూ పాటలు, ఉపన్యాసాలు, నృత్యాలతో అలరించారు. ఈ అవార్డు రావడం అందరికీ గర్వ కారణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. చేతన, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరిట డ్రామా చేస్తున్న సీఎం

- యూట్యూబ్‌లు చూస్తే రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు
- ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**మెదక్ బ్యూరో నర్సాపూర్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):**
యూట్యూబ్‌లను చూస్తే రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుంది. హైదరాబాద్ బ్రాండు ఇమేజ్ ను రేవంత్ రెడ్డి కతం చేశాడు..రియల్ ఎస్టేట్ పడిపోయింది. రాష్ట్రంలో హైడ్రా పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రామా చేస్తున్నాడని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు 100 శాతం రుణమాఫీ అయ్యేదాకా, పంట బీమా, భరోసా కల్పించకపోతే రానున్న కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ధర్నాలు చేపడుతుంది. రాష్ట్రంలో ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. 31 వేలకోట్ల రుణమాఫీని పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ



డిమాండ్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో దొడ్డు వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నలకే బోనస్ అని చెప్పి రైతులను మోసం చేస్తున్నావని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీపై ఇచ్చిన 800 కోట్ల రూపాయలు రాష్ట్రం దారి మళ్లించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుక్కల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత ఏర్పడి డాక్టర్లు మందుల కోసం బయటకు చీటీలు రాస్తున్నారు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు 4000 పెన్షన్ ఇవ్వడం లేదని, రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని విమర్శించారు. సీఎం మాటలకు సొంత పార్టీ నాయకులే ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన పెట్టడం వల్ల రైతులు మరణిస్తున్నారని గుర్తు చేశారు. పది నెలల కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికై పది పైసలు కూడా రాలేదని ,విద్యార్థులకు ఒక జత బట్టలు కూడా ఇవ్వలేదన్నారు. ఫార్మసీ, మెట్రో రైలు విషయంలో రూటు మార్చావన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీం, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్ర గౌడ్, సత్యం గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ వైఖరిపై ఫార్మా రైతుల కన్నెర్ర

### ఫార్మా వ్యతిరేక ఉద్యమ స్తూపం వద్ద నల్ల బ్యాడ్జీలతో ఫార్మ రైతుల నిరసన

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11(జనం సాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాసిటీ నిర్మాణం విషయంలో రైతులకు ఇచ్చిన మాటను తప్పి రోజుకో మాట మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఫార్మా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఫార్మాసిటీకి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన స్థూపం వద్ద మేడిపల్లి నానక్ నగర్ తాడిపర్తి కురిమిద్ద గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున హాజరై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫార్మా ఉద్యమ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఫార్మాసిటీ రద్దు చేస్తామని హామీ



ఇవ్వడంతో ఈ ప్రాంత రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని రైతులు గుర్తు చేశారు. ఫార్మాసిటీ గ్రామాల్లో అప్పటి కాంగ్రెస్ నాయకులు, ఇప్పటి మంత్రులు బట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కోదండ రెడ్డి ఈ గ్రామాలలో పర్యటించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని మరిచి ఫార్మాసిటిని రద్దు చేయకుండా రోజుకో రకంగా ప్రకటనలు రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ భూముల వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీకి భూములయ్యాని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్దె ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా ఉద్యమ కమిటీ ప్రధాన కార్యదర్శి కానమోని గణేష్, సామ నిరంజన్, పంగా అనసూయమ్మ, కుందారపు నారాయణ, ముత్యాల మైపాల్ రెడ్డి, బొడ్డు సందీప్ రెడ్డి, కునురెడ్డి అచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి, నరసింహ, కుమార్, భగవంతు రెడ్డి, జోగు సత్తయ్య, అంజిరెడ్డి, దేవోజి, బర్ల మల్లేష్, సోమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరికెపూడి ఏ పార్టీ..?

- ఓసారి కాంగ్రెస్ మరో సారి బిఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని రాజకీయాలు
- అభివృద్ధి పేరుతో ఊసరవెల్లిలా పార్టీలు మారుస్తున్న గాంధీ
- అరికెపూడిపై ధ్వజమెత్తిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

**కూకట్ పల్లి సెప్టెంబర్ 11(జనంసాక్షి):**
శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఊసరవెల్లిలా ఎప్పటికప్పుడు అభివృద్ధి పేరుతో పార్టీలను మారుస్తూ నమ్ముకున్న నాయకులను,కార్యకర్తలను మోసం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆరోపించారు. వివేకానంద నగర్ డివిజన్లో



బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గాంధీపై నిప్పులు చెరిగారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజల అండదండలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అరికెపూడి గాంధీ పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన కొంతకాలంలోనే ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిఆర్ఎస్ లో చేరి రెండు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసే కోట్లాది రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం మర్చిపోయారని గుర్తు చేశారు. నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను ప్రజలను మోసం చేయడంలో గాంధీ పేరు పెట్టుకున్న అరికెపూడి ముందు వరుసలో ఉన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీ తాను పార్టీ కండువా కప్పుకోలేదు అనడం హాస్యాస్పదంగా ఉందని రంగారావు దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ద్వారా తాను దేవాలయం కండువా కప్పుకోవడం జరిగిందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రేవంత్ రెడ్డి ఇల్లు దేవాలయమా కండువా కప్పడానికి ఆయన పూజారా అంటూ వ్యంగంగా మాట్లాడారు. తాను ఏ పార్టీలో లేనని ప్రతిపక్ష హోదాలో ఉన్నానని ఓ పక్క చెబుతూనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు పొందుతూ ఆ పార్టీలో తానులేనని కండువా కప్పుకోలేదని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం వెనుక అంతర్యం ఏమిటని రంగారావు ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు హైకోర్టులో వేసిన పిల్‌కు భయపడి కానీ ప్రతిపక్షంలో ఉన్నానని ఓ మీడియా సమావేశంలో చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు.



## పెద్ద గోల్కొండ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయెద్దు

**శంషాబాద్, సెప్టెంబరు 11 (జనంసాక్షి)**
పెద్ద గోల్కొండ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయవద్దు, గ్రామ పంచాయతీగా ఉండని వ్వండి అంటూ శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామస్తులు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. తమ గ్రామంలో వ్యవసాయంతో పాటు వ్యవసాయ ఆధారిత కూలి రైతులు ఉన్నారు. గ్రామం అన్ని విధాలుగా వెనుకబడి పూర్తిగా గ్రామీణ వాతావర ణంలో ఉంది. పెద్ద గోల్కొండ గ్రామం అభివృద్ధికి నోచుకోకుండా ఔటర్ రింగ్ రోడ్డుకు ఒక కిలోమీటర్ దూరం వెలుపల, శంషాబాద్ మున్సిపాలిటీకి పది కిలోమీటర్ల దూరంలో ఉంది. తమ గ్రామాన్ని శంషాబాద్ మున్సిపాలిటీలో విలీనాన్ని ఆపిండి, పెద్ద గోల్కొండ గ్రామాన్ని పంచాయతీగా కొనసాగనివ్వండి అంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ యాదగిరి, మల్లేష్ యాదవ్, పాండురంగా రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్తుకై ఇష్టంగా కష్టపడి చదువాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
విద్యార్థులు మీ భవిష్యత్తు కోసం ఇష్టంగా కష్టపడి చదువాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ బాలుర



జూనియర్ కళాశాల బాలికల జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో అందిస్తున్న ఎప్సెట్ మరియు నీట్ శిక్షణా తరగతులు జరుగుతున్న తీరును బుధవారం ఆయన పరిశీలించారు. ఎప్సెట్ మరియు నీట్ శిక్షణ పొందుతున్న విద్యార్థులను శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. లెక్చరర్లు చెప్పింది విని శిక్షణ పొందుతున్న వారు ఎంచుకున్న మెడికల్ లేదా ఇంజనీరింగ్‌లో మంచి ర్యాంకు సాధించి మహబూబ్ నగర్‌కు మంచి పేరు తేవాలన్నారు. ప్రతి రోజూ తప్పకుండా విద్యార్థులందరూ తరగతులకు హాజరు కావాలని, మీకు ఏ ఇబ్బంది ఉన్న వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఇక్కడ లెక్చరర్లు మీకోసం ఎంతో శ్రద్ధ తీసుకుని, కష్టపడి బోధిస్తున్నారని, వారి కష్టం, మీ శ్రమ కలిసి మంచి ఫలితాలు రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లెక్చరార్లు నిర్వహించే ప్రతి పరిక్షలకు విధిగా విద్యార్థులు హాజరై పరీక్షలు రాయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌లు భగవంతాచారి, కౌసర్ జాహన్, లెక్చరర్లు శశికళ, రవి, కవిత, సాదిక్, కాంగ్రెస్ నాయకులు నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్- సిటీ ప్రతిపాదనలను పరిశీలించిన జీహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి

**హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):**
ఎల్బీ నగర్ జోన్‌లో హెచ్-సిటీ క్రింద చేపట్టనున్న పనుల ప్రతిపాదనలను జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట బుధవారం ప్రాజెక్ట్ సిఈ, ఎస్ఈ, ఇతర ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. అల్కాపురి జంక్షన్, ఫ్లైఓవర్ ,టికెఆర్ జంక్షన్ నుండి గాయత్రి నగర్, మంద మల్లమ్మ జంక్షన్ వరకు చేపట్టనున్న ఫ్లైఓవర్ ప్రతిపాదనలను పరిశీలించారు.ప్రాజెక్టుల ఆవశ్యకతను ప్రాజెక్ట్ సిఈ దేవానంద్ కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఫ్లైఓవర్ అలైన్మెంట్ కు సంబంధించి హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ ఎం ఆర్) అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తదనంతరం ఎల్‌బి నగర్ జంక్షన్‌ను పరిశీలించి, ఫ్రీ లెఫ్ట్ కు అవసరమైన భూసేకరణ కొరకు నిర్వహించడానికి టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్ అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీర్‌లను ఆదేశించారు. బైరామల్‌గూడ ఆర్ హెచ్ ఎస్ లూప్‌ను పరిశీలించి, సెపరేట్ గ్రేడ్ రోడ్ వర్క్ నుండి బైరామల్ గూడ ఆర్ హెచ్ ఎస్ లూప్ పూర్తి కావడానికి ఆస్తుల సేకరణ



వేగవంతంగా పూర్తి చేయుటకు టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయం తో తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ప్రాజెక్ట్ సిఈ దేవానంద్, ఎస్ ఈఈఈ రోహిణి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టాయిలెట్ లేక విద్యార్థుల అవస్థలు..?

### పైకప్పు పెచ్చులు ఊడిపోతున్న పట్టించుకోని అధికారులు

### పాఠశాలను సందర్శించిన ధర్మసమాజ్ పార్టీ నాయకులు

**మానవపాడు, సెప్టెంబర్ 11(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో, టాయిలెట్స్ అసంపూర్తిగా ఉండిపోయాయని పిల్లల టాయిలెట్స్ తొందరగా నిర్మాణం చేయాలి అని ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బుధవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పాఠశాలలో టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. ఎన్నో సార్లు స్కూల్ బాల్కనీపై కప్పు పెచ్చులు ఉడిపోతున్నయని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. టాయిలెట్లు వెంటనే ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూడాలని డిమాండ్ చేశారు. కాబట్టి సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు తిమ్మన్న, ప్రదీప్, నరేష్, చిన్న, తది తరులు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణనను వెంటనే చేపట్టాలి

- రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను స్వాగతిస్తున్నాం
- తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11( జనంసాక్షి)**
రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర డిమాండ్ చేశారు. కుల గణనను మూడు నెలల్లో నిర్వహించి నివేదిక సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశాలు జారీ చేయడాన్ని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, తెలంగాణ సగర సంగం రాష్ట్ర కమిటీగా స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతుల శ్రీనివాస్ గౌడ్ కృషి అభినందనీయమని శేఖర్ సగర అన్నారు. ఆర్థికంగా రాజకీయంగా వెనుకబాటుకు లోనవుతున్న అనేక కులాల ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మాట మారుస్తూ కాలయాపన చేస్తూ బీసీల ను ఓట్ల కోసమే వాడుకుంటూ వదిలేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇక బీసీలు రాజ్యాధికారం



వైపు పయనించే రోజులు ఆసన్నమవుతున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం 42% బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత ని స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని శేఖర్ సగర డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం మొండి వైఖరిని వేడి హైకోర్టు ఇచ్చిన ఆదేశానుసారం రాష్ట్రంలో వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికైనా విధానాలను మార్చుకొని దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టి దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగించడానికి బీసీలంతా ఏకమవడం ఖాయమని అన్నారు.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### చెరువులు, కుంటలను పరిశీలించిన ఎస్పీ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 11(జనంసాక్షి)**
వినాయక నిమజ్జనాల సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ చెరువులు, కుంటలను పరిశీలించారు. జిల్లాలోని పటాన్‌చెరు, అమీన్ పూర్,బొల్లారం పోలీసు స్టేషన్‌ల పరిధిలో గల చెరువులు, కుంటలలో వినాయక నిమజ్జనాలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, నీళ్లలోకి ఎవ్వరూ దిగకుండా బారికెట్స్ ఏర్పాటు చేయాలని, చెరువుల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసే విధంగా సంభందిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. నిమజ్జనానికి వచ్చి, పోయే వాహనాలకు ఇబ్బంది లేకుండా వెళ్ళడానికి అప్ అండ్ డౌన్ రోడ్లు వేరు వేరుగా ఉండాలన్నారు. ప్రతి చెరువు వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎలాంటి భద్రత పరమైన సమస్యలు తలెత్తకుండా మొబైల్ పెట్రోలింగ్ చేస్తూ ట్రాఫిక్ ను కంట్రోల్ చేయాలన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు, పటాన్ చెరు డియస్పి రవీందర్ రెడ్డి,



పటాన్‌చెరు ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, అమీన్ పూర్ ఇన్ స్పెక్టర్ సదా నాగరాజు తదితరులు ఉన్నారు.

# చిరకాల స్వప్నం నెరవేరిన వేళ..!

- మెదక్ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తూ అనుమతులు రావడం శుభ పరిణామం
- కృషిచేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు
- శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు
- పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 11( జనం సాక్షి):** మెదక్ మెడికల్ కళా శాల మంజూరి సందర్భంగా పీళ్ళికొటాలలో ఉన్న తాత్కాలిక మెడికల్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు బుధవారం పరిశీలించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం పక్కన నిర్మించనున్న శాశ్వత మెడికల్ కాలేజీ భవన నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ రాహుల్ తో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ బ్లాక్, సి బ్లాక్ భావనాలను, సమకూర్చిన, ఫర్నిచర్, పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మేము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే మెడికల్ కాలేజీ మంజూరు అయిందన్నారు. జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేరిన వేళ వైద్య విద్యకు న్యాయం చేసిన వేళ జిల్లాలో యువత ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లుగా తయారయ్యే వేల ఎన్నో అవాంతరాల తర్వాత ఎట్టకేలకు మెదక్ మెడికల్ కాలేజ్ మంజూరి చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా కు జిల్లా కలెక్టర్ కు, అధికారులకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ కళాశాల,మెడికల్ కళాశాల ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే సూచించారు. జిల్లా అభివృద్ధికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం పీళ్ళికొటాలలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మెడికల్ కళాశాల భూమిని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ పరిశీలించి భవన నిర్మాణాలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా పునర్విభజనలో భాగంగా మెదక్ ప్రత్యేక జిల్లా అయినా కూడా అంత అభివృద్ధి చెందలేదని జిల్లా అభివృద్ధిలో విద్యా ,వైద్యం సౌకర్యాలు మెరుగు ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు వైద్య కళాశాల మంజూరు కావడం దీని వెనక విశేష కృషి చేసిన జిల్లా మంత్రివర్యులు, శాసనసభ్యులు, హెల్త్ సెక్రెటరీ, ధన్యవాదాలు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యాధికారులు ఉండడం స్థానికంగా ఉండి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మెడికల్ యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. అంతకుముందు మెదక్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు రాందాస్ చౌరస్తాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివ దయాల్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వార్డ్ కౌన్సిలర్లు, వివిధ ప్రభుత్వ అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నపుడు పిరాయింపులు గుర్తుకు రాలేదా?



### కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి

**సిద్ధిపేట టౌన్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి)** పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని ఫిరాయింపుల గురించి ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నరసింహారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ కిసాన్ జిల్లా కార్యదర్శులుగా భూపతిరెడ్డి, కరుణాకర్‌లను నియమిస్తూ కిసాన్ సెల్ నాయకులు నియామక పత్రాలు అందజేశారు. తరువాత నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండు లక్షల రుణమాఫీ దశలవారీగా కొనసాగుతుందని రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులు, రేషన్ కార్డు లేని రైతులకు కూడా త్వరలోనే రుణమాఫీ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నియమించబోయే మార్కెట్ కమిటీలలో కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రిని కోరమని పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు మైపాల్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశం, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి హరీ పలువురు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడల్లోనూ రాణించాలి



### ట్రైనీ కలెక్టర్ గరీమ నురుల్లా

**మఖ్తల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి)** పూర్తిగా గ్రామీణ ప్రాంతానికి చెందిన కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన బాలికలు జాతీయ స్థాయి రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం అని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జాతీయ స్థాయి క్రీడల్లోనూ విశేషంగా రాణించి కర్ని గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని నారాయణపేట ట్రైనీ కలెక్టర్ గరీమ నురుల్లా ఆకాంక్షించారు. మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు మల్లీశ్వరి, జైత్ర, హారికలు ఇటీవల జరిగిన రోడ్డు స్పీడ్ సైక్లింగ్ సౌత్ జోన్ పోటీల్లో అసమాన క్రీడా ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలకు వచ్చిన ట్రైనీ కలెక్టర్ గరిమా నురుల్లా ముగ్గురు బాలికలను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. మక్తల్ ప్రాంతం నుంచి క్రీడల్లో బాలబాలికలు విశేషంగా రాణిస్తున్నట్లు ఇక్కడి వాతావరణాన్ని చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. బాల్యం నుంచే చదువుతో పాటు క్రీడల్లోనూ విశేషంగా రాణించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. నిరంతర సాధనకు పట్టు వదలని సంకల్పం తోడైతే జాతీయ స్థాయి క్రీడాకారులుగా గుర్తింపు రావడం అసాధ్యం కాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, విశ్రాంత పిఈటి బి.గోపాలం, పిడి బి. రూప, ఉపాధ్యాయులు ఎల్లప్ప, నరేష్, మీరా, తిరుమల, మాజీ ఎంపిటిసి చిన్న రంగప్ప మాజీ ఉప సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల సేవలు మరువలేనివి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** అటవీ సంపద పరిరక్షణ కోసం పని చేస్తూ అమరులైన అటవీ అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల స్థూపం వద్ద స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పుష్పగుచ్చాలనుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అటవీ సంరక్షణలో ప్రాణాలర్పించిన అటవీ అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివని అన్నారు. అటవీ సంరక్షణలో ప్రాణాలు కోల్పోయిన వారి సేవలకు గుర్తుగానే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 23 మంది అటవీ అధికారులు, సిబ్బంది అమరులైనారని, అటవీ సంపద అయిన కలప, అక్రమ రవాణా జరగకుండా నిరోధించే క్రమంలో వారు ప్రాణాలు అర్పించారని, ప్రతి ఒక్కరూ చెట్లను రక్షించుకోవాలని, మన జిల్లాలో అటవీ శాతం తక్కువ ఉందని,చెట్లను విరివిగా నాటాలని అన్నారు. ఈ సందర్భంగా అటవీ సంరక్షణలో ప్రాణాలు కోల్పోయిన జిల్లాకు చెందిన అటవీశాఖ అధికారులు, సిబ్బందిని స్మృతిస్తూ అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అడవులను అటవీ సంపదను సంరక్షించే క్రమంలో ప్రాణాలర్పించిన అటవీ అమరవీరుల స్మరిస్తూ, అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని, అడవులను నమ్ముకొని బతుకుతున్న చెంచులు, లంబాడ ఇతరుల జీవనోపాధికి ఎటువంటి భంగం కలగాకుండా అడవులను సంరక్షించుకోవాలని అన్నారు. ముందు తరాల వారికి అడవులను కాపాడుకునేందుకు ప్రత్యేకించి విద్యార్థిని విద్యార్థులకు, యువతకు అర్థమయ్యేలా అటవీ శాఖ తరపున ప్రచారం నిర్వహించాలని చెప్పారు. రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఆక్రమించి



నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరుగుతుందని, అలాగే అటవీ సంపద కాపాడుకునే విషయంలో ఎవరైన అడ్డు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం అటవీశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ , ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలోఅభివృద్ధి చేస్తా..!

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
- 36 కోట్ల రూపాయలతో పెద్దమందడి రోడ్డుకు త్వరలోనే పనుల ప్రారంభం

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్11(జనంసాక్షి)** పదేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కంటే కేవలం రెండేళ్లలో అంతకంటే మంచి అభివృద్ధి చేసి చూపిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. బుధవారం పెద్దమందడి మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై 22 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని పాఠశాల విద్యార్థులకు డ్రస్సులు తయారు చేయడం ఆర్టీసీ బస్సుల కొనుగోలులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించారని ఎంఎల్ఏ పేర్కొన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను గుర్తించి వారికి 16500 రూపాయలను



అందజేస్తుందనీ ఇండ్లు దెబ్బతిన్న బాధితులు వారి వివరాలను తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు. రుణమాఫీ అందని రైతులు ఆందోళన చెందకూడదని ప్రతి ఒక్కరికి అరుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో సద్గుణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ పట్టణం మెట్టుగడ్డ ప్రాంతంలో ఇందిరా



మహిళా శక్తి షాప్ (వెంకటేశ్వర బోటిక్)ను ఆయన ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనందం, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కౌన్సిలర్ నీరజారెడ్డి, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మోతిలాల్, ఉమర్, ఖాజా పాషా, నాయకులు, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పనులను పరిశీలించిన ఎస్పీ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ నారాయణపేట నూతన రూరల్ పోలీస్



స్టేషన్ భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్న, ఎస్ హెచ్ ఓ గది, ఫిర్యాదుదారుల గది, పోలీస్ సిబంది విశ్రాంతి గదిని పరిశీలించి, పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు, ఫినిషింగ్ వర్కు వేగవంతంగా, త్వరగా పూర్తిచేయాలని, పోలీస్ స్టేషన్లో ఉపయోగించే ఫర్నిచర్ ఇతర స్టేషనరీ ని నాణ్యమైనవి ఉపయోగించాలని అధికారులకు సూచించారు. రూరల్ పోలీస్ స్టేషన్ ప్రజలకు త్వరలో సమర్థవంతంగా సేవలు అందించడానికి నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై రాముడు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్అండ్ఆర్ కాలనీలో మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటాం


### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**బిజినపల్లి సెప్టెంబర్ 11 జనం సాక్షి)** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పరిధిలోని వెంకటాద్రి రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు వట్టెం గ్రామం వద్ద నిర్మించిన ఆర్అండ్ఆర్ కాలనీని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు మట్టి గుట్ట కూలడాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఆర్ అండ్ ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు ఇటీవల భారీ వర్షాల వల్ల గుట్ట నుండి జారిపడుతున్నమట్టి దిబ్బెల వల్ల ప్రాణహాని ఆస్తి నష్టం సంభవిస్తుందని, ఇతర పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు పరిష్కరించేందుకు అధికారులతో సమావేశం నిర్వహించి ఆర్ అండ్ ఆర్ కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నిర్మాణాలు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దేవాలయం, ఫంక్షన్ హాల్ తదితర నిర్మాణాలను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుట్ట నుండి మట్టి దిబ్బెలు పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# పాడి రైతులకు కరువైన ప్రోత్సాహం

- పాల బిల్లుల కోసం ఎదురు చూపులు
- పాలకు అందని రూ.4 ఇన్సెంటివ్

**వనపర్తి,సెప్టెంబర్11(జనంసాక్షి):** ప్రభుత్వ రంగ సంస్థయైన పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంఘానికి పోసిన పాల బిల్లులు అందక పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యం వారి పాలిట శాపంగా మారింది. అందుకే పాడి రైతులు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడితో ఉత్పత్తి చేసిన పాలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతుంటే, మరోవైపు పాల బిల్లులు సైతం సకాలంలో అందక తిప్పలు తప్పడం లేదు. పాల ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడి బ్యాంకుల్లో, మహిళా సంఘాల్లో, వ్యాపారుల వద్ద అప్పులు చేసి పశువులను కొనుగోలు చేసి విజయ డెయిరీకి పాలు పోస్తున్నారు. అయినా బిల్లులు రాక తెచ్చిన అప్పుల కిస్తులు కట్టలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. దీంతో చేసేదేమీ లేక అప్పులు తెచ్చి పెట్టుబడి పెడుతున్నారు. అలాగే రైతులకు లీటరు పాలకు రూ.4 చొప్పున ప్రభుత్వం ఇస్తున్న అదనపు ప్రోత్సాహకమూ అందడం లేదు. బ్యాంకర్ల నుంచి రుణ సౌకర్యం కూడా కరువైందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పాడి రైతులకు ప్రోత్సాహం కరువైంది. ప్రభుత్వం నుంచి ఆదరణ కరువై ఆందోళన చెందుతున్నారు. ఆర్థిక చేయూతను అందించేందుకు గత ప్రభుత్వం ప్రత్యేకంగా రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టినా, వాటికి నిధులు సకాలంలో విడుదల కాక ప్రయోజనం లేకుండా పోయింది. ఫలితంగా వ్యవసాయ అనుబంధమైన పాడి రైతులు నష్టాల పాలవుతున్నారు. మరోవైపు పెరుగుతున్న ధరలతో పశుపోషణ మోయలేని భారంగా మారింది. అలాగే పాలకు కనీస ధరల వ్యవస్థ లేకపోవడం రైతులకు కంటగింపుగా మారింది. ప్రమాద వశాత్తు గేదె మృతి చెందితే బీమా సౌకర్యానికి సైతం నోచుకోవడం లేదు.



పశువులకు దాణా, మింద్రాల్ మిక్చర్, కాల్షియం, మందులు, కూలీలకు వేతనాలు తదితరాలకు డబ్బులు లేక ఆందోళన చెందుతున్నారు.

## నెలన్నర దాటినా బిల్లులు రావడంలే..

వనపర్తి జిల్లాలో 09 పాల శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయి. అందులో ఒక పాల శీతల కేంద్రంతో పాటు ,08 చిన్న తరహా శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయి. రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ద్వారా జిల్లా పరిధిలోని 192 పాల సేకరణ కేంద్రాల ద్వారా రోజుకు 67,198 లీటర్ల పాలను సేకరిస్తున్నారు. రైతులకు వెన్న శాతాన్ని బట్టి ధర నిర్ణయిస్తారు. 15 రోజులకోసారి రైతులకు బిల్లులు రైతుల వారీగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయాల్సి ఉండగా,49 రోజులకు సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు చెల్లించలేదు. కొన్ని చోట్ల పాలు కేంద్రం నిర్వాహకులే చేతి నుంచి రైతులకు డబ్బులు చెల్లిస్తున్నారు. మిగతా చోట్ల రైతులు పాల బిల్లుల కోసం నిరీక్షిస్తున్నారు.

## తప్పని ఎదురుచూపులు

రైతులు పాడి పోషణపై దృష్టి సారించాలనే ఉద్దేశంలో గత ప్రభుత్వం పాల ధరలను పెంచింది. సహకార సంస్థల్లో పాలను విక్రయించి రైతులకు లీటరు పాలకు రూ. 4 చొప్పున నగదు ప్రోత్సాహాన్ని ప్రకటించింది. దీంతో పలువురు రైతులు, నిరుద్యోగ యువత పాడి పరిశ్రమపై దృష్టి సారించి పాడి ఆవులు, గేదెలను పోషిస్తూ ఉపాధి పొందుతున్నారు. అదనంగా చెల్లిస్తామని చెప్పిన ప్రోత్సాహక నగదు 2020 ఏప్రిల్ నుంచి ప్రభుత్వం చెల్లించడం లేదు. పాడి పరిశ్రమతో జీవనోపాది పొందుదామని ఆశించిన వారంతా సకాలంలో ప్రోత్సాహకం అందక నిరాశలో మునిగి పోయారు.

## పెరిగిన దాణా భారం

పశుగ్రాసం, దాణా ధరలు పెరిగిపోవడంతో అప్పు చేసి పాడిని కొనసాగిస్తున్నారు. క్వింటాలు దాణా రూ.3 వేలపైనే ఉంది. ట్రాక్టర్ గడ్డి రూ.15 వేలకు పైగానే ఉంది. అలాగే లారీ గడ్డికి రూ.30 వేలు వెచ్చించాల్సి వస్తోంది. పాల ఉత్పత్తి కంటే పాడి పశువులను బతికించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని పాడి రైతులు వాపోతున్నారు. ఇన్సెంటివ్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## పథకాలపై అవగాహన కరువు

విజయ డెయిరీ సొసైటీల్లో సభ్యులైన పాడి రైతుల కుటుంబాల్లో ఆడ పిల్లల వివాహమైతే పెళ్లి కానుకగా రూ.5 వేలు, రైతు మృతి చెందితే దహన సంస్కారాలకు రూ.5 వేలు అందజేస్తారు. గేదెల పంపిణీ, రాయితీలో దాణా, గడ్డి విత్తనాలు, మినరల్ మిక్చర్, కాల్షియం పంపిణీ చేస్తున్నా.. వీటిపై అవగాహన లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయానికి అనుబంధంగా కొనసాగుతున్న పాడి పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని, రైతు పక్షపాతిగా చెప్పుకొంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ పాల బిల్లులను చెల్లించేలా చూడాలని పాడి రైతులు కోరుతున్నారు.


# ఉద్యమ కవి కాళోజీ

- డాక్టర్. అరుణ పరంధాములు



ప్రపంచంలోని బాధలలో కన్నీళ్ళను చూసి కవిగా కాళోజీ హృదయం స్రవించి ఆ హృదయ ప్రకంపనలకు అక్షర రూపం కలిస్తూ నూతన పోకడలతో కవిత రూపంలో అవనిపై జరిగేటి అవకతవకల చూసి ఎందుకో నా హృదిన ఇన్ని ఆవేదన?.....పరుల కష్టము చూసి కరిగిపోను గుండెనుమాయ మోసం చూసి మండి పోను ఒళ్ళు పతిత మానవుని జూసి చితికి పోవు మనస్సుఎందుకో ఇన్ని ఆవేశం నా హృదిని ఇన్ని ఆవేదనలు?....ఆత్మశ్రయా ధోరణితో వ్యక్తపరిచాడు .ఉత్తమాటలు కట్టిపెట్టి పెత్తనాలకు దేవులాడకచిత్తశుద్ధిగా చేయబూనిన చేతలెల్ల ఘటించినట్లె అంటూ మనసులోని ఆవేదనను వ్యక్తం చేస్తూ ఐక్యతను కోరుకుంటూ తను కవితలు రాయటం జరిగింది.వరంగల్ పట్టణానికి చెందిన ప్రజాకవి కాళోజీ నారాయణ రావు గురించి తెలియని వ్యక్తి తెలుగు నెలలో ఉండకపోవచ్చు. సాహిత్యాభిమానులు, సాహితీవేత్తలకే కాదు, సామాన్య వ్యక్తికి కూడా ఆయన సుపరిచితుడు. తెలంగాణ ఉద్యమం పుట్టకముందు నుంచే ఆయన తెలంగాణ ప్రజల కోసం పోరాడిన వ్యక్తి. తెలంగాణ ప్రజల కష్టనష్టాలపై అనేక పోరాటాలు, ఉద్యమాలు సాగించిన కవి కాళోజీ నారాయణ గారు. ఏనాడూ ఉద్యమ నాయకుడన్న ముద్రను వేసుకోలేదు. ఉద్యమ కార్యకర్తగానే తెలంగాణ చరిత్రలో నిలిచిపోయారు. ఒక సాహితీవేత్తగా కలం ఝుళిపిస్తూనే, ఒక పోరాటవాదిగా కత్తి కూడా అంతే సమర్థవంతంగా ఝుళిపించారు. 1914 సెప్టెంబర్ 9న జన్మించి 2002 నవంబర్ 13న కన్నుమూసిన కాళోజీ అసలు పేరు రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాస్ రాం రాజా కాళోజీ 'నా గొడవ' పేరుతో వెలువరించిన కవితా సంకలనంతెలంగాణ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందనడంలో సందేహం లేదు.ఈ అపూర్వ, అద్వితీయ, అపురూప కవితా సంకలనం తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమానికి ప్రతిధ్వని అని చెప్పవచ్చు. అది రాజకీయ, సామాజిక చైతన్యాల సమాహారమని పలువురు సాహితీవేత్తలు 'నా గొడవ'ను సమీక్షించడం జరిగింది. ప్రజల హక్కుల కోసం జీవితాంతం తపన పడిన ఈ ప్రజాకవి మొదటి నుంచి వరంగల్ పట్టణంలో నిరాడంబరంగా, సామాన్య ప్రజానీకంలో ఒక వ్యక్తిగా జీవించి, తాను ప్రవచించిన ప్రతి సిద్ధాంతాన్ని ఆచరించి చూపారు. ఆయన ఏ ఉద్యమం నడిపినా, ఏ కవిత రాసినా, సాహితీ ప్రసంగం చేసినా తెలంగాణ ప్రజల హక్కులను ప్రతిబింబించడానికే అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన తనను తాను ప్రజావాదిగా అభివర్ణించుకున్నారు. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ.మొదటిసారిగా ఆయన నిజాం దమననీతికి, అరాచకానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలం, గళం ఎత్తారు. స్వాతంత్ర్య పోరాటంలో కూడా పాల్గొన్న కాళోజీ తెలంగాణకు సంబంధించిన ఉద్యమాల్లో విరివిగా పాల్గొనడం జరిగింది. ఆయన 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మవిభూషణ్'నుపొందడం జరిగింది. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి గౌరవించింది. వరంగల్ పట్టణంలో ఉన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టడం జరిగింది. హన్మకొండ పట్టణంలో ఆయన పేరు మీద కళాక్షేత్రాన్ని ఏర్పాటు చేయడం కూడా జరిగింది.కాళోజీ నారాయణ రావును సాటి సాహితీవేత్తలు, ఉద్యమకారులు తెలంగాణ తొలి పొద్దుగా సంభావిస్తుంటారు. ఆయన రాసిన 'నా గొడవ'కు ప్రజాదరణ పెరగడం చూసిన కాళోజీ తెలంగాణకు సంబంధించి తన మనసులో ఉన్న లక్ష్యాన్నిఆయన ప్రజలకు తేటతెల్లం చేశారు. 'అన్యాయాన్ని ఎదిరిస్తే 'నా గొడవ'కు సంతృప్తి. అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి.అన్యాయంపై పోరాడినవాడే నాకు ఆరాధ్యుడు' అని ఆయన చెప్పేవారు. తెలంగాణ ప్రజల తరఫున ఉద్యమం సాగించడమే ఊపిరిగా జీవించిన అసలైన ప్రజాకవి కాళోజీ నారాయణ రావు.దాదాపు తొంభై ఏళ్ళు జీవించిన కాళోజీ ఇరవయ్యో శతాబ్దంలో తెలంగాణ ప్రాంతంలో జరిగిన అన్ని ప్రధాన ప్రజా ఉద్యమాల్లోనూ ముఖ్య పాత్ర పోషించారు. నిజాము పాలన మొదలుకుని 80ల దాకా రకరకాల ప్రజా ఉద్యమాల గురించి, కాలానుగుణమైన మార్పుల గురించి, నిజాం-బ్రిటీష్ ఇండియా ల మధ్య తేడాల గురించి ? ఇలా అనేక సంగతులు పుస్తకంలో ఉన్నాయి. ఆయన వ్యక్తిగతం గురించి, అన్న రామేశ్వరరావు గురించి ప్రస్తావన చాలా తక్కువ మొదట్లో చిన్నతనం గురించి తప్పిస్తే.... కుటుంబ ప్రస్తావన దాదాపు అసల్లేదనే చెప్పాలి.నన్ను అమితంగా ఆకట్టుకున్న విషయం ? ఆయన రాత అలా మాట్లాడుతున్నట్లే ఉండటం. ఆయనెంత ఎమోషనల్ మనిషో, ఎంత తొందరగా ఉద్వేగాలకి లోనౌతారో ఆయనే రాసుకున్నాడు గాని, పుస్తకంలో వివిధ సంఘటనల వద్ద కూడా ? అది రాసిన విధానంలో కనిపిస్తూ ఉంటుంది. ఇక్కడ ఆయనకి ఆవేశమో, ఆవేదనో ఏదో కలుగుతుందని సన్నివేశాన్ని బట్టి మనం ముందే చెప్పేయొచ్చు అనమాట కాళోజీ నగర బహిష్కారానికి కూడా గురయ్యారంటే అసలు అలాంటి శిక్షలు జానపద కథల్లోనే అనుకున్నా నేను పరమ ఆవేశపరుడు అనిపిస్తుంది. కానీ, మళ్ళీ నాకు "చిన్న విషయం"గా తోచిన అంశాలకి కళ్ళనీళ్ళు పెట్టుకున్నానని కూడా రాశారు. మొత్తానికి భలే మనిషి. అడ్వెంచరస్ కూడా. నిజాం కాలంలో వీళ్ళు చేసిన పనుల గురించి, జైలు వాసాలలో జీవితం గురించి చెబుతూంటే పరమ ఉత్కంఠతో చదివాను.అక్కడక్కడా రాసిన ఆయన కవితలు నాకు చాలా నచ్చాయి. నాకు సాధారణంగా ఎక్కడో ఒక శ్రీశ్రీ, ఒక అజంతా, ఒక ఇస్మాయిల్ ? ఇలా కొందరు ప్రముఖులు రాసిన నాలుగైదు కవితలు తప్పిస్తే కవిత్వమంటే భయం. అర్థం కూడా కాదు. దూరంగా జరుగుతాను. కానీ, ఈయన రాసినవి నాకు ఎందుకో చాలా నచ్చాయి. ఎక్కువ భావుకత, మార్మికత అనుకునే తరహా లేకుండా సూటిగా, తేలికైన భాషలో ఉండటం వల్ల కాబోలు. పైగా కొన్ని కవితలు ( "నా ఇజం" వంటివి) కాలాతీతంగా, ఇప్పటికీ సరిగ్గా సరిపోయేలా ఉండటం ఓ కారణం కావొచ్చు.చాలామంది ప్రముఖుల గురించి ఆసక్తికరమైన స్కెచెస్ ఉన్నాయి ? విశ్వనాథ, పీవి నరసింహారావు, రాయప్రోలు సుబ్బారావు, సర్దార్ జమలాపురం కేశవరావు ? ఇలా అసార్టెడ్ వ్యక్తుల గురించి. విశ్వనాథ వారి గురించి నాలుగైదు చోట్ల ప్రస్తావన ఉంది. వీళ్ళిద్దరికీ స్నేహం ఉందన్న విషయం నాకసలు ఊహకైనా రాలేదు. పుస్తకం చదివే ముందు నా ఊహ వీళ్ళిద్దరూ భిన్న ధృవాలని. కానీ, ఇందులో ఆయన గురించి రాసిన విషయాలు పుస్తకాలు చదివి ఆయన గురించి అనుకున్నదానికి కొంచెం భిన్నంగానే ఉన్నాయి. అలాగే, భక్తుడు భజనచేసినట్లు కాక, ఒక సమకాలీకుడు, స్నేహితుడు, సాహిత్యకారుడు భక్తిభావంతో-గురుభావంతో కాకుండా, మామూలుగా ఇంకో తెలిసిన రచయిత గురించి రాసినట్లు ఉన్నాయి విశ్వనాథ మీద గుత్తాధిపత్యం తీసుకున్న దురభిమానులు ఇప్పుడు నన్ను ఏకేస్తారు కాబోలు. పీవీ గురించి ఈయన చాలా అభిమానంతో, చనువుతో రాసుకున్నారు. జమలాపురం కేశవరావు గురించి మాకు తెలుగు పాఠ్యపుస్తకంలో ఉండేది స్కూల్లో. పేరు తప్ప ఆట్టే గుర్తులేదు కానీ, కాళోజి రాసింది చదివాక ఆయన గురించి తెలుసుకోవాలన్న కుతూహలం కలిగింది.పుస్తకం రచనా కాలం నాకు తెలియదు కానీ నన్ను బాగా ఇబ్బంది పెట్టిన విషయం మట్టుకు ఒక కాలం నుండి ఇంకో కాలంలోకి జంప్ అవుతూ ఆయన కథ చెబుతూ పోవడం. రికార్డు చేసిన దాన్ని ఫెయిర్ చేసినట్లే అనిపించింది నాకు ? మొదట్లో వాళ్ళు రాసినట్లు. దీని వల్ల ఆయా సంఘటనలతో, కాళోజీ తో పరిచయం లేని వాళ్ళకి కొంచెం ఇబ్బందే కావొచ్చు. ఏ బయోగ్రఫీనో చదవనిదే పూర్తి పిక్చర్ రాదు. పేర్వారం జగన్నాథం గారు రాసిన జీవిత చరిత్ర ఒకటి కనబడ్డది తెలుగుథీసిస్ వెబ్సైటులో. త్వరలో వీలు చూసుకుని చదవాలి. గురించి ఆయన రాసిన విషయం ఆలోచింపదగ్గది."బ్రిటీష్ ఇండియా సంగతి తెల్వదుగాని నైజాంలో చదువుకున్న ప్రతివాని ఇంట (హైద్రాబాదు, వరంగల్ లలో) భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురుల ఫొటో వుండేటిది. బజార్లొ అమ్మెటోళ్ళు, వకీళ్ళ ఇళ్ళలో గాంధీ, మోతీలాల్, చిత్తరంజన్ దాసు, తిలక్, లాలా లజపతిరాయ్, సేన్ గుప్త ఫొటోలు కూడా వుండేటివి. ఇవేవీ నైజాం కాలంలో అభ్యంతరాలు కాదు. మరి ఇప్పుడు '80-'85 లలో మావో సాహిత్యం, విప్లవ సాహిత్యం దొరికినయని దాడులు చేస్తరు, రాడికల్ సభలో ఆక్షేపినీచారు.నిర్మొహమాటంగా, నిర్భయంగా ప్రజల హృదయాలలో స్థానం సుస్థిరం చేసుకున్నాడు

# కవి ధీరుడు కాళోజీ..



సమాజ గొడవే నా గొడవంటు సమాజ చైతన్య మే నా ఆశయం అంటు స్వేచ్ఛే నా ఊపిరి సమానత్వమే నా సంకల్పమంటు అన్యాయాల్ని ఎదిరించి అక్రమాల్ని నిలదీసిన వాడు కాళోజి గా కదం తొక్కిన వాడు కలం యోధుని గా సాగినవాడు అచ్చ మైన భాష నా తెలుగు భాషంటు స్వచ్ఛ మైన యాస నా తెలంగాణ యాసంటు నా వేషం ఆవేశం నా భావం సమతా వాదం అంటు నా స్వరం ధిక్కారం నా కలం కలవరం అంటు పీడిత తాడిత ప్రజలకై పోరాడిన ప్రజాకవి చండ ప్రచండుడై రగిలినరవి వ్యక్తిత్వం నీతి నిజాయితి మనో ధైర్యం నా నైజమంటు ఆరాటం పోరాటం స్వేచ్ఛ తెగింపు ఎదిరింపులే నా పయనం అంటు ఉద్యమం ఉద్రేకం ఉక్రోషం ఉత్ప్రేరణ ఉప్పెనలే నా సంఘర్షనంటు ఒక్క సిరాచుక్క తో లక్ష మెదళ్ళను కదిలించిన కవిజీ కాళోజి అన్నపు రాశులు ఒక చోట ఆకలి మంటలు ఒక చోట అంటు నినదించిన వాడు పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదన్న వాడు అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆరాధ్యుడన్న వాడు అన్యాయం అంతరిస్తేనే నాగొడవకు ముక్తి ప్రాప్తి అన్నోడు కాళోజిగా కాళన్న గా కాల చరిత్రలో లిఖింపబడినోడు జన కవి గా జన హృదయాలలో ఆరాధింపబడే వాడు మన కాళోజి. ఆంగ్లమే గొప్పదని సకిలించే ఆంధ్రులను చావమని ఆదేశించిన దేశ భక్తుడతను మాతృభాషను మట్టి ఘోషను బడుగు జీవుల తండ్లాటను కాలం గుమ్మానికి వేలాడదీసిన కార్యసాధకుడతను బంతిపూల లెక్క అక్షరాలను పేర్చి చైతన్య భావాల బతుకమ్మలాడించి తెలంగాణ సంస్కృతిని చాటిన చరితార్థుడతను చీకటి ప్రభుత్వాల గుండెలను ప్రశ్నల కిరణాల ఖడ్గాలతో చీల్చి అణచివేతను అన్యాయాలను ప్రతిఘటించిన ప్రభాత సూర్యుడతను నేలతల్లి గోడే నా గొడవ అంటూ బడుగు జీవులకు ఆకాశం గొడుగు పట్టిన అక్షర యోధుడతను నిరంకుశ నిజాం పాలనపై నిప్పులు చిమ్మిన చైతన్య శిఖరాగ్ని అతడు బంధువులకు ఎదురు నిలిచి రజాకర్ల గుండెల్లో గుండ్లు పేర్చిన తెలంగాణ కవితల మర ఫిరంగి అతడు అణగారిన జనుల లక్షల మెదళ్లను కదిలించిన తెలంగాణ ప్రజా కవి అతడు మండే అక్షరాల దిక్కార గుండె ఎగిరే మనిషి జెండా తను నింగికెగిసిన వేగుచుక్క అతను కలం సాయంతో నిజాం నిరంకుశత్వాన్ని నిలదీసి నిర్బంధాలను వ్యతిరేకించి పోరాడిన తెలుగు రచయిత కాళోజి నా గొడవతో నినదించి జీవన గీతం రాసి తెలంగాణ ఉద్యమ కవితలు తెలిపి తుది విజయం మనది అని రచించి న గొప్ప తెలంగాణ వాడిగా ఉద్యమమే ఊపిరిగా ఆయన పయనం ఒక దిక్సూచి అందరికీ స్ఫూర్తి ఆయన ఒక మార్గదర్శి ఒక మహాశక్తి



- రాజేశ్వరిరెడ్డి,నిజాంపేట్



## ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి):** విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున జగిత్యాల మండలం తిప్పన్న పేట గ్రామంలో హెల్త్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారని, డెంగ్యూ పరీక్షలు చేస్తున్నారని ఇప్పటి వరకు డెంగ్యూ జ్వరం బారిన ఎవరు పడలేదని, వైరల్ ఫీవర్స్ వస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటి చుట్టు పక్కల పరిసరాలలో నీరు నిల్వ ఉన్న స్థలంలో దోమలు ఉండే అవకాశం ఉందని, వ్యక్తిగత పరిశుభ్రతపై అధికారుల బృందాలు అవగాహన కల్పిస్తున్నాయని ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని విష జ్వరాల బారిన పడకుండా ఉండాలని కోరారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమియుద్దీన్, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముసుగు జైపాల్ రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్ , వైద్యులు, పాల్గొన్నారు.

## వరద నష్టాన్ని కేంద్రానికి వివరిస్తాం

ఎదురుచూస్తున్న బాధితుల్లో భరోసా నింపడమే లక్ష్యంగా ఖమ్మం జిల్లాలోని వరదప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర విపత్తు నిర్వహణ బృందాలు పర్యటించాయి. మొత్తం ఆరుగు సభ్యులు రెండు బృందాలుగా విడిపోయి, ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, ఖమ్మం గ్రామీణం, తిరుమలాయపాలెం మండలాల్లో తొలిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులు, రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ సలహాదారు, కేంద్ర హోంశాఖ జాయింట్ డైరెక్టర్ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్, ఆర్థిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మహేశ్ కుమార్, వ్యవసాయశాఖ నుంచి శాంతినాథ్ శివప్ప ఒక బృందంగా పర్యటించారు. రెండో బృందంలో రోడ్లు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్ కే కుశ్వంగ, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి టి నైల్ ఖాన్సున్, ఎన్ఆర్ఎస్సీ నుంచి శశివర్ధన్ రెడ్డి మరో బృందంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. తొలుత కూసుమంచి మండలం భగత్ వీడుకు చేరుకున్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** కామారెడ్డి గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సింధుశర్మ బుధవారం తెలిపారు. గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో సి.సి కెమెరాల ఏర్పాట్లు.గణేశ్ శోభయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవా లన్నారు. జిల్లా పోలీస్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తమై విధులను నిర్వర్తిస్తుందని. అత్యవసర సమయాలలో పోలీసుల సహాయార్థం 8712686133 నంబర్ను సంప్రదించాలని సూచించారు.వ దంతులను నమ్మవద్దని.గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్పీ కోరారు. కామారెడ్డి పట్టణం లో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాలను అయన రైల్వేస్టేషన్, ధర్మశాల, బాంబే క్లాత్ హౌస్ చౌరస్తా, బడా మసీద్, నిమర్జనం జరిగే ఎల్లారెడ్డి చెరువు ప్రాంతాలను కలెక్టర్ ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ శోభయాత్ర సందర్భంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలు ముందస్తు చెర్యలు తీసుకోవాలన్నారు.ఎస్పీ మాట్లాడుతూ పోలీసు యొక్క సూచనలకు అనుగుణ ముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యు లు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాం తాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్ల ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచామని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖల యొక్క అధికారులు సమన్వయముతో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టంలు, బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు.చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనం శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లాలో ఉన్నటువంటి అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



**శోభాయాత్ర మార్గాలను పరిశీలించిన జిల్లా అధికారులు**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర వెళ్లే మార్గాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ పరిశీలించారు. స్టేషన్ రోడ్డు, గంజి రోడ్, పెద్ద బజార్, నిజాంసాగర్ చౌరస్తా మీదిగా కొత్త బస్టాండ్, ఇందిరాగాంధీ స్టేడియం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ తీగలు శోభయాత్ర కు ఆటంకం కలగకుండా వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని విద్యుత్, మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు వరకు శోభయాత్ర మార్గంను చూశారు. ఎస్పీ సింధు శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, డిఎస్పి నాగేశ్వరరావు, సిఐ వామన్, ఎస్సైలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## లారీ డ్రైవర్లకు అండగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

**రాజ్‌ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం..**

**గోదావరిఖని,జనంసాక్షి :** స్థానిక ప్రధాన చౌరస్తాలో రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వడ్ల టెండర్ లారీ అసోసియేషన్ ఇప్పించిన శుభసందర్భంగా లారీ యజమానుల సంక్షేమ సంఘం సభ్యులు ప్రధాన చౌరస్తాలో బాణాసంచాలు కాల్చి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ వడ్ల టెండర్, ఎన్టీపీసీలో లోడింగ్ కూడా లారీ సంఘానికి ఇప్పించారని పేర్కొన్నారు. అలాగే బొగ్గు లోడింగ్ కూడా ఆర్ఎఫ్‌సీఎల్ లోడింగ్ ఇప్పించిన ఘనత ఎమ్మెల్యేది అన్నారు.ఎల్లవేళలా వెన్నంటి ఉండి లారీ అసోసియేషన్ కుటుంబాలను ఆదుకుంటున్న నాయకుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ కదారి సంతోష్‌రావు, దామోదర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ, బాబురావు, జాయింట్ సెక్రెటరీ, నరసింహారెడ్డి, కోశాధికారి, ఇంచార్జీ బొద్దుల శ్రీనివాస్, వైద్య శ్రీనివాస్, మేడి శ్రీనివాస్, సతీష్, హరీష్, నవీన్, సీతయ్య, పాండురంగారావు, గౌరవ సలహాదారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు,పాల్గొన్నారు.

# రిజర్వేషన్లను తొలగించే కుట్రలో బిజెపి

- దళితులను మోసం చేస్తున్న మందకృష్ణ.
- ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న జాతీయ నాయకుల చిత్రపటలకు పాలాభిషేకం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11(జనంసాక్షి) :** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున సమీక్షించాలని బుధవారం రోజు ఢిల్లీలో జాతీయ నాయకులు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా కరీంనగర్ కోర్టు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మాయావతి, కేంద్రమంత్రి స్వర్గీయ పాశ్వాన్ తనయుడు కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, ఎంపీ ఆజాద్ చంద్రశేఖర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, లకు అలాగే ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ ల చిత్రపటాలకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ నల్లాల కనకరాజు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు మెడి మహేష్ , మొగురం రమేష్ , మెడి అంజయ్య లు మాట్లాడుతూ... రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సరి కాదన్నారు. దేశంలో దళిత కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన వారి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.దేశంలో ఎస్సీలను విభజించడం సరైంది కాదని మాట్లాడుతున్న జాతీయ నాయకులకు కరీంనగర్ జిల్లాకు చెందిన నాయకులు ధన్యవాదాలు తెలిపారు. దళితుల ఐక్యతతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, బహుజనులే ఈ దేశాన్ని ఎలాలని పిలుపునిచ్చే పార్టీలకు మాలల మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీలకు రాజ్యాంగంలో పొందు పరిచిన రిజర్వేషన్ల ను తొలగించే కుట్రలో బిజెపి తో పాటు మందకృష్ణ మాదిగ ఉన్నాడని ఆరోపించారు. తెలంగాణలో కూడా దళితుల జనాభా లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం తేల్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు కాడే శంకర్, సాతల్ల సాగర్, న్యాయవాది చౌడమల్ల వీరస్వామి, దాసరి దశరథం, గంటల రేణుక, శీలం పుష్పలత, జక్కుల లలిత, ఎలుక ఆంజనేయులు, మద్దునాల రవీందర్, మద్దెల రాజేందర్, ఇరుకుల్ల యాదగిరి, అనుమండ్ల రాజమల్లు పాల్గొన్నారు.



# పకడ్బందీగా వినాయక నిమజ్జనం

**రూట్‌లను పరిశీలించిన సీపీ అభిషేక్ మొహంతి**

**కరీంనగర్‌బ్యూరో(జనంసాక్షి):** రానున్న గణేష్ నిమ్మజ్జన కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ లోని నిమజ్జన కేంద్రాలైన చింతకుంట కెనాల్ , కొత్తపల్లి చెరువులను బుధవారం రోజు కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆయా డివిజన్ ల ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. అంతేకాకుండా నిమజ్జనం రోజు గణేష్ విగ్రహాల ఊరేగింపు నిర్వహించే రూట్ లను కూడా స్వయంగా పరిశీలించారు. దీనిలో భాగంగా గీతాభవన్ చౌరస్తా, రాంనగర్, పద్మనగర్ మీదుగా చింతకుంట, తిరిగి కోర్టు, ఎస్ ఆర్ ఆర్ కళాశాల, రేకుర్తి మీదుగా కొత్తపల్లి చెరువు వరకు గల రూట్ లను సందర్శించారు. దీనిలో భాగంగా పలు ప్రాంతాలను గణేష్ మండపాలను సందర్శించారు. హిందూపూర్ కాలనీ వినాయక మండపం, గాంధీ రోడ్, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్ , పాత శివాలయం, నెంబర్ వన్ వినాయక మండపం, కమాన్ చౌరస్తా లతో పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్, టౌన్ ఏసీపీ , రూరల్ ఏసీపీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, ఇతర పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లకు నిమజ్జనం రోజున తీసుకునే చర్యలు, విధుల గురించి పలు సూచనలు చేసారు. ఇతర శాఖల సహకారంతో నిమజ్జన కేంద్రాల వద్ద చేసే ఏర్పాట్లు, బందోబస్తు గూర్చి ఆయా డివిజన్ ల ఏసీపీలతో చర్చించి వారికి పలు సూచనలు చేసారు. నిమజ్జనం రోజు సామాన్య ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలపై ట్రాఫిక్ పోలీసులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటుగా ఏసీపీ లు శ్రీనివాస్ , నరేందర్‌వెంకటరమణ , ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి శ్రీనివాస్ సరిలాల్ , విజయ్ కుమార్ జాన్ రెడ్డి , ప్రదీప్ కుమార్ కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అనుక్షణం అప్రమ్తంగా ఉండండి

సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు వరద ఉధృతిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

## స్వదేశీ చిప్ తయారీ భారత్ కల

అనుకూలమైన వాతావరణం, ఆశావహ మార్కెట్. టెక్నాలజీ రుచి ఏంటో తెలిసిన ఇలాంటి మార్కెట్ మరో చోట దొరకడం కష్టం" అని భారత్‌లో వృద్ధికి అనుకూలంగా ఉన్న వాతావరణం గురించి మోదీ వారికి వెల్లడించారు."ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తట్టుకొని నిలబడగలిగే సరఫరా గొలుసు అత్యంత ముఖ్యం. ఆర్థిక వ్యవస్థల్లో వివిధ రంగాల్లో అలాంటి సరఫరా గొలుసును సృష్టించడానికి భారత్ కృషి చేస్తోంది. కొవిడ్ సమయంలో ఈ విషయంలో మనకు ఎదురుదెబ్బలు తగిలాయి. మీరు భారత్‌లో పెట్టుబడులు పెడితే.. 21వ శతాబ్దంలో చిప్స్ కొరత ఎప్పటికీ రాదు. ఒక డయోడ్ దాని శక్తిని ఒక దిశలోనే తీసుకెళ్తుంది. కానీ భారత చిప్ పరిశ్రమకు ప్రత్యేక డయోడ్లు ఉన్నాయి. వాటికి శక్తి రెండువైపులా వెళ్తుంది. మీరు పెట్టుబడి పెట్టండి. విలువను సృష్టించుకోండి. మీకు ప్రభుత్వం స్థిరమైన విధానాలను అందిస్తుంది. మీ వ్యాపారాన్ని సులభతరం చేస్తుంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
12 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# మానవ జీవితం అత్యంత విలువైనది

- జీవితానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ పనిచేయండి
- మీ అందరి శ్రమను ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుంది
- కార్మికులకు దోమకాటు సైతం లేకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క







**నలగొండ బ్యూరో,సెప్టెంబర్11,(జనంసాక్షి):** మానవ జీవితం అత్యంత విలువైనదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. జీవితానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ పని చేయాలని ఆయన కోరారు. బుధవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఆయిల్ సింక్ర నైజేషన్ ను స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మార్చి 31 నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం డిసెంబర్ చివరి నాటికి 3 యూనిట్ల ద్వారా 2400 మెగా యూనిట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభిస్తామని,వచ్చే సంవత్సరం మార్చి 31 నాటికి అన్ని స్టేజిలలో అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. మార్చి 31కి విద్యుత్ అందించేందుకు సివిల్ పనులతో పాటు,రైల్వే పనులు,బొగ్గు రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు ఆ పనులను సైతం వేగవంతం చేసేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఇదే వేగంతో ప్రాజెక్టు పనులు పూర్తిచేసి యూనిట్ విద్యుత్తును 6.35 రూపాయలకు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పూర్తయితే రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజలు వారి ఎంతో విలువైన భూములను ఇచ్చి త్యాగం చేశారని,అలాంటి భూనిర్వాసితులకు భూసేకరణ నిధులతోపాటు, ప్రాజెక్టులో తప్పనిసరిగా ఉద్యోగాలు కల్పిస్తామని,ఇదే విషయాన్ని అధికారులతో నిర్వహించిన సమీక్షలో సైతం తన దృష్టికి తీసుకువచ్చినట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని,వారికి సహేతుకంగా ఆలోచించి వారి కుటుంబాల్లో నిరుద్యోగులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. 2015, జూన్ 8న శంకుస్థాపన జరిగిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రాజెక్టు పనులు,2017లో ప్రారంభం అయ్యాయని,2020 అక్టోబర్ నాటికి 2 యూనిట్లు,2021 నాటికి మూడు యూనిట్లు పూర్తి చేయాలని గత ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని,కానీ అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయలేకపోవడం వల్ల రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం పెద్ద ఎత్తున పడిందని అన్నారు. దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వ చిత్తశుద్ధిలోపమని, అంతేకాక ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేయడంలో సమీక్షలు,నిర్వహించకపోవడంత్వరితగత్తిన పూర్తి చేయాలన్న ఆశయం లేకపోవడమేనని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం పెరిగిందని,గత ప్రభుత్వం 50 శాతం దేశీయ బొగ్గును,50 శాతం విదేశీ బగ్గును వాడాల్సి ఉండగా,దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వాడటం వల్ల ఎన్జీటీ క్లియరెన్స్ రాలేదని,తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎన్జీటీ క్లియరెన్సను తీసుకోవడంతోపాటు,ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు నిరంతరం అధికారులతో సమీక్షించడం,ప్రతిరోజు ప్రాజెక్టు పనులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని వెల్లడించారు. నూతన ప్రభుత్వ చర్యల వల్లనే సెప్టెంబర్ నాటికి ఆయిల్ సింక్రన్నైసేషన్ స్విచ్ ఆన్ వరకు తీసుకు రాగలిగామని,రాబోయే రోజుల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ వై టి పి ఎస్ తో పాటు,పులిచింతల ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి తక్షణమే వారి కుటుంబాలలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా వై టి పి ఎస్ లో చిన్న చిన్న సబ్ కాంట్రాక్టర్స్ కు పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని,అలాగే ట్రాన్స్ఫార్మర్స్,సబ్ స్టేషన్ లు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నాలుగు సంవత్సరాలు ఆలస్య మైనప్పటికీ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పనులను పూర్తి చేస్తున్నదని,ఇందులో భాగంగానే ఈ డిసెంబర్ నాటికి మూడు యూనిట్లు, మార్చి 2025 నాటికి అన్ని యూనిట్లు పూర్తి చేసి విద్యుత్ ను అందించనున్నట్లు వెల్లడించారు. భూములు ఇచ్చిన వారికి జాబితా రూపొందించి వారికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారని ఆయన తెలిపారు. అంతకుముందు అధికారులతో డిప్యూటీ సి ఎం వైటిపిఎస్ పనుల పురోగతిపై మంత్రులతో కలిసి సమీక్షించారు. సమావేశం ప్రారంభమైన తర్వాత రాష్ట్ర ఎనర్జీ సెక్రటరీ,చైర్మన్ టీజీ జెన్కో ఎండి రోనాల్డ్ రోస్ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ అన్ని యూనిట్ల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి,ఫైనాన్స్ ,ప్లానింగ్ ,ఎనర్జీ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్ వన్, స్టేజి 2 లోని అన్ని యూనిట్లను నిర్దేశించిన సమయం ప్రకారం పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాక థర్మల్ పవర్ ప్లాంట్ పూర్తయ్యేనాటికి ఆర్ అండ్ బి రోడ్డును సైతం పూర్తిచేయాలని,ఈ విషయమై ఆర్ అండ్ బి మంత్రితో సమన్వయం చేసుకొని తక్షణమే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు తగిన విధంగా న్యాయం చేయాలని, వైటీపీఎస్ తో పాటు,పులిచింతల ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అంతేకాక ప్రాజెక్టులో సబ్ కాంట్రాక్ట్ పనులు చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కి అవసరమైన ఆర్ అండ్ బి రోడ్ల పూర్తి వెంటనే చర్యలు తీసుకుంటామని,గురువారమే ఎస్ ఈ ని అక్కడికి పంపించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని,అంతేకాక భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కాగా వివిధ శాఖల అధికారులతో సమస్యలు వాటి పరిష్కారం పై ఉప ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి,ఎస్ పి శరత్ చంద్ర పవార్ అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ప్రాజెక్టు డైరెక్టర్లుసచ్చిదానంద,అజయ్, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య,పీవీ శ్రీనివాస్,జి. శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు హాజరయ్యారు.

# నామకు దక్షిణ మధ్య రైల్వే అభినందనలు



**జెడ్ఆర్ యుసిసి సభ్యునిగా నామ విశేషమైన కృషి**

**రైల్వే సమస్యల పరిష్కారం కొరకు నామ సేవలు అనిర్వచనీయం**

**ఖమ్మం, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** 17వ లోక్ సభ సమయంలో జెడ్ఆర్ యుసిసి సభ్యునిగా, నాడు ఖమ్మం లోక్ సభ సభ్యునిగా నామ నాగేశ్వర రావు రైల్వే సమస్యలు పరిష్కారం కొరకు చేసిన విశేషమైన కృషిని కొనియాడుతూ దక్షిణ మధ్య రైల్వే, జనరల్ మేనేజర్ కార్యాలయం, సికింద్రాబాద్ నుండి సంబంధిత శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్, జెడ్ఆర్ యుసిసి ఎక్స్-అఫీషియో సెక్రటరీ నుండి రాసిన లేఖ బుధవారం ఖమ్మం, మాజీ ఎంపీ నామ కార్యాలయానికి అందింది. రైల్వే బోర్డు సూచనల ప్రకారం, ప్రస్తుత జెడ్ఆర్ యుసిసి పదవీ కాలం 30.09.2024 నుండి రద్దు చేయబడిందని తెలియజేయటంతో పాటు దక్షిణ మధ్య రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (జెడ్ ఆర్యుసిసి) సభ్యునిగా నామ ఇచ్చిన అమూల్య మైన సహకారం, మద్దతుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా మన్నారు. నామ అనుభవాలు మరియు సూచనల వల్ల దక్షిణ మధ్య రైల్వే సేవలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. నామ అంకితభావానికి, సహకారానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మళ్లీ కలుసుకునే అవకాశం ఆశిస్తున్నాము అని నామ కు రాసిన లేఖలో పేర్కొన్నారు. లిజెడ్ ఆర్ యు సి సి సభ్యునిగా నామ సేవలు అనిర్వచనీయంలి : రాష్ట్ర విభజన హామీలలో భాగంగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కొరకు పార్లమెంట్ లోన బయట మాట్లాడటంతో పాటు జెడ్ఆర్ యుసిసి సమావేశాల్లో కూడా నామ పట్టుబట్టారు. తాను వందకు పైగా లేఖలు రాయడం తో పాటుగా ఎంతో శ్రమించి సాధించిన భద్రాచలం - కొవ్వూ రు రైల్వే లైన్ కు సంబంధించి కొత్తగూడెం నుండి సత్తుపల్లి పూర్తి అయ్యింది, అలాగే సత్తుపల్లి నుండి కొవ్వూరు వరకు రైల్వే లైన్ కు నిధులు మంజూరు చేసి పూర్తి చేయలని, భద్రాద్రి కొత్తగూడెం పాండురంగాపురం నుండి సారపాక రైల్వే లైన్ తో పాటు రాష్ట్రం లో పలు పెండింగ్ రైల్వే లైన్ల సాధన కొరకు నామ పోరాడినారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం లో ప్రధానంగా రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, అప్గ్రేడేషన్ కు అభివృద్ధిలో భాగంగా ఖమ్మం రైల్వే స్టేషన్లలో సీసీ టీవీలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, నూతన ప్లాట్ఫారమ్లు ఏర్పాటు, రక్షిత మంచి నీటి వాటర్ ప్లాంట్లు, మంచి వెయిటింగ్ హాల్స్, టాయిలెట్లు, ఫుడ్ వెండింగ్ స్టాల్స్, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు రైల్వే స్టేషన్లలో కల్పించాలన్నారు. డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పున:పరిశీలన చేయించి రైల్వే లైన్ మార్పు విషయంలో నామ పట్టుబట్టి ప్రజల అభిమతమే తన అభిమతమని, వారికి నష్టం కలిగే దేనిని సహించనని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలైన్మెంట్ మార్చాల్సిందేనని నామ నాడు పట్టుబట్టారు. అప్పటికే జాతీయ రహదారులు, నాగార్జున సాగర్, ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఉన్న కాస్త భూములను కోల్పోవడానికి సిద్ధంగా లేరని రైతుల పక్షాన నామ గళం వినిపించారు.

దేశ వ్యాప్తంగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు సంబంధించి నిలుపుదల చేసిన రైల్వే పాసులను సత్వరమే పునరుద్ధరించి, తగిన చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ సాక్షిగా కోరారు. నాడు రైల్వే సమస్యల పైన నాడు పార్లమెంట్ లో మాట్లాడడంతో పాటు, రైల్వే మంత్రులను, రైల్వే బోర్డు చైర్మన్ ను కలిసి, మాట్లాడి, లేఖలు అందించిన ఫలితంగా పెద్ద ఎత్తున ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే మార్గాలు, ఆర్వోబీ, ఆర్.యు.బి, అండర్ పాస్ ల నిర్మాణం జరిగింది. అందులో భాగంగానే ముత్యాలగూడెం, దెందుకూరు, మీనవోలు అండర్ పాస్ , కొత్తగూడెం రోడ్ ఓవర్ బ్రిడ్జి, డోర్నకల్ పాపటపల్లి రోడ్ అండర్ పాస్, మధిర- మోటమర్రి, మధిర-తొండలగోపవరం రోడ్ అండర్ పాస్ ల మంజూరు అయినవి. జిల్లాలో అమృత్ భారత్ పథకం ఒకొక్క రైల్వే స్టేషన్ కు రూ. 25.5 కోట్లు చొప్పున ఖమ్మం, మధిర, కొత్తగూడెం మూడు రైల్వే స్టేషన్స్ అభివృద్ధికి రూ. 76.5 కోట్లు మంజూరుకు కృషి చేశారు.

ఎర్రుపాలెం , మోటమర్రి, బోనకల్, చింతకాని, కారేపల్లి, చీమలపాడు, గాంధీనగర్ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసి, కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు చొరవచూపారు. మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లోని రైల్వే స్టేషన్ల నందు పలు రైళ్ల హాల్టింగ్ కోసం కృషి చేసినారు. బొగ్గు రవాణాకే పరితమైన సత్తుపల్లి రైల్వే స్టేషన్ ను ఆధునిక సౌకర్యాలతో బహుళార్ధ సాధకంగా తీర్చిదిద్దటంతో పాటు ప్రజల రవాణా అవసరాలు దృష్టిలో ఉంచుకొని సింగరేణి రైల్వే లైన్ కు సంబంధించి చంద్రుగొండ, సత్తుపల్లి కొత్త రైల్వే స్టేషన్ల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలన్నారు. కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని పలు మార్లు ప్రస్తావించటం తో పాటు అనేక రైల్వే సమస్యల పైన నాడు జెడ్ఆర్ యుసిసి సమావేశాల్లో నామ తన గళం వినిపించారు.



# బీసీల అన్యాయం పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి


- సంఘ నేతలు ఆర్ కృష్ణయ్య, హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి ,సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సంఘ నేతలు ఆర్ కృష్ణయ్య హనుమంతరావు ప్రకటించారు. తగిన ఆలోచనలతో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చాలని పోరాడుతు బీసీ యువజన సంఘం అధ్యక్షులు అంజి ఆద్వర్యం నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు తగు ప్రాధాన్యతతో 42 శాతం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు ప్రతి పౌరుడికి ఉద్యమించాలన్నారు. సందర్భంగా పాల్గొన్న ఉద్యమ యువకులను అభివందనం తెలుపుతూ అదే విధంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఉద్యమ నాయకులు జంపాల రాజేష్. ల తో పాటు ముఖ్య అదితులుగా బీసీ నాయకులు ఆర్ కృష్ణయ్య. వి హనుమంతు రావు గ , ఉస్మానియా విద్యార్థి నాయకులు తిమ్మనగరం వెంకట్,వెంకీ,మామిడి సోమశేఖర్ పాల్గొన్నారు.

# పంట పొలాల పై మరో మారు గోదావరి వరద పంజా...

## 50 అడుగులకు పైగా గోదావరి ప్రవాహం...

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం సారపాక తదితర ప్రాంతాల్లో పలు రకాల పంట పొలాలపై మరో మారు గోదావరి వరద పంజా విసిరింది. దీంతో అనేక పంట పొలాలు వరద నీటి మునకకు గురయ్యాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 50 అడుగులకు పైగా చేరడంతో నాగినేనిప్రోలు రెడ్డిపాలెం- బూర్గంపహాడ్ మధ్య ప్రాంతంలో వరి, పత్తి, పలు రకాలు సాగుచేసిన రైతుల పొలాలు నీటమునిగాయి. సారపాక శివారులో జామాయిల్ పంట సైతం వరదనీటిలో మునిగింది. 50 అడుగులకు గోదావరి వరద నీటిమట్టం చేరడంతో లోతట్టులో ఉన్న సారపాక-రెడ్డిపాలెం ప్రధాన రహదారి సమీపానికి వరదనీరు వచ్చింది. మరో రెండు అడుగులు పెరిగితే సారపాక-నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సారపాక- బూర్గంపహాడ్ ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుంది.



# ముస్లిం యువకుడు.. మతానికి అతీతుడు..



**పినపాక, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** సమర్థ సద్గురు సాయిబాబా చెప్పినట్టు దేవుడు ఒక్కడే, మానవత్వమే మతం అన్న ప్రేమా పలుకులు.. యేసుక్రీస్తు చెప్పినట్టు ప్రేమతోనే అందరి హృదయాలు గెలుచుకుంటాం అనే అమృత వాక్యాలు, తన నిత్య జీవితంలో ఆచరిస్తూ నేటి సమాజానికి సమతా భావాన్ని, ఏ రూపంలో ఉన్న దేవుడు ఒక్కడే అన్న సత్యాన్ని రుజువు చేసి చూపిస్తున్నాడు బయ్యారం గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు పాషా వివరాలలో కెళ్తే భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లో వర్తక సంఘం వ్యాపారులు వినాయక చవితిని పురస్కరించుకొని వ్యాపారుల ఆధ్వర్యంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈరోజు వందలాది సంఖ్యలో భక్తులందరూ వినాయక స్వామి వారికి పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొ న్నారు. కాగా బయ్యారం క్రాస్ రోడ్ లో చికెన్ వ్యాపారం నిర్వహిస్తున్న, పాషా అనే యువకుడు కుల మత భేదాలకు అతీతంగా.. తాను అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరి విస్తరాకులు తాగిన నీళ్ల గ్లాసులను తీసి, అట్టి మండపం చుట్టూ పరిశుభ్రంగా చీపురుతో ఊడ్చి.. సర్వసమతా భావాన్ని చాటారు. ఏ రూపంలో ఉన్న దేవుడు ఒక్కడేనని నిరూపించాడు ముస్లిం యువకుడు పాషా. ఇదే కాదు గతంలోనూ కరోనా విజృంభి స్తున్న సమయంలో, ఎంతోమంది బాధితులకు తన వంతు సహాయం అందించాడు. కులం మతం అనే విభేదాలతో కొట్టు కొని హింసకు పాల్పడే వారికి పాష జీవితం, అతని మానవత్వం ఒక గుణపాఠం కావాలనీ పలువురు అభినందించారు.

# భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన కేంద్ర బృందం




**కూసుమంచి సెప్టెంబర్ 11 ( జనంసాక్షి ) :** ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం బుధవారం జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి. సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె. కుష్వాహ, టి. నియాల్ కన్సన్, డా. శ్రీ శశివర్ధన్ రెడ్డి లతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం కూసుమంచి మండలం భగత్ వీడు, ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు, తనకంపాడు, కస్నా తాండ, తిరుమలాయపాలెం మండలం రాకాశితండా గ్రామాల్లో, రెండో బృందం కూసుమంచి మండలం మల్లాయిగూడెం, భద్రు తాండ, పాలేరు, ఎర్రగడ్డ తాండ గ్రామాల్లో పర్యటించి, భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. గ్రామాల్లో ఇసుక మేటలు, మట్టి తో నిండిన పొలాలు, కొట్టుకుపోయిన వంతెనలు, రోడ్లు, దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పొలాల్లో జరిగిన నష్టం, తిరిగి సేద్య యోగ్యంగా పొలాన్ని తయారుచేయుటకు అగు ఖర్చును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ (విపత్తు నిర్వహణ) రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ లు పర్యటించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందం పర్యటన సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను చూపిస్తూ, భారీ వర్షాలు, వరదలు సృష్టించిన విలయాన్ని బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌కు రూ.కోటి జరిమానా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఇర్డాయ్) దేశంలోని అన్ని పబ్లిక్, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను మానిటర్ చేస్తుంది. ఆయా ఇన్సూరెన్స్ కంపెనీలు నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటుంది. తాజాగా ఈ సంస్థ ఎస్బీఐ అనుబంధ 'ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్' కంపెనీకి షాకిచ్చింది. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కొన్ని నియమాలు ఉల్లంఘించినట్లు తేలడంతో ఐఆర్‌డీఏఐ భారీ జరిమానా విధించింది. పాలసీబజార్, ఎంఐసీ ఇన్సూరెన్స్, కంపేర్ పాలసీ, ఈజీ పాలసీ, విష్ఫిన్ వంటి ఇన్సూరెన్స్ వెబ్ అగ్రిగేటర్‌లతో కంపెనీ పని చేస్తున్న విధానంలో అనేక సమస్యలను ఐఆర్‌డీఏఐ గుర్తించింది. ఇన్సూరెన్స్ వెబ్ అగ్రిగేటర్స్, అవుట్‌సోర్సింగ్ పద్ధతుల్లో ఉల్లంఘనలకు పాల్పడినందుకు రూ.1 కోటి పెనాల్టీ విధించింది. ఎస్‌బీఐ లైఫ్ వెబ్ అగ్రిగేటర్లు అందించే సేవలను స్పష్టంగా పేర్కొనలేదు. వారికి ఎంత చెల్లించిందో వెల్లడించలేదు. కంపెనీ 2018, 2019 ఆర్థిక సంవత్సరాల్లో ఎక్స్‌టెంట్ మార్కెటింగ్ అండ్ టెక్నాలజీస్ అనే విక్రేతకు రూ.1.93 కోట్ల విలువైన చెల్లింపులు చేసింది. అయితే చట్ట ప్రకారం ఈ చెల్లింపులను ఇర్డాయ్‌కి రిపోర్ట్ చేయలేదు. విస్తారమైన మార్కెటింగ్ బాధ్యతలను నిర్వహించడానికి తగినంత మౌలిక సదుపాయాలను కలిగి లేదు. థర్డ్ పార్టీలపై ఎక్కువగా ఆధారపడింది. వాస్తవానికి రెవెన్యూలో 95% ఇతర కంపెనీలకు బదిలీ అయింది. ఎస్‌బీఐ లైఫ్ తన ఔట్‌సోర్సింగ్ పార్ట్నర్స్‌తో చేసుకున్న ఒప్పందాల్లో పారదర్శకత లేదని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ గుర్తించింది. వెబ్ అగ్రిగేటర్లకు ఎస్‌బీఐ లైఫ్ చాలా ఎక్కువ ఫీజులు చెల్లించినట్లు కూడా ఐఆర్‌డీఏఐ తేల్చింది. ఇకపై ఇర్డాయ్ నిబంధనలను అనుసరించే కొత్త, సమగ్రమైన అవుట్‌సోర్సింగ్ విధానాన్ని అభివృద్ధి చేయాలని ఎస్‌బీఐ లైఫ్‌ను ఆదేశించింది. కంపెనీ తప్పనిసరిగా ఇర్డాయ్ కనుగొన్న లోపాలను డైరెక్టర్ల బోర్డుకు సమర్పించాలని సూచించింది. ఎస్‌బీఐ లైఫ్ డెత్ క్లెయిమ్‌లను ఎలా హ్యాండిల్ చేసిందనే విషయంలో కూడా ఇర్డాయ్ సమస్యలను గుర్తించింది. నిర్దిష్టంగా కంపెనీ 21 క్లెయిమ్‌లను తిరస్కరించింది. సమాచారాన్ని బహిర్గతం చేయకపోవడం లేదా పాలసీ జారీ చేసిన మూడు సంవత్సరాలలోపు మరణం సంభవించడం కారణాలుగా చూపింది. అయితే ఈ పాలసీ రిజెక్షన్‌లను సమర్థించేందుకు తగిన ఆధారాలను ఎస్‌బీఐ లైఫ్ అందించలేదని ఇర్డాయ్ నిర్ధారించింది. రెగ్యులేటర్.. ఎస్‌బీఐ లైఫ్‌కు ఇన్సూరెన్స్ యాక్ట్ 1938లోని సెక్షన్ 45కి కట్టుబడి ఉండాల్సిన ప్రాముఖ్యతను గుర్తుచేసింది. ఈ సెక్షన్ మూడు సంవత్సరాల పాటు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ అమల్లో ఉన్న తర్వాత, దాన్ని కంపెనీ సవాలు చేయలేదు లేదా కంటెస్ట్ చేయలేదు. ఈ మూడేళ్ల వ్యవధి పాలసీ జారీ అయిన తేదీ నుంచి ప్రారంభమవుతుంది. విచారణ సమయంలో ఎస్‌బీఐ లైఫ్ 86 క్లెయిమ్‌లను పరిష్కరించింది. మొత్తం రూ.10.21 కోట్లు చెల్లించింది. ఇందులో రూ.5.78 కోట్లు సెటిల్‌మెంట్లు, రూ.4.43 కోట్లు జరిమానా వడ్డీ ఉన్నాయి. ఇర్డాయ్ గుర్తించిన మరో సమస్య ఏమిటంటే.. ఎస్‌బీఐ లైఫ్ కొన్ని ప్రొడక్టులను అధికారికంగా విత్‌డ్రా చేసుకొన్న తర్వాత కూడా ఇన్సూరెన్స్ పాలసీలు జారీ చేసింది. కొన్ని ప్రొడక్టులను ముందుగానే లాంచ్ చేసింది. విత్‌డ్రా డేట్ తర్వాత ప్రపోజల్ ఫామ్స్ నింపి, పాలసీలను జారీ చేసిన సందర్భాలు ఏడు ఉన్నాయి. అయితే ఇకపై ఇలా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్‌బీఐ లైఫ్ ఓ ప్రకటనలో స్పష్టంచేసింది.




# 399 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!



ముంబై, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల పవనాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపించాయి. దాంతో మార్కెట్లు పొద్దంతా నష్టాల్లోనే కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,928.12 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదైలంది. ఆ తర్వాత మార్కెట్లు ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ట్రేడింగ్‌లో 81,423.14 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 82,134.95 పాయింట్లను తాకింది. చివరకు 398.13 పాయింట్లు పతనమై.. 81,523.16 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 122.65 పాయింట్లు పతనమై.. 24,918.45 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 1,619 స్టాక్స్ లాభాల్లో కొనసాగగా.. 2,345 షేర్లు పతనమయ్యాయి. బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పేయింట్స్, బ్రిటానియా, శ్రీరామ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్, దివిస్ ల్యాబ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఇక టాటామోటార్స్, ఓఎన్‌సీజీ, విప్రో, ఎస్‌బీఐ, హిందాల్కో, ఎన్‌టీపీసీ, బీపీసీఎల్, లార్సెన్, అదానీ పోర్ట్స్, కోల్ ఇండియా, ఎంఅండ్ఎం నష్టాల్లో ముగిశాయి.

నిఫ్టీలో ఆయిల్, గ్యాస్ ఇండెక్స్ భారీగా నష్టపోయాయి. ఏకంగా రెండుశాతం తగ్గింది. పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ 1.5శాతానికిపైగా పతనమయ్యాయి. ఆటో, రియల్టీ సైతం 1.2శాతం వరకు తగ్గాయి. ఎఫ్ఎంసీజీ 0.3శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. యూఎస్ ద్రవ్యోల్బణం గణాంకాలు విడుదల కాకముందే మార్కెట్లు పతనమయ్యాయి. ఈ కాలంలో బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2.47 లక్షల కోట్లు తగ్గి రూ.461.02 లక్షల కోట్లకు చేరుకుంది. బలహీనమైన ఆర్థిక పరిస్థితులు, హై వాల్యుయేషన్ కారణంగా వచ్చే 12 నెలల్లో భారత వాహన తయారీదారుల షేర్లు 21 శాతం పతనమయ్యే అవకాశం ఉందని యూబీఎస్ అంచనా వేసింది. గ్లోబల్ డిమాండ్ మందగించడంపై పెరుగుతున్న ఆందోళనలపై మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ డిసెంబర్ 2021 నుంచి కనిష్ఠ స్థాయికి పడిపోయింది. దాంతో చమురు, గ్యాస్ ఇండెక్స్ 1.9శాతం పతనమైంది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 472 | ₹ 56 |
| వరంగల్ | ₹ 472 | ₹56 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| | |
|---|---|
| ₹72,870 (24 క్యారెట్లు) | ₹ 66,800 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹66,800 (22 క్యారెట్లు) | ₹72,870 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹ 89,500

# పడిపోయిన క్రూడ్ ధరలు..

- అయినా కేంద్ర ప్రభుత్వానికి కనికరమేది?



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : గ్లోబల్ మార్కెట్లలో క్రూడ్ ధరలకు అనుగుణంగా దేశంలో పెట్రోల్, డీజిల్ విక్రయ ధరలను చమురు కంపెనీలు మార్పులు చేస్తుంటాయి. అయితే ఈ క్రమంలో క్రూడ్ ధరలు ఏకంగా 4 ఏళ్లలో కనిష్ఠానికి చేరటంతో భారతీయ వాహన ప్రియుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. దీపావళి లోపు రేట్ల తగ్గింపు గిఫ్ట్ మోదీ సర్కార్ అందించాలని ఆశిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలకు సంబంధించి త్వరలో శుభవార్త వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ప్రపంచ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు వేగంగా పడిపోవడం ఆశలను పెంచుతున్నాయి. వాస్తవానికి డిమాండ్ పడిపోవచ్చనే అంచనాలు క్రూడ్ ఆయిల్ ధరలను దాదాపు 33 నెలల కనిష్ఠానికి తగ్గించాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. డబ్ల్యూటీఐ ముడి చమురు అక్టోబర్ ఫ్యూచర్స్ మంగళవారం 3.5% పడిపోయి బ్యారెల్‌కు 66.34 డాలర్లకు చేరుకుంది. అలాగే బ్రెంట్ ముడి చమురు నవంబర్ ఫ్యూచర్స్ కూడా బ్యారెల్ 69.70 డాలర్లకు పడిపోయింది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు 70 డాలర్ల కంటే తక్కువగా 2021 స్థాయికి తగ్గటం గమనార్హం.

ముడి చమురు ధరల పతనానికి అనేక కారణాలు ఉన్నాయి. చైనాలో వినియోగం క్షీణించడం ఓపెక్ దృక్పథాన్ని బాగా ప్రభావితం చేసింది. దీని కారణంగా వారి డిమాండ్ అంచనా గత నెలలో కూడా తగ్గింది. ప్రపంచ చమురు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్న ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల పెరుగుదల కారణంగా చైనాలో డిమాండ్ తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ప్రపంచంలోనే అతిపెద్ద ముడి చమురు కొనుగోలుదారైన చైనా కొనుగోళ్లను తగ్గిస్తోంది. దీంతోపాటు ఫ్రాన్సిన్ తుపాను కూడా సరఫరాపై ప్రభావం చూపుతోంది. ఇక భారతదేశం విషయానికి వస్తే.. ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు ఈ ఏడాది మార్చిలో ఇంధన ధరలను తగ్గించాయి. మార్చి 14, 2024న పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు రూ.2 తగ్గింది. ఈ విషయాన్ని ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ ప్రకటించాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ధరల్లో ఎలాంటి తగ్గింపులను వారు వాహనదారులకు అందించలేదు. అయితే క్రూడ్ ఆయిల్ భారీగా పతనం కావడంతో ఇంధన ధరలు తగ్గుతాయన్న అంచనాలు మరోసారి పెరిగాయి. ఇండియన్ ఆయిల్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం ఢిల్లీలో పెట్రోల్ లీటరు రూ.94.72కి విక్రయిస్తున్నారు. ఇందులో బేస్ ధర రూ.55.46 ఉండగా సరకు రవాణాకు 20 పైసలు, ఎక్సైజ్ టాక్స్ రూ.19.90, వ్యాట్ రూ.15.39, డీలర్ కమిషన్ రూ.3.77 అంతర్లీనంగ్ కలిగి ఉన్నాయి. ఇదే క్రమంలో లీటరు డీజిల్ ధర రాజధానిలో రూ.87.62కి విక్రయించబడుతోంది.




# మరోసారి ఇజ్రాయెల్‌కు మన కార్మికులు..

- రూ.2లక్షల వేతనంతో 15 వేల ఉద్యోగాలకు ఆహ్వానం



హమాస్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : ఏడాది కాలంగా ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధం కొనసాగుతోంది. ఇక ఈ యుద్ధం కారణంగా ఇజ్రాయెల్ మానవవనరుల కొరతను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఆ దేశంలో కార్మికుల కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలోనే మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో నైపుణ్యాల కొరతను పరిష్కరించేందుకు విదేశాల నుంచి కార్మికులను రప్పిస్తోంది. ఈ క్రమంలోనే భారత్ నుంచి కూడా పెద్ద సంఖ్యలో నియామకాలు చేసుకుంటోంది. ఇప్పటికే ఒకసారి కార్మికులను నియమించుకున్న ఇజ్రాయెల్.. మరోసారి వేల సంఖ్యలో కార్మికులను నియమించుకునేందుకు భారత్‌ను సంప్రదించినట్లు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెల్లడించింది. 10 వేల నిర్మాణ కార్మికులు, ఐదు వేల ఆరోగ్య సంరక్షకుల కోసం నియామకాలు చేపట్టనున్నట్లు ఎన్ఎస్‌డీసీ తెలిపింది. ఫ్రేమ్ వర్క్, ఐరన్ బెండింగ్, ప్లాస్టరింగ్, సిరామిక్ టైలింగ్ విభాగాల్లో ఉద్యోగుల్ని ఆహ్వానిస్తోంది. ఈ ఉద్యోగ నియామకాలకు సంబంధించి స్కిల్ టెస్ట్ నిర్వహించేందుకు మరికొన్ని వారాల్లోనే పీఐబీఏ బృందం భారత్‌కు రానున్నట్లు ఎన్‌డీఎస్‌సీ తెలిపింది. యుద్ధం నేపథ్యంలో నిపుణులైన కార్మికుల కొరతను ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ తొలి దఫాలో 10 వేల మందికిపైగా నిర్మాణ కార్మికులను నియమించుకున్న విషయం తెలిసిందే. యూపీ, హర్యానా, తెలంగాణ రాష్ట్రాల నుంచి 10,349 మందిని నియమించుకుంది. ఈ సారి మహారాష్ట్రలో నియామకాలు చేపట్టనుంది. ఎంపికైన వారికి నెలకు రూ.1.92 లక్షల జీతంతోపాటు బీమా, ఆహారం, వసతి కల్పించనున్నారు. దీంతో పాటు రూ.16,515 బోనస్ కూడా ఇస్తారు. నిర్మాణ రంగంతో పాటు వైద్య రంగంలో 5 వేల మంది సంరక్షకులను నియమించుకోనుంది. 10వ తరగతి ఉత్తీర్ణత, కేర్‌గివింగ్ కోర్సు పూర్తి చేసి కనీసం 990 గంటల పాటు సంబంధిత విభాగంలో శిక్షణ పొందిన వారు ఈ ఉద్యోగానికి అర్హులని ఎన్ఎస్‌డీసీ వెల్లడించింది.

తాత్కాలిక ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇజ్రాయెల్ - భారత్‌లు 2023లో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పందం నేపథ్యంలో ఈ ఏడాది ఆరంభంలో పలువురు కార్మికులను ఇజ్రాయెల్ నియమించుకుంది. తొలి రిక్రూట్‌మెంట్ రౌండ్‌లో 16,832 మంది అభ్యర్థులు నైపుణ్య పరీక్షలకు హాజరయ్యారు. అందులో 10,349 మంది ఎంపికయ్యారు. వీరికి కూడా రూ.1.92 లక్షల నెలవారీ జీతంతోపాటు రూ.16,515 నెలవారీ బోనస్, వైద్య బీమా, ఆహారం, వసతి వంటి అదనపు ప్రయోజనాలు పొందుతున్నారు.


# పాకిస్తాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం

- వణికిన ఉత్తర భారతం

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : పొరుగు దేశం పాకిస్థాన్‌లో భూకంపం సంభవించింది. బుధవారం మధ్యాహ్నం 12:58 గంటల సమయంలో 5.8 తీవ్రతతో భూమి కంపించింది. పెషావర్, ఇస్లామాబాద్, లాహోర్‌లో కూడా ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం కేంద్రం పాకిస్థాన్‌లోని కరోర్‌కు నైరుతి దిశలో 25 కిలోమీటర్ల దూరంలో భూమికి 10 కిలోమీటర్ల లోతులో గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి ఉత్తర భారతదేశంలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. రాజధాని ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతం, ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, జమ్మూ కశ్మీర్‌లోనూ భూమి కంపించినట్లు పేర్కొంది. అయితే తేలికపాటి ప్రకంపనలే కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. అటు ఆఫ్ఘనిస్థాన్‌లోనూ భూమి కంపించినట్లు నేషనల్ మీడియా వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

- ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చిన సైన్యం



శ్రీనగర్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు బుధవారం ఎదురుకాల్పులు జరిగాయి. సైన్యం, పోలీసుల ప్రత్యేక బృందం ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఆర్మీకి చెందిన పారా మిలటరీ, 22 గర్వాల్ రైఫిల్స్, కేంద్రపాలిత ప్రాంత పోలీసులకు ప్రత్యేక ఆపరేషన్ గ్రూప్(ఎస్‌వోజీ) ఉగ్రవాదుల కోసం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఉదంపూర్, కథువా జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో ఉగ్రవాదుల సంచారానికి సంబంధించి సమాచారం అందుకున్న భద్రతా బలగాలు అక్కడికి చేరుకొని సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. భారీ వర్షాలు, క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు ఉన్నా ఉగ్రవాదులను ఏరివేయడంలో భద్రతా బలగాలు విజయం సాధించాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో భారీగా బలగాలను మోహరించారు.

ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలని సైన్యం పౌరులకు విజ్ఞప్తి చేసింది. హతమైన ఉగ్రవాదుల నుంచి ఎం4 రైఫిల్, ఏకే రైఫిల్, పిస్టల్ సహా పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇదిలా ఉండగా.. జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఈ నెల 18 నుంచి మూడు దశల్లో ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. తెల్లవారుజామున జమ్మూ కశ్మీర్‌లోని అఖ్నూర్ సెక్టార్‌లో పాక్ బలగాలు అకారణంగా జరిపిన కాల్పుల్లో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సైనికుడు గాయపడ్డాడు. సైనికులు అప్రమత్తంగా ఉన్నారని భారత్-పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దులో కాపలా కాస్తున్న బీఎస్ఎఫ్ పేర్కొంది. ఈ సరిహద్దు సుమారు 3,323 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నది.

# ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తుతా..!

- వినేశ్ ఫోగట్



చండీఘర్, సెప్టెం బర్ 11 (జనంసాక్షి) : తాను క్రీడల్లో సత్తా చాటడం ఒక్కటే కాదని, తన ప్రాంత ప్రజలకు రోడ్లు, విద్యుత్, మంచినీరు సహా అన్ని సదుపాయాలూ సమకూర్చేందుకు పోరాడతానని జులానా అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ పేర్కొన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తాము విజయం సాధిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీలో తాను ప్రజాసమస్యలను ప్రస్తావిస్తూ వారి తరపున గొంతెత్తుతానని చెప్పారు. జింద్‌లో ఆమె బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జంతర్‌మంతర్ వద్ద తాము నిరసనలను ప్రారంభించే క్రమంలో అందుకు అవసరమైన అనుమతులను ఇద్దరు బీజేపీ నేతలే తమకు ఇప్పించారని చెప్పారు. తమ పోరాటం కొనసాగిస్తామని వినేశ్ ఫోగట్ స్పష్టం చేశారు. ఇక హరియాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ హుడా బిజీబిజీగా గడుపుతున్నారు. సభలు, ర్యాలీలతో హోరెత్తిస్తూ విరామంలో మీడియా ప్రతినిధులతో ముచ్చటిస్తున్నారు.

హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2005 నుంచి 2014 వరకూ పదేండ్ల తమ ప్రభుత్వ హయాంలో హర్యానా అభివృద్ధికి చిహ్నంలా ఉండేదని గుర్తుచేసుకున్నారు. కాషాయ సర్కార్‌ను సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని ప్రజలు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి రాగానే హరియాణను మళ్లీ అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు.

# అమెజాన్ ప్రాంతంలో తీవ్రమైన కరవు

- బిక్కుబిక్కుమంటూ ప్రజల జీవనం!



బ్రెజిల్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : బ్రెజిల్‌లోని అమెజాన్ అటవీ పరిసర ప్రాంతాల్లో ఎన్నడూ లేనంత కరవు పరిస్థితులను అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్నారు. దేశంలోని సుమారు 59శాతం మంది ప్రజలు ఒత్తిడితో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. అమెజాన్ నదీ తీర ప్రాంతంలో కరవు తీవ్రత మరీ ఎక్కువగా ఉంది. అక్కడ ప్రజలు నిత్యవసర సరుకులు , ఔషధాలకోసం ఎండిపోయి నదిలో గంటలకొద్దీ ఎదురీదుతూ జీవన ప్రయాణం సాగిస్తున్నారు.

బ్రెజిల్‌లోని అమెజాన్ నదీ తీర ప్రాంతంలో తీవ్రమైన కరవు నెలకొంది. పెద్దగా రోడ్డు కనెక్టివిటీ లేని కోరి నగర ప్రాంతానికి సమీపంలో డజన్లకొద్దీ తెగల ప్రజలు కరవులో చిక్కుకున్నారు. ఈ నగర ప్రజలు త్రాగునీరు, ఆహారం, ఔషధాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు కారణంగా నదిలోని నీటి మట్టం ప్రమాదకర స్థాయిలో తగ్గినట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. నది ఎండిపోవడంతో ప్రజలు నిత్యవసర సరుకులను తెచ్చుకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వేగవంతమైన అమెజాన్ అటవీ నిర్మూలన కారణంగా వాతావరణ మార్పులు చెంది ఉష్ణోగ్రతలు పెరిగి మరింత హాని కలిగిస్తుందని తెలిపారు.

అమెజన్ అటవీ పరిసర ప్రాంత రైతులు వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టే క్రమంలో అవి అడవులకు వ్యాపించి వేల ఎకరాలు కాలిపోతున్నాయి. మానవ సంబంధిత చర్యల కారణంగా ఒక్క 2010 ఏడాదిలోనే లక్షా 60 వేల ఫైర్స్ బ్రెజిల్‌లో రిజిష్టర్ అయ్యాయి. అధిక ఉష్ణోగ్రతల కారణంగా అప్పటి నుంచి బ్రెజిల్‌లో ఇటలీదేశ విస్తీర్ణమంత ప్రాంతం కాలిబుడిదైంది. నదుల్లో నీరు ఎండి, బురదలో ప్రయాణించడం చాలా కష్టమవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండించిన కూరగాయలు, ఇతర సరుకులను నగర ప్రాంతాలకు తరలించేందుకు వేకవజామున లేచి వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని రైతులు చెబుతున్నారు.

బ్రెజిల్‌లో అతిపెద్ద నగరమైన సావో పాలోలో పిన్‌హీరోస్ నది రంగు అకస్మాత్తుగా మారిపోయింది. నీలి రంగు నుంచి బూడిద రంగు సంతరించుకుంది.

# విద్యార్థి మృతిపై పెద్దఎత్తున నిరసన..

- ఐఐటీ గౌహతి డీన్ రాజీనామా

గౌహతి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : టెక్ విద్యార్థి మృతిపై పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. దీంతో డీన్‌ను తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఐఐటీ గౌహతి డీన్ రాజీనామా చేశారు. అస్సాం రాజధానిలోని ఐఐటీ గౌహతిలో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 21 ఏళ్ల బీటెక్ విద్యార్థి సోమవారం హాస్టల్ రూమ్‌లో ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. ఈ ఏడాదిలో మూడో స్టూడెంట్ మరణించడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. కాగా, పరీక్షల్లో మంచి మార్కులు వచ్చినా హాజరు తక్కువగా ఉండడంతో సుమారు 200 మందిని ఫెయిల్ చేసినట్లు విద్యార్థులు ఆరోపించారు. స్టూడెంట్స్‌పై ఒత్తిడి పేరుతో విద్యా సంస్థలో విషపూరిత వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దీనికి కారణమైన డీన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. మరోవైపు విద్యార్థుల భారీ నిరసన నేపథ్యంలో అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కందూరు వీ కృష్ణ తన పదవికి రాజీనామా చేశారు. ఐఐటీ ఢిల్లీ పూర్వ విద్యార్థి అయిన ఆయన రాజీనామాను ఐఐటీ గౌహతి యాజమాన్యం ఆమోదించింది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
12 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# తెలంగాణ ఏర్పాటుకు పార్లమెంట్లో మద్దతునిచ్చిందే బిజెపి..

- తెలంగాణ ఏర్పాటు అయ్యాక కేవలం కేసీఆర్ కుటుంబం లూటీ చేసింది..
- బిఆర్ఎస్ పార్టీ హామీలను విస్మరించింది కాబట్టే ప్రజలు నో ఎంట్రీ చేశారు..
- కేంద్ర మంత్రిపై విమర్శలు చేస్తే సహించేది లేదు..
- స్థాయిని మించి మాట్లాడవద్దని చల్లా హరిశంకర్ కు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ స్ట్రాంగ్ కౌంటర్..



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంటు ఉభయసభల్లో బిజెపి పార్టీ మద్దతునిచ్చింది కాబట్టే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని తద్వారానే కెసిఆర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి , బిడ్డ ఎంపీ, ఎమ్మెల్సీ, కొడుకు మంత్రి, అల్లుడు మంత్రి, కెసిఆర్ సడ్డకుడి కొడుకు ఎంపీ అయ్యారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ మంగళవారం రోజు ఒక ప్రకటన లో తెలిపారు. వారు సందర్భంగా దళితుడిని ముఖ్య మంత్రి చేస్తానని చెప్పి వెన్నుపోటు పొడిచిన కేసీఆర్ తానే ముఖ్యమంత్రి అయ్యారని విమర్శించారు. కెసిఆర్ కుటుంబం రెయిన్బోలు తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసిందని అందుకే తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి నో ఎంట్రీ చేశారని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి పార్లమెంటు ఉభయ సభల్లో బిజెపి పార్టీ మద్దతునిచ్చిందని ఇది తెలంగాణ ప్రజలపై ప్రేమతో కానీ కెసిఆర్ గుడ్డి పోరాటంతో కాదన్నారు. రెండుసార్లు కరీంనగర్ పార్లమెంట్ ప్రజలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పట్టంకట్టి ఎంపీగా గెలిపించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ విధానాలను కుంభకోణాలను కేంద్రమంత్రి తప్పు పట్టారని ఇందులో తప్పేంటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు హరి శంకర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, నీ స్థాయి ఏందో ఇటీవల పరిణామాలతో అర్థమయిపోయిందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా అవుట్ డేటెడ్ పార్టీ అని చెప్పారు. కేంద్ర మంత్రిపై ఇష్టానుసారంగా స్థాయిని మరిచి విమర్శలు చేస్తే సహించేది లేదని తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# మేకిన్ తెలంగాణా భావనను పెంపొందించాలి

- ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలపేలా 'మేక్ ఇన్ తెలంగాణా' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్లో తెలంగాణా ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ 38 వ వార్షిక సదస్సును బేగంపేటలో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందని ఆయన అన్నారు. కృత్రిమ మేధ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని మంత్రి వెల్లడించారు. వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధను మనం అందిపుచ్చుకుని దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరారు. ఉద్యోగుల సృజనను వెలికితీసి ఉత్పాదకను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. క్యాంపస్ టు కార్పోరేట్ అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఇసిఐఎల్, ఎన్ ఎండీసీ, ఆర్టీసీ, థర్మోపాడ్స్, థర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్ కో, కెసీపి సిమెంట్స్, హెఏఎల్, మిధాని, బిఇఎల్ సంస్థలకు మంత్రి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ బాలకృష్ణారావు, హన్మంతరావు తదితరులు ప్రసంగించారు.



## జగిత్యాల్ నియోజకవర్గానికి నిధులు మంజూరు

**జగిత్యాల్ బ్యూరో , సెప్టెంబర్ 11,( జనంసాక్షి):** జగిత్యాల పట్టణానికి చెందిన పది మసీదులకు స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు 48 లక్షలు మంజూరు కాగా చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మజిద్ కమిటీ లకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేసారు.ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో అన్ని మజిద్ లకు దాదాపు 1 కోటి 50 లక్షల పైగా నిదులు మంజూరు చేయటం జరిగిందనీ,ప్రతి మజీద్ అభివృద్ధికి కి 4 లక్షలు తక్కువ కాకుండా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.జగిత్యాల నియోజకవర్గం లో 9 ఆలయాలకు 10 లక్షల చొప్పున టీటీడీ నిదులు మంజూరు అయ్యాయని అన్నారు.కుల మతాలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధి చేస్తా అన్నారు.జగిత్యాల అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తానని నా జీవితం తెరిచిన పుస్తకం అని అన్నారు. ప్రభుత్వం తో కలిసి పని చేయడం వల్ల జగిత్యాల అభివృద్ధి సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి కలిసి పనిచేద్దాం అని ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఆడువల జ్యోతి లక్ష్మన్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,గౌస్,రియాజ్ ఖాన్, ఎన్ టి యు సి అధ్యక్షులు ముజీబ్ భాయ్, అహమ్మద్, నవీద్,కౌన్సిలర్ లు పంబాల రాం కుమార్,గుర్రం రాము,నాయకులు రామ్మోహన్ రావు, సదర్ లు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయి..

- 15వ సర్వసభ్య సమావేశంలో మేయర్ అనిల్ కుమార్..





**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం పాలక వర్గ 15 వ సర్వ సభ్య సమావేశం జరిగి%శీ%ది. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ రామగుండం నగరంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రివర్యులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా శంఖు స్థాపన చేసుకున్న వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయని అన్నారు. సుమారు 8 వేల కోట్ల అంచనా వ్యయంతో రామగుండం కు 800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రివర్యులు శ్రీధర్ బాబు కు , పట్టువద లకుండా సాధించిన ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ కు కౌన్సిల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరాన్ని మోడల్ సిటీ గా తీర్చిదిద్దడానికి ప్రజలు భాద్యతగా వ్యవహరించి చెత్తను తడి చెత్త , పొడి చెత్త గా ఇంటి వద్దనే వేరు చేసి విభజించడంతో పాటు ఆరు బయట వేయకుండా మున్సిపల్ సిబ్బందికి , వాహనాలకు అందించాలని అన్నారు. చెత్త రోడ్లు , కాలువల్లో వేసిన వారికి ఇక నుండి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంట్లో విధిగా కనీసం ఒక చెట్టయినా పెంచాలని అన్నారు. ఫూట్ పాత్ లను ,రోడ్లను దురాక్రమణ చేయవద్దని కోరారు. ఈ మేరకు ఎం ఎల్ ఎ ఆదేశాలననుసరించి కౌన్సిల్ అజెండా లో ఈ అంశాలను పొందుపర్చినట్లు తెలిపారు.

కాగా విష పూరిత రసాయన వ్యర్థాలను బయటకు వదిలిన ఆర్ఎఫ్సిఎల్ పై తగు చర్యలు తీసుకోవాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు సభ్యులు ఫ్లకార్డులతో పోడియం వద్దకు వచ్చారు. ఎం ఎల్ ఏ ఆదేశాలతో తాను , కమిషనర్ కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించడంతో పాటు విష రసాయనాలు కాలువలోకి వదలడం పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యాన్ని హెచ్చరించినట్లు మేయర్ తెలిపారు. గందర గోళం ఏర్పడిన నేపథ్యంలో 15 నిమిషాల పాటు సభను మేయర్ వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తరువాత ఆర్ ఎఫ్ సి ఎల్ అంశంతో సహా మొత్తం 23 అంశాలతో అజెండా ప్రవేశ పెట్టారు. సానిటేషన్ వర్కర్స్ సొసైటి కి చాలా ఏళ్లుగా ఎన్నికలు జరగలేదని పలువురు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా నిబందనలననుసరించి ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ సి హెచ్ శ్రీ కాంత్ హామీ ఇచ్చారు. వీధి దీపాల నిర్వహణా సంస్థ ఇ ఇ ఎస్ ఎల్ సంస్థ పట్టించుకోని పరిస్థితులలో డివిజన్ లలో వీధి దీపాల సమస్య పరిష్కారానికి నగర పాలక సంస్థ పలు చర్యలు తీసుకుంటున్నదని కమిషనర్ వివరించారు. టెండర్ పిలిచి అర్హత పొందిన ఏజెన్సీ ద్వారానే చీపుర్లు తెప్పించడం జరుగుతుందని మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు , కార్పొరేటర్లు , కో ఆప్షన్ సభ్యులు , నగర పాలక సంస్థ తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి..

- ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్యే రాజ్ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం నియోజకవర్గనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే రాజ్ఠాకూర్ అన్నారు.రామగుండం నియోజకవర్గ ప్రాంతాన్ని రోడ్లు అభివృద్ధి చేసేందుకు సహకరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి హరిచందన దాసరిని మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్చం అందించారు.పెద్దపల్లి జిల్లా ఏర్పాటు అనంతరం రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మరింత రోడ్ల అభివృద్ధి చేసేందుకు తగినన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆర్ అండ్ బి నుంచి నిధులను సకాలంలో మంజూరు చేసి నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరించాలని కోరారు.పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఈ ప్రాంతానికి తగినన్ని నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.ఈ విషయంలో స్పెషల్ సెక్రటరీ హరిచందన దాసరి స్పందించి తగినన్ని నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్కు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు సంక్షేమ పథకాల అమలుతో పాటు అర్హులైన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

# పవర్ ప్లాంట్ ఏర్పాటుపై సీఎం పర్సనల్ సెక్రెటరీ మాణిక్రాజ్కన్నన్ను..

- కలిసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ విషయంలో అన్నివిధాల సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పర్సనల్ సెక్రటరీ మానిక్రాజ్కన్నన్ను రామగుండం శాసనసభ్యులు రాజ్ఠాకూర్ మక్కాన్సింగ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన క్యాంపు ఆఫీసులో కలిసి పుష్పగుచ్చం అందించారు.గత ప్రభుత్వాలు చేయలేని విధంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.విద్యుత్ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలు, ముందస్తు ప్రణాళికలు, అవసరమైన వనరుల గురించి కాసేపు చర్చించారు.విద్యుత్ ప్లాంటు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆయనకు తెలియజేశారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అందుకు ఆయన స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ తెలియజేశారు.

# సింగరేణి సీఎండీ బలరాంనాయక్ను కలిసిన ఎమ్మెల్యే రాజ్ఠాకూర్..




**గోదావరిఖని, జనంసాక్షి :** హైదరాబాద్లోని సింగరేణి భవన్లో బుధవారం సంస్థ సీఎండి బలరాం నాయక్ను రామగుండం శాసనసభ్యులు రాజ్ఠాకూర్ మక్కాన్సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి గురించి ఇటీవల గోదావరిఖనికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మరింత దోహదపడతారని పేర్కొన్నారు.ఇదే క్రమంలో రామగుండం ప్రాంతంలో హైడల్ ప్రాజెక్టు ఏర్పాటుతోపాటు 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు తొలిగా అడుగు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ఈ క్రమంలో సింగరేణి సంస్థ తమ వంతు పూర్తి సహకారాన్ని అందజేయాలని సిఎండిని శాసనసభ్యులు కోరారు.ఇందుకు స్పందించిన సీఎండీ సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్లాంటు ఏర్పాటుకు సహకరిస్తామని సీఎండీ బలరాంనాయక్ ఎమ్మెల్యే మక్కాన్కు వివరించారు.



## గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకం..

- సేఫ్టీ జి.ఎం. చింతల శ్రీనివాస్

**రామగిరి, జనంసాక్షి :** అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లకు ఈ నెల 11 నుండి 24వ తేదీ వరకు పన్నెండు రోజులపాటు స్థానిక ఎం.వి.టి.సి. నందు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను బుధవారం కార్పొరేట్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర చాలా కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రతతో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ శిక్షణా తరగతులలో మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్త, ప్రాజెక్ట్ అధికారి కె.నాగేశ్వర రావు, ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్, ఎస్వోటుజిఎం బి.సత్యనారాయణ, మేనేజర్ మల్లన్న, ఎస్.ఇ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్బాబును కలిసిన 'ఖని' నాయకులు..

**గోదావరిఖని, జనంసాక్షి :** హైదరాబాద్ సెక్రటేరియట్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ఠాగూర్ మక్కన్సింగ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్బాబును మర్యాద పూర్వకంగా కలిసిన రామగుండం కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు, కట్కు ధనుంజయ్, కృష్ణ, జనగాం శ్రీనివాస్గౌడ్ తదతరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్పై అధికారులతో జీఎం సమావేశము

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** స్వచ్చతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 పై జీఎం ఎల్వీ సూర్యనారాయణ డివిజన్ అధికారులతో సమావేశము నిర్వహించారు. బుధవారం కాన్ఫరేన్స్ హాలులో జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి 30 వరకు అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి సంభంధించిన విధివిధాలను చేయవలసిన పనులపై ఏరియా అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అఫిషియేటింగ్ ఎస్ఓటుజీఎం సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ నరసింహ రావు, డిజిఎం (పర్సనెల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం (వర్క్షాప్) ఎర్రన్న, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం (స్టోర్స్) సుజన్ మెహ్రా, పర్యావరణ అధికారి కొత్తూర్ సురేష్ బాబు, సర్వే అధికారి బుక్య దేశాయి, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ మహిపాల్, ఎస్ఇ (ఐఇడీ) సమ్మయ్య, వకీల్పల్లి మేనేజర్ పీ. రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టీయూ నుంచి ఐఎన్టీయూసీలో..

### కాంట్రాక్టు కార్మికులు చేరిక..



**రామగిరి, జనంసాక్షి :** సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఓసి-2 పరిధిలో పనిచేసే బెల్ట్ క్లీనింగ్ వర్కర్స్ 72 మంది గత మూడు నెలల క్రితం ఐఎన్టియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికుల కోసం పోరాడేతత్వం చూసి మైన్లలో అరాచకాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కాంట్రాక్ట్ కార్మికుల కోసం చేస్తున్న సేవలు చూసి గత పది సంవత్సరాల నుండి ఐఎఫ్టియులో ఉన్న 72 మంది కార్మికులు జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ లో కండువా కప్పుకొని జాయిన్ కావడం జరిగింది. ఈరోజు అందులో ఇద్దరికీ ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ మరియు జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి దాస్ ఆదేశాల మేరకు ఓసి టు కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సెక్రెటరీగా రథం రాజేశం, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా పులి శ్రీనివాస నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్ జి త్రీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఉదయ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హిట్‌మ్యాన్ ముంబైని వీడటం ఖాయమేనా?



ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌తో 14 ఏండ్లుగా సాగుతున్న ప్రయాణానికి ఆ జట్టు మాజీ సారథి రోహిత్ శర్మ ముగింపు పలుకుతాడా? మరికొద్దిరోజుల్లో జరుగబోయే ఐపీఎల్ 2025 వేలంలోకి రోహిత్ వస్తాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. హిట్‌మ్యాన్ వేలంలోకి వస్తే ఎవరూ ఊహించని ధరకు కొనడానికి సిద్ధంగా ఉన్నట్టు లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్లు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో ముంబైని వీడేందుకు రోహిత్ మొగ్గుచూపుతున్నాడంటూ గతంలో పుకార్లు షికార్లు చేశాయి. తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్, ప్రస్తుతం వ్యాఖ్యాతగా పనిచేస్తున్న ఆకాశ్ చోప్రా కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశాడు. తన యూట్యూబ్ చానెల్‌లో ఆకాశ్ మాట్లాడుతూ.. 'అతడు (రోహిత్) ముంబైతో ఉంటాడా? ఉండడా? అనేది ప్రస్తుతం అతిపెద్ద ప్రశ్న. వ్యక్తిగతంగా నా అభిప్రాయం మేరకైతే రోహిత్ కచ్చితంగా ముంబైతో ఉండడనే అనిపిస్తోంది. ఒకవేళ ఇప్పుడు ముంబై గనక అతడిని రిటైన్ చేసుకుంటే మరో మూడేండ్ల పాటు అతడు ఆ జట్టుతోనే ఉండాలి. ఒక్క ధోనీ విషయంలో మాత్రం అలా జరిగేలా లేదు. ధోనీ, చెన్నై సూపర్ కింగ్స్‌ది డిఫరెంట్ ఎమోషన్. కానీ ముంబై మాత్రం రోహిత్‌ను వదులుకోవడానికే సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ అలా జరుగకున్నా ముంబై యాజమాన్యం అతడిని రిటైన్ చేసుకోకుండా ఉంటుందని నేను భావిస్తున్నా. ఈ రెండింటిలో ఏదైనా జరగొచ్చు..' అని చెప్పాడు. గతేడాది ముంబై యాజమాన్యం రోహిత్‌ను సారథిగా తప్పించి హార్దిక్ పాండ్యాను నియమించడంపై ఆ జట్టు అభిమానులు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన విషయం తెలిసిందే. హార్దిక్‌ను బహిరంగంగానే అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో చేసిన రచ్చకు తోడు ఆ సీజన్‌లో ముంబై ప్రదర్శన కూడా నాసిరకంగానే ఉండటం ఆ జట్టు అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ నేపథ్యంలో రోహిత్ స్వతహాగా ముంబైని వీడినా ఆ జట్టు అభిమానులు ఊరుకుంటారేమో గానీ అంబానీలు అతడిని రిటైన్ చేసుకోకుండా వేలానికి వదిలేస్తే అది మరెక్కడికి దారితీస్తుందోనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్.. నాలుగేళ్ల తర్వాత టాప్-5లోకి రోహిత్ శర్మ..!



ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోమిత్ శర్మ టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల చేసింది. సెప్టెంబర్ 2021 తర్వాత తొలిసారి రోహిత్ టాప్-5లోకి చేరుకున్నాడు. టీమిండియా సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్ ర్యాంకులు సైతం మెరుగయ్యాయి. జైస్వాల్ ఆరు, విరాట్ ఏడో ప్లేస్‌లో నిలిచారు. టీమిండియా త్వరలో బంగ్లాదేశ్‌లో టెస్ట్ సిరీస్ ఆడనున్నది. ఈ సిరీస్‌లో ఆటగాళ్లు రాణిస్తే ర్యాంకులు మరింత మెరుగయ్యే ఛాన్స్ ఉన్నది. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడింది. రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ బ్యాట్‌తో రాణించారు. ఇద్దరు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. యువ బ్యాటర్ జైస్వాల్ ఈ సిరీస్‌లో రెండు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు చేసి.. మొత్తం 712 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ సైతం రెండు సెంచరీలతో రాణించి 400 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌కు విరాట్ కోహ్లి దూరమైన విషయం తెలిసిందే. తాజాగా ఐసీసీ ప్రకటించిన టెస్టు ర్యాంకింగ్స్‌లోనూ శ్రీలంక బ్యాటర్లు మెరుగైన ర్యాంకులకు చేరారు. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో ఓలీ పోప్ నేతృత్వంలోని జట్టును ఓడించిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే, శ్రీలంకతో జరిగిన మూడో, చివరి టెస్ట్‌లో రెండుసార్లు విఫలం కావడంతో రేటింగ్ తగ్గింది. స్కోర్ 922 పాయింట్ల నుంచి 899 పాయింట్లకు పడిపోయింది. న్యూజిలాండ్ సీనియర్ ఆటగాడు కేన్ విలియమ్సన్ 859 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. మూడోస్థానంలో న్యూజిలాండ్ క్రికెటర్ డారిల్ మిచేల్, నాలుగో స్థానంలో ఆస్ట్రేలియా ఆటగాడు స్టీవ్ స్మిత్ కొనసాగుతున్నారు. టాప్ 10లో పాక్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

## పాకిస్థాన్‌కు ఐసీసీ ప్రతినిధులు

### ఛాంపియన్స్ ట్రోఫీ సన్నాహకాలపై చర్చ..!




వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరుగనున్న విషయం తెలిసిందే. సన్నాహకాలను సమీక్షించేందుకు ఐసీసీ ప్రతినిధి బృందం ఈ నెలలో పాక్‌లో పర్యటించనున్నది. అయితే, ఇక టోర్నీలో భారత్ పాల్గొంటుందా? లేదా? అన్న అనిశ్చితి నెలకొన్నది. ఈ క్రమంలో ఐసీసీ ప్రతినిధి బృందం పాక్‌కు చేరుకొని పీసీబీతో టోర్నమెంట్ షెడ్యూల్‌పై చర్చించనున్నది. ఎంత మంది అధికారులు వస్తున్నారు అనేదానిపై సమాచారం ఇవ్వలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. పీసీబీ కొంతకాలం కిందట తాత్కాలిక షెడ్యూల్‌ని పంపింది. ఇందులో భారత జట్టును లాహోర్ బస కల్పించనున్నట్లు పేర్కొంది. పాక్‌లో ఆడేందుకు భారత ప్రభుత్వం అనుమతి ఇస్తుందా? లేదా? అనేదానిపై తుది నిర్ణయం తీసుకోకపోవడం షెడ్యూల్ ఖరారు కాకపోవడానికి ప్రధాన కారణం. ఐసీసీ ప్రతినిధి బృందం కరాచీ, లాహోర్, రావల్పిండిలో ఛాంపియన్స్ ట్రోఫీ వేదికల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేస్తుంది. భద్రతా అధికారులతోనూ సమావేశం నిర్వహిస్తున్నది. ప్రసార ఏర్పాట్లు, జట్టు హోటల్స్, ప్రయాణ షెడ్యూల్స్‌ని సమీక్షిస్తుంది. డిసెంబర్ ఒకటి నుంచి భారత క్రికెట్ నియంత్రణ మండలి సెక్రటరీ జైషా ఐసీసీ చైర్మన్ నియామకమయ్యారు. గతేడాది భారత్‌లో జరిగిన ప్రపంచకప్ మాదిరిగానే ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఆలస్యంగా విడుదల చేయబడుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## సూర్య పట్టిన చారిత్రాత్మక క్యాచ్ థీమ్‌తో గణేశ్ మండపం

భారత్‌లో వినాయక చవితి సందర్భంగా పలు చోట్ల నిర్వాహకులు గణేశుడిని చిత్ర విచిత్రమైన ఆకారాలతో రూపొందించడం కొత్తేం కాదు. ఈ ఏడాది కూడా దేశవ్యాప్తంగా విఘ్ననాథుడు.. పలు రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నాడు. గుజరాత్‌లోని వపిలో నిర్వాహకులు వినూత్నంగా టీ20 వరల్డ్ కప్ 2024 ఫైనల్ థీమ్‌ను ప్రెజెంట్ చేస్తూ రూపొందించిన విధానం అక్కడి ప్రజలను ఆకర్షించడమే గాక సోషల్ మీడియాలోనూ వైరల్‌గా మారింది. ఫైనల్‌లో సూర్యకుమార్ యాదవ్ పట్టిన క్యాచ్, అందుకు సంబంధించిన అపురూప క్షణాలను రీక్రియేట్ చేస్తూ తయారుచేసిన ఈ మండపాన్ని చూసేందుకు స్థానికంగా ప్రజలు ఎగబడుతున్నారు. ఈ ఏడాది వేసవిలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య బార్బడోస్ (వెస్టిండీస్) వేదికగా జరిగిన ఫైనల్ ఆద్యంతం ఆసక్తిగా సాగిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికా విజయానికి చివరి ఓవర్‌లో 16 పరుగులు అవసరం కాగా హార్దిక్ పాండ్యా వేసిన ఫుల్‌టాస్ బంతిని షాట్ ఆడబోయిన డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ను లాంగాఫ్ వద్ద పరుగెత్తుకుంటూ వచ్చి బౌండరీ లైన్ దగ్గర పట్టిన క్యాచ్ గురించి భారత క్రికెట్ అభిమానులు ఇప్పట్లో మరిచిపోలేరు. దశాబ్దకాలం తర్వాత భారత్ ఐసీసీ ట్రోఫీని దక్కించుకోవడంలో ఆ క్యాచ్ ఎంత కీలకపాత్ర పోషించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. అప్పట్లో ఆ క్యాచ్ చుట్టూ వివాదం నెలకొన్నా టీవీ రిప్లేలలో సూర్య.. బౌండరీ లైన్‌కు ఇవతలే క్యాచ్ పట్టినట్టు స్పష్టంగా తేలిన సంగతి తెలిసిందే.

# ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్

- ఉత్తమ విద్యాబోధనకు ప్రభుత్వ పాఠశాలలు తార్కాణాలు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 11(జనం సాక్షి):**
జిల్లాలోని పాపన్నపేట కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కస్తూరిబా విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పాపన్నపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, స్టాక్ రూమ్ ను, వంటలను కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా కలెక్టర్ పాఠాలు బోధించి విద్యార్థినుల సామర్థ్యాలను విద్యా బోధన, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాలయ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయ మరింత బలోపేతం చేస్తుందని విద్యార్థినులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్‌ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. టాయిలెట్స్ ను పరిశీలించి వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాణ్యమైన మెనూ అందించాలన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, జ్వరమే కదా అని అశ్రద్ధ తగదు అన్నారు. రక్త నమూనాలను అందజేసి పరీక్షలు తెప్పించుకోవాలని అందుకు తగినట్లుగా వైద్యం పొందాలన్నారు. డాక్టర్ లు ప్రతి పేషంట్ కు కె షీట్ ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని, ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. వార్డును సందర్శించి పేషంట్‌లతో మాట్లాడారు. అధికారులు గ్రామాలలో పర్యటిస్తున్నారని పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి రాజీలేని పోరాటం చేస్తా..!



## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే తన జీవిత ఆశయమని, ఎందుకు తాను నిరంతరం రాజీలేని పోరాటం చేస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ(పిఎసి) చైర్మన్‌గా నియమించిన దరిమిలా బుధవారం ఆయనకు శేరిలింగంపల్లిలో భారీ ఎత్తున అభినందనల వెల్లువ కొనసాగింది. నియోజకవర్గం పరిధి హఫీజ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య నేత బాలింగ్ గౌతమ్ గౌడ్ నేతృత్వంలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే నివాసానికి తరలివెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకోవడంతోపాటు పూల బోకెను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరికెపూడి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండే శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గనినీయమైన అభివృద్ధి జరిగిందని, శేరిలింగంపల్లికి ఎమ్మెల్యేగా అరికపూడి విజయం నియోజకవర్గ బంగారు భవితకు సోపానమని వారు అభివర్ణించారు. అనంతరం ఎమ్మెల్యే అరికెపూడి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎంతో చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నానని, రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తానని ధీమాను వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని, పిఎసి చైర్మన్ పదవి ప్రజాసేవలో తనకు దక్కిన ఒక గౌరవంగా భావిస్తానని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి మరిన్ని నిధులను మంజూరు చేయించడం ద్వారా మౌలిక సౌకర్యాల కల్పనతోపాటు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విమల్ కుమార్, రాజు, చింతకింది పవన్ గౌడ్, రాఘవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## చెరువులు, కుంటల వివరాలు సిద్ధం చేయాలి

- ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను గుర్తించి హద్దుల ఏర్పాటు
- బఫర్ జోన్లలో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దు
- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 11(జనంసాక్షి)**
జిల్లాలోని చెరువులు కుంటలు కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి రెవెన్యూ , సేర్వే ల్యాండ్ రికార్డ్ ,నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో జిల్లాలోని హెచ్ఎండిఏ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన చెరువులు కుంటలపై తహసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెచ్ఎండిఏ పరిధిలోని ఎనిమిది మండలాలలో 666 చెరువులు, కుంటలకు సంబంధించి ఫైనల్ నోటిఫికేషన్ కొరకు మ్యాప్లను సిద్ధం చేయాలన్నారు. హెచ్ఎండిఏకు 666 చెరువులకు సంబంధించి ఫైనల్ నోటిఫికేషన్ మ్యాప్లను పంపాలన్నారు. వెబ్సైట్లో 666 చెరువుల వివరాలు పూర్తి స్థాయిలో నమోదు చేయాలన్నారు. చెరువుల మ్యాపులు సిద్ధం చేసేటప్పుడు తప్పులు లేకుండా ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలన్నారు. గ్రామంలో చిన్న, పెద్ద చెరువుల ఎఫ్‌టిఎల్ పరిధి, బఫర్ జోన్ల హద్దులు గుర్తించి వాటిలో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎఫ్టిఎల్ బఫర్ జోన్లలో ఎటువంటి నిర్మాణాలను అనుమతించొద్దని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సేర్వే ల్యాండ్ రికార్డ్ ఐనేష్, డిఈ యేసయ్య, ఈ ఈ భీమ్, హెచ్ఎండిఏ పరిధిలోని ఎనిమిది మండలాల తాసిల్దార్‌లు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 80 వేల ఎకరాల వక్కు భూములు..!

- వక్కు బిల్లు ఎవరికి వ్యతిరేకం కాదు..!
- ఎంపీ, జేపీసీ సభ్యురాలు డీకే అరుణ..!




సంగారెడ్డి ప్రతినిధి, న్యాల్ కల్,
సెప్టెంబర్ 11, (జనం సాక్షి) :
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మేర వక్కు భూములు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా జేపీసీ కమిటీని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టిందని, ఈ చట్టం వల్ల ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరికి వ్యతిరేకం కాదని, కేవలం కొందరు రాజకీయాల ప్రయోజనాల కోసం ఈ చట్టం ముస్లింలకు వ్యతిరేకమని, ఎన్డీఏ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మహబూబ్ నగర్ ఎంపీ, జేపీసీ కమిటీ సభ్యురాలు డీకే అరుణ స్పష్టం చేశారు. బుధవారం సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ పట్టణంలోని ఓ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "వక్కు భూ బాధిత రైతుల ముఖా ముఖి" సమావేశానికి హాజరై వక్కు భూ బాధితుల రైతులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ రకం భూ సమస్యలను పరిష్కరించేందుకు పార్లమెంట్ లో 31మంది సభ్యులతో కూడిన జేపీసీ కమిటీని ఏర్పాటు చేసిందని.. అందులో తెలంగాణ రాష్ట్రం నుండి నన్ను (డీకే అరుణ) సభ్యురాలుగా ఎంపిక చేశారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఈ కమిటీ ద్వారా భూ సమస్యలను పరిష్కరించనుందని పేర్కొన్నారు. వక్కు బోర్డులో కేవలం ముస్లింలే కాకుండా అన్ని రకాల మతస్తులు ఉన్నారని, గత ప్రభుత్వాలు సైతం ఈ రకం భూములపై అనేక సవరణలు చేపట్టిందని గుర్తు చేశారు. జహీరాబాద్ పట్టణంలో 13 వేల ఎకరాల వక్కు భూములకు చెందిన పలువురు భూ బాధితుల రైతులు జేపిసి సభ్యురాలి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో తాజా మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రామచందర్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ యాజమాన్యానికి నిరసన సెగ



### సంప్రదింపులు విఫలం - పట్టు వీడని కార్మికులు
### కొనసాగుతున్న నిరసన దీక్ష

**హత్నూర: సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు శాశ్వత కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ బోర్పట్ల గ్రామ సమీపంలో గల ఎపిటోరియ రసాయన పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు చేపట్టిన నిరసన సెగ పరిశ్రమ యాజమాన్యానికి తాకింది. దిగొచ్చిన పరిశ్రమ ప్రతినిధులు బుధవారం కార్మికుల వద్దకు చేరుకుని వారితో జరిపిన సంప్రదింపులు విఫలమయ్యాయి. దీంతో కార్మికులు రెండో రోజు తమ నిరసన దీక్షను కొనసాగించారు. అందులో భాగంగా బుధవారం పరిశ్రమ వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. యాజమాన్యం దిగొచ్చి డిమాండ్లను నెరవేర్చేవరకు నిరసన ఆగదని వారు భీష్మించుకు కూర్చున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీ యాదవ్ కార్మికుల వద్దకు చేరుకుని నిరసన దీక్షలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. రసాయన పరిశ్రమ చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు పరిశ్రమ వదులుతున్న విష వాయువులను పీల్చుకుని అనారోగ్యాల పాలవుతున్నారని ఆయన తెలిపారు. విష వాయువులతో స్థానికుల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తూ ఉద్యోగ అవకాశాలను ఇతర రాష్ట్రాల వారికి ఇస్తారా అంటూ ఆయన ప్రశ్నించారు. వెంటనే పరిశ్రమ యాజమాన్యం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగప్రభు గౌడ్,కమలాకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు



**ఖమ్మం, (జనం సాక్షి):**
తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో రఘునాధపాలెం మండలంలో ఘనంగా ప్రారంభించారు. మండల పరిధిలోని చిమ్మపుడి, పాపటపల్లి గ్రామాలలో తెలంగాణ సాయుధపోరాట యోధులు, మాజీశాసనసభ్యులు మహ్మద్ రజర్‌అలీ, సీనియర్ నాయకులు కూరాకుల నర్సయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణాలో 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో అరాచకం రాజ్యమేలదని ప్రజలు స్వేచ్ఛతో జీవించే పరిస్థితి లేదన్నారు. స్త్రీల, మాన ప్రాణాలకు ప్రజల ఆస్తులకు రక్షణ ఉండేది కాదని ప్రసాద్ తెలిపారు. ఈ సమయంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా నైజాం మాత్రం తన రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేయక పోవడంతో కమ్యూనిస్టుపార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు. సామాన్యులే సాయుధలై పోరాడి భారతదేశంలో తెలంగాణ విలీనానికి కారణమైయ్యారని ప్రసాద్ తెలిపారు. సాయుధ పోరాటంలో ఖమ్మం జిల్లాలోని అనేక మంది పాల్గొని తమ త్యాగలతో ఈ గడ్డను పుణితం చేశారని ప్రసాద్ అన్నారు. అమరుల స్ఫూర్తితో భవిషత్ లో ప్రజా పోరాటాలు నిర్వహించడమే అమరులకు సరైన నివాళీ అన్నారు. సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి. ఎస్.కె.జానిమియా, పోటు కళావతి, సి. హెచ్. సీతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపి, మండల కార్యదర్శి శాకమూరి శ్రీనివాసరావు, నాయకులు కోటి రెడ్డి, మోహన్ రావు, పోటు పూర్ణచంద్రరావు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఆల్'ఫోర్స్' ఆయన వెంటే..!





## వీఎన్ఆర్ వైపు పట్టభద్రులు, యువత చూపు

- ఊరూవాడను ఏకంచేస్తున్న నరేందర్ రెడ్డి
- రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు నల్లేరుపై నడకే..
- కాంగ్రెస్ పార్టీలో ప్రధాన చర్చ.. అందరినోటా ఆయనే..!
- ప్రజలకు ప్రత్యక్ష సేవలందించేందుకే బరిలో నిలవనున్నట్టు వెల్లడి
- విద్యా, వైద్యంలో మెరుగైన సంస్కరణకు అండగా ఉంటానని స్పష్టం

బుర్ర పరశురామ్ గౌడ్ (కరీంనగర్ బ్యూరో, జనంసాక్షి)

Special జనంసాక్షి

**పదుల సంఖ్యల్లో విద్యాలయాలు.. వేల సంఖ్యల్లో ఉద్యోగులు.. లక్షల సంఖ్యల్లో విద్యార్థులు.. ప్రతియేటా వేలాది మంది పట్టభద్రులు.. ఈ గణాంకాలు చాలు, ఆయన గెలుపు నల్లేరు మీద నడకేనని చెప్పడానికి! ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి అంచెలంచెలుగా 'అధినేత'గా ఎదిగిన ఆయన కృషి, పట్టుదల ప్రతి యువతకూ ఆదర్శం. ఒక్కోమెట్టు ఎక్కుతూ తన జ్ఞాన సంపదను విశ్వవ్యాప్తం చేయాలన్న సంకల్పాన్ని పూని.. లక్షలాది మంది జీవితాలకు వెలుగు రేఖగా మారిన ఆయన ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఆపతిలో సోపతిగా నిలుస్తున్న ఆయన.. ప్రత్యక్షంగా సేవలందించేందుకు రాజకీయాల్లో అరంగేట్రం చేయనుండటం తెలంగాణలో నూతన శకాన్ని ఆవిష్కరించనుందని విశ్లేషకులు భావించడం విశేషం. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారులోనూ, తాను పుట్టి పెరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లావ్యాప్తంగానూ వి.నరేందర్ రెడ్డి పేరు వినబడని చెవులూ, పలకని నోరూ ఉండదంటే అతిశయోక్తి కాదేమో..!**

ఎన్నో అవకాశాలొచ్చినా విద్యార్థుల నుంచి వేరుకాని నరేందర్‌రెడ్డి ఈసారి గురిచూసి బరిలోకి దిగనున్నారు. విద్యావ్యవస్థలో సరికొత్త ఆవిష్కరణలు సృష్టించాలనే లక్ష్యంతో, పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ఆలోచనతో చట్టసభల్లోకి రావాలని నిశ్చయించుకున్నారు. ఈ విషయాన్ని ఏమాత్రం జంకూబొంకూ లేకుండా బల్లగుద్ది ప్రకటించిన వీఎన్ఆర్.. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎమ్మెల్సీ పోటీలో ఉంటానని ప్రకటించడం సర్వత్రా ఆసక్తి రేపుతోంది. ఐదు నెలల ముందునుంచే అన్నివిధాలా సమయాత్తమవుతున్న ఆయనకు ఊరూవాడా నుంచి మద్దతు లభిస్తుండటం ఇతర పార్టీల ప్రత్యర్థులకు ఇప్పటినుంచే ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రత్యేక సైన్యాన్ని రంగంలోకి దింపి ప్రచార పర్వాన్ని ముమ్మరం చేయడం, పట్టభద్రుల్లోనూ వీఎన్ఆర్ పట్ల సానుకూలతలు వ్యక్తమవుతుండటం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన గెలుపు నల్లేరు మీద నడకేనని స్పష్టమవుతోంది. ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ పెద్దలను కూడా సంప్రదించడంతో కాంగ్రెస్ టికెట్టే ఖాయంగా సర్వత్రా వినబడుతోంది. అందుకనుగుణంగానే పార్టీలో, ప్రభుత్వ పెద్దల వద్ద నరేందర్‌రెడ్డి పేరు చర్చకొస్తుండటం గమనార్హం. పట్టభద్రులు, యువత కూడా అల్ఫోర్స్ అధినేత విజయంతోనే విద్యావ్యవస్థల్లో సమూల మార్పులొస్తాయని బాహాటంగానే చెబుతుండటం విశేషం. ఉస్మానియాలో ఉన్నత విద్యావంతుడిగా పట్టానొందిన నరేందర్‌రెడ్డియే ఎమ్మెల్సీగా సమర్థుడని ఉపాధ్యాయ, అధ్యాపకులు, రాజకీయ నేతలు కూడా భావిస్తున్నారు.

### అన్ని జిల్లాల్లో ఆల్ 'ఫోర్స్'

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మొత్తం 56 ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు విస్తరించాయి. మూడు దశాబ్దాలకుపైగా ఆయన ఎంతోమంది పట్టభద్రులను తీర్చిదిద్దారు. ఆ సంస్థల్లో సుమారు ఐదువేల మంది వరకు ఉపాధి పొందుతున్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులతో వీఎన్ఆర్‌కు నేరుగా సంబంధాలు కలిగివుండటం ఎన్నికల్లో మరింత కలిసొస్తుంది. ఏ విధంగా చూసినా పెద్దసైన్యం ఆయన చేతుల్లో ఉందన్నది సుస్పష్టం. విద్యా వ్యాపారంగా నేటి సమాజంలో ఆయన పేద, మధ్య తరగతి పిల్లలకు అండగా నిలుస్తుండటం నరేందర్ రెడ్డి ఉదాతరకు చిహ్నం. కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు ఆర్థిక సహాయ సహకారాలూ, ఉచిత వైద్యం, విద్యార్థులకు ప్రోత్సాహకాల వంటి సామాజిక బాధ్యతలోనూ పాలుపంచుకొంటూ అందరి మనస్సులు చూరగొన్నారు. అందుకే 'మీరు తప్పకుండా రాజకీయాల్లోకి రావాల్సిందే'నన్న మాట అందరినోటా రావడం ఆయనకు మరింత స్ఫూర్తినిస్తోంది. దీనికితోడు వీఎన్ఆర్ పోటీ ప్రకటన విన్న విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, పట్టభద్రుల్లోనూ హర్షాతిరేకలు వ్యక్తమవుతున్నాయి.



### సేవ చేయడానికొస్తున్నా..



ప్రతివర్గానికి సేవలందించేందుకు రాజకీయాల్లోకి వస్తున్నా. పార్టీ ఉన్నా లేకున్నా స్వతంత్రంగానైనా ఈ కార్యాచరణను కొనసాగిస్తా. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంపొందించేందుకు సర్కారు కృషిచేయడం మంచి పరిణామం. దీంతో ఉపాధి మార్గాలు మెరుగుపరవచ్చు. ఇందులో ప్రభుత్వానికి నావంతు అండగా ఉంటా. విద్యా, వైద్యంలో మెరుగైన చర్యలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా. మంచి నాయకుడిగా పేరు తెచ్చుకోవాలన్నదే నా లక్ష్యం. రాబోయే పరిస్థితులు ఎలావున్నా అందరి ఆదరాభిమానాలతో రాజకీయ రంగంలో రాణిస్తాననే నమ్మకం ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధిస్తాననే ధీమా కూడా ఉంది. ఇప్పటికే ఎన్‌రోల్‌మెంట్‌పై దృష్టి సారించాం. ఈ నెలాఖరుకు లక్షమంది ఎన్‌రోల్‌మెంట్‌తో బరిలోకి దిగాలనుకుంటున్నాం.

- వి.నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ అధినేత

## విశ్రాంత బొగ్గుగని కార్మికుల సమస్యలపై జోక్యం చేసుకోండి





- ఎంపీ కడియం కావ్యకు ఏఐసీపీఏ కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్ లేఖ

**వరంగల్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** విశ్రాంత బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జోక్యం చేసుకోవాలని కోరుతూ ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐసీపీఏ) కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు లేఖ రాశారు. ఈ విషయాన్ని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన ఎంపీని అభ్యర్థించారు. అఖిల భారత పెన్షన్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ కన్వీనర్ దండంరాజు రాంచందర్ రావు సూచన మేరకు వరంగల్‌లో నివాసముంటున్న సింగరేణి పెన్షనర్లు యర్రం దామోదర్, సిహెచ్ మాధవరావు నాంపల్లి పి సాంబయ్య సి సత్యనారాయణ ఎన్ దామోదర్ పి లక్ష్మారెడ్డి వెంకటేశ్వర్లు గొల్లపల్లి కొమురయ్య వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కు హనుమకొండ లోని ఆమె నివాసములో వినతిపత్రం అందజేసినారు. ఈ సమస్యను వెంటనే బొగ్గు శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. ఇంతేకాక సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య సౌకర్యాలు హైదరాబాద్ కరీంనగర్ వరంగల్ తదితర ప్రాంతాలలో కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్రాసిన వినతి పత్రాన్ని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరికి ఆయన హనుమకొండ నివాసంలో అందజేసినారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జియం కార్యాలయం ఎదుట కన్వేయన్స్ డ్రైవర్ల ధర్నా



**నస్పూర్, సెప్టెంబర్ 11, (జనంసాక్షి):** సింగరేణి కాంట్రాక్ట్ కన్వేయన్స్ డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాంపూర్ జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మాట్లాడారు. శ్రీరాంపూర్ ఓసి లో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాల సమస్యలను,పని భద్రతను కల్పించాలని ఆగస్టు 29న సింగరేణి అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ,నేటికీ అధికారుల నుండి ఎటువంటి స్పందన రాలేదన్నారు. బినామీ వాహన యజమానులు సింగరేణి యాజమాన్యం కార్మికులకు కల్పించే హక్కులు వర్తింపజేయకుండా దోచుకుంటున్నారని తెలిపారు. కార్మికులు తమకు సింగరేణి యాజమాన్యం కల్పించే వేతనాలను చెల్లించాలని ప్రశ్నిస్తే నిర్దాక్షిణ్యంగా విధుల నుండి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో ఏ విభాగంలో లేని కార్మికుల శ్రమ, ఆర్థిక దోపిడీ కన్వేయన్స్ డ్రైవర్ల వ్యవస్థలో మాత్రమే కనిపిస్తుందన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు వాహన యజమానులతో సమస్యను చర్చించి,కన్వేయన్స్ డ్రైవర్లకు సరైన వేతనాలను చెల్లించాలని,పని భద్రత కల్పించాలని,లేనియెడల 13వ తేదీ నుండి సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో డ్రైవర్లు నిరవధిక సమ్మెలో పాల్గొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్, కన్వేయన్స్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు కాసిపేట రాజేశం,కార్యదర్శి సంపత్ రావు,డ్రైవర్లు రాజు,సురేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి మద్దతు కోరిన 'అల్ఫోర్స్' నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** బుధవారం రోజు కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (సైన్స్), ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మానకొండూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టాభద్రుల శాసనమండలి నియోజకవర్గ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డి సందర్శించి పలువురు అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి రాబోయే శాసనమండలి ఎన్నికలలో వారి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఘన విజయం సాధించే దిశగా చేయుతనందిచాలని కోరారు. విద్యావ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగిన వాడిగా, ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షునిగా అనుభవం కలిగి, ఎన్నో సేవలను అందించి నేడు పట్టాభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి పోటీ చేయడం జరుగుతున్నదని తెలుపుతూ మీరందరు నా యొక్క అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అటకెక్కిన ఆక్వాహబ్...

- ఉపాధి కల్పన కొత్త మాటే...
- టెండర్ ప్రక్రియలో ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూపులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** మిడ్ మానేరు ప్రాజెక్టులో ఏర్పాటు చేయాలనుకున్న ఆక్వాహబ్ అటకెక్కింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారు ప్రత్యక్షంగా15 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంతో గత ప్రభుత్వం రెండు ఏళ్ల క్రితం ప్రణాళికను సిద్ధం చేశారు. ఆక్వాహబ్ లో మౌలిక వస్తువుల కల్పనకు అవసరమైన ప్రణాళికలను టిఎస్ఐఐసి సిద్ధం చేయగా నిధుల కేటాయింపు లేక ప్రభుత్వ నిర్ణయం కోసం అధికారులు వేచి చూస్తున్నారు. ఉపాధి అవకాశాలపై ప్రభావం పడుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద మిడ్ మానేరు ప్రాజెక్టును నిర్మించారు. ప్రాజెక్టు నిర్మాణంలో రుద్రవరం, అనుపురం, కోడుముంజ, చీర్లవంచ, చింతల్ టానా, గుర్రంవానిపల్లి, శభాష్ పల్లి, నిలోజిపల్లి, కొదురుపాక గ్రామాలు ముంపునకు గురయ్యాయి. మిడ్ మానేరు జలాశయానికి ఎస్సారెస్పీ నుంచి,ఎల్లంపల్లి కాళేశ్వరం నుంచి వరద కాలువ ద్వారా, మానేరు మూలవాగుల ద్వారా ఇన్ ఫ్లో వచ్చే చేరుతుంది. ఏడాది పొడవునా జలాశయం నిండుకుండలా ఉంటుంది.

### పూర్తయిన భూసేకరణ

మిడ్ మానేరు ప్రాజెక్టులో కేజ్ కల్చర్ విధానంలో చేపలను పెంచి ఎగుమతి చేయడానికి ఆక్వాహబ్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వం దీనికి రెండేళ్ల క్రితం కార్యాచరణ రూపొందించారు. ఇందుకోసం తంగళ్లపల్లి మండలం లోని చీర్లవంచ,చింతల్ టాణాలో సుమారు 364 ఎకరాల భూమి సేకరించినప్పటికి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు కలిసి తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసి) ఉన్నతాదికారులతో సమీక్ష నిర్వహించిన కదలిక లేదు.

### కంపెనీలు ముందుకు వచ్చిన...

మిడ్ మానేరు ప్రాజెక్టులో ఆక్వాహబ్ ఏర్పాటులో భాగంగా కంపెనీలు ముందుకు వచ్చినప్పటికి వసతుల కల్పన లేదు. 2022లో ఫిషిన్ సంస్థ మొదటి విడత రూ 1000 కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అనంతరం ఒక ఏడాది చేపపిల్లలను వేసి పెంచారు. ఫిషిన్ కంపెనీతో పాటు ఆక్వా ఉత్పత్తులో ఎగుమతులో పేరున్న మరో రెండు సంస్థలు కూడ ముందుకొచ్చి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ముందుకొచ్చిన కంపెనీలకు మౌలిక వసతుల కల్పించడానికి హైదరాబాద్ కు చెందిన ఓ ప్రైవేటు సంస్థతో ప్లాన్ సిద్ధం చేయించారు. సుమారు రూ 100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

### నిధుల కేటాయింపు జాప్యంతో..

మౌలిక వసతుల కల్పనకు నిధుల కేటాయింపు లేకపోవడంతో ముందడుగు పడటం లేదు. గత ప్రభుత్వ హయాంలో ముందుకొచ్చిన మూడు కంపెనీలు ఒప్పందం ప్రస్తుత ప్రభుత్వంలో సంబంధిత మంత్రులను కలిసి ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్లే విధంగా చర్చిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిధుల కేటాయింపు చేపట్టి వసతులు కల్పిస్తే కంపెనీలు తమ కార్యక్రమాలు కొనసాగిస్తే ముంపు గ్రామాల్లోని ప్రజలకు ఉపాధి కలగనుంది.

# ఆబాది, రెవెన్యూ సర్వే



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** వేములవాడలోని రెండవ బైపాస్ రోడ్ లో మూలవాగు కూతవేటు దూరంలో ఉన్న ప్రాంతంలో ఆబాది,రెవెన్యూ సర్వేను సర్వే అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్వే డిఐ బాలచంద్రం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములవాడలోని రెండో బైపాస్ రోడ్డు మూల వాగు కూతవేటు దూరంలో పట్టా భూముల హద్దురాలు నిర్ణయిస్తున్నామన్నారు. దీని ద్వారా మూలవాగు బఫర్ జోన్ ప్రాంతం హద్దులు నిర్ణయించనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి బైపాస్ రోడ్డు వెంట గల మూలవాగు వెంబడి బఫర్ జోన్ లో గతంలో సర్వే నిర్వహించిన అధికారులు సుమారు 40 ఇళ్ల వరకు కట్టడాలు జరిగినట్లు గుర్తించారన్నారు తాజాగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు సర్వే నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రమ కట్టడాల తొలగిస్తారేమోనని ఆక్రమణదారుల్లో ఆందోళన నెలకొంది. సర్వే నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు డిఐ తెలిపారు.

## వరద బాధితులకు సాయం కోసం సమాలోచన!

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

వరదలతో తెలంగాణ జిల్లాలు అతలాకుతలమయ్యాయి. ఊర్లకు ఊర్లు మునిగిపోయాయి. జనం కట్టుబట్టలతో మిగిలారు. అన్నదాతలు పంటలను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎటు చూసిన హృదయ విదారకర పరిస్థితులే. లక్షల మంది నిరాశ్రయిలయ్యారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో చిన్న పిల్లల నుంచి ప్రభుత్వ ఉద్యోగి వరకూ ప్రతీ ఒక్కరూ తమ వంతుగా ఉడతా భక్తిగా ప్రభుత్వానికి చేయూతనందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఒక రోజు జీతాన్ని విరాళంగా ప్రకటించారు. స్కూల్ పిల్లలు తాము దాచుకున్న పాకెట్ మనీని ప్రభుత్వానికి అందజేస్తూ పెద్ద మనసును చాటుకుంటున్నారు. సింగరేణి ఉద్యోగులు గతంలో దివి సీమ ఉప్పెన, ఒడిశా తుపాన్, కేరళ వరదలు, ఇంకా దేశంలో ఎక్కడ ఉపద్రవాలు సంభవించినప్పుడు పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో వరదలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి గతంలో మాదిరిగానే సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాలు సమాలోచన చేస్తున్నాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370